
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
విశాఖపట్నం
మంగళవారం 1 ఆగస్టు 2017 | 16



జోరుగా రిజిస్ట్రేషన్లు

- భూముల విలువ పెరుగుతుండడంతో పోటెత్తిన కార్యాలయాలు
- సాధారణ రోజుల్లో కన్నా మూడు రెట్లు అధికంగా రిజిస్ట్రేషన్లు
- అర్ధరాత్రి వరకు కొనసాగిన పనులు

3



అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు చేయించుకునేందుకు వచ్చిన భూముల కొనుగోలుదారులు

స్వచ్ఛ సంకల్పంపై నీలినీడలు!

జిల్లాలో నత్తనడకన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం

- పనులు పూర్తయినా బిల్లులు అందని వైనం
- ఓడీఎఫ్ గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి
- మరుగుదొడ్ల పనులు చేపట్టడానికి కొత్త లబ్ధిదారుల సందిగ్ధం
- ఆన్‌లైన్‌లో సమస్యలంటున్న అధికారులు
- రెండేళ్లలో మంజూరైన మరుగుదొడ్లు **1,72,88**
- పూర్తయినవి... **56,657**



నర్సీపట్నం : చెట్టుపల్లి పంచాయతీ నగరం గ్రామంలో బిల్లు మంజూరు కాని మరుగుదొడ్డి

(ఆంధ్రజ్యోతి-విశాఖపట్నం)

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి వుండాలని ప్రభుత్వం సంకల్పించింది. జిల్లాలో ఈ కార్యక్రమానికి 2015లో శ్రీకారం చుట్టారు. మొత్తం 925 గ్రామ పంచాయతీల్లో ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. స్వచ్ఛభారత్ మిషన్ (ఆర్‌డబ్ల్యూఎస్), నిర్మల్‌భారత్ అభియాన్, ఉపాధిహామీ పథకం కింద తొలి దశలో పట్టణాలు, మున్సిపాలిటీలు తప్ప మిగిలిన సుమారు ఐదు లక్షల కుటుంబాలకు మరుగుదొడ్లు అవసరమని గుర్తించారు. నిర్మల్ అభియాన్ పథకం కింద ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రతి మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.12 వేలు కేటాయించారు. ఇది చాలక పనులు ముందుకు సాగడం లేదని భావించి తరువాత యూనిట్ ధర రూ.15 వేలకు పెంచారు. 2015 నుంచి ... మిగతా 6వ పేజీలో



కశింకోట : ఉగ్గినపాలెంలో నిలిచిపోయిన మరుగుదొడ్డి నిర్మాణం

పాముకాటుకు అన్నదమ్ములు బలి

జి.మాడుగుల మండలం సరియా గ్రామంలో విషాదం

- రాత్రిపూట నిద్రిస్తున్న సమయంలో కాటు వేసిన కట్లపాము
- ఒకరు అక్కడికక్కడే మృతి
- మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ....

మన్యంలో ఐదు నెలల్లో 57 మందికి పాముకాటు



నాగరాజు (ఫైల్ ఫోటో)



కళ్యాణ్‌రామ్ (ఫైల్ ఫోటో)

చిన్నారులను కాటేసిన పాము

జి.మాడుగుల: మండలంలోని భీరం పంచాయతీ సరియా గ్రామంలో ఆదివారం రాత్రి ఇద్దరు అన్నదమ్ములు పాముకాటుకు గురైన మృతి చెందారు. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. సరియా గ్రామానికి చెందిన మాదుల బొంజుబాబు, పుష్పాలమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు నాగరాజు(11) 5వ తరగతి, చిన్నకుమారుడు కళ్యాణ్ రామ్(10) 4వ తరగతి చదువుతున్నారు. ఎప్పటిలాగే ఆదివారం రాత్రి ... మిగతా 14వ పేజీలో

---

25 పంచాయతీలకు జలధార

ఉద్దండపురంలో మెగా పైలట్ ప్రాజెక్ట్

- ఏలేరు కాలువ నుంచి స్టోరేజ్ ట్యాంకు వరకు పైప్‌లైన్
- రూ.130 కోట్లతో నిర్మాణం
- ఏడాదిలో ప్రాజెక్టు పూర్తి చేయాలని లక్ష్యం
- నక్కపల్లి, పాయకరావుపేట, ఎస్.రాయవరం మండలాల్లో లక్షన్నర మందికి తీరనున్న తాగునీటి సమస్య 11



పైలట్ ప్రాజెక్ట్ కోసం సిద్ధంగా వున్న పైపులు

భూ ఆక్రమణ ఆరోపణలు నిరూపిస్తే రాజీనామా

- అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ
- విచారణ జరిపి న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతి
- సిట్ విచారణ తీరు బాగాలేదని ఆరోపణ

... మెయిన్‌లో



దేవాంతకుడు

భూ కుంభకోణంలో భీమిలి పూర్వపు తహసీల్దార్ బీటీవీ రామారావు అరెస్టు

11

- రిమాండ్ కోసం ఏసీబీ కోర్టులో హాజరుపరచిన శాంతిభద్రతల పోలీసులు
- నగర పోలీస్ కమిషనరేట్‌లో ఇదే మొదటిసారి

అప్పన్న హుండీ ఆదాయం రూ.75.2 లక్షలు



సింహాచలం: వరాహలక్ష్మీ నృసింహస్వామి ఖజానాకు భక్తులు సమర్పించిన కానుకల ద్వారా సుమారు రూ.75.2 లక్షల ఆదాయం సమకూరింది. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కోడూరి రామచంద్రమోహన్ సారథ్యంలో సోమవారం ఉదయం ఆలయ బేడా మండపంలో హుండీల లెక్కింపు చేపట్టారు. హుండీల ద్వారా గడచిన 20 రోజుల్లో రూ.75,20,195లు నగదు రూపంలో లభించగా 61.38 గ్రాముల స్వర్ణ, 5.52 కిలోల రజత ఆభరణాలు, కొన్ని విదేశీ కరెన్సీ నోట్లు ఖజానాకు లభించాయి. హుండీల లెక్కింపులో దేవస్థానం ఏఈవోలు ఆర్వీఎస్ ప్రసాద్, సత్యవతిదేవి, కేకే రాఘవకుమార్, పలు విభాగాల పర్యవేక్షణాధికారులు పాల్గొన్నారు.

సంప్రదాయబద్ధంగా స్వాతి నక్షత్ర నృసింహ హోమం

సింహాచలం: వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో సోమవారం ఉదయం సంప్రదాయబద్ధంగా స్వాతి నక్షత్ర నృసింహ హోమం నిర్వహించారు. అప్పన్న స్వామి ఆవిర్భావ నక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజున నెలకొకసారి ఆర్జిత సేవగా నృసింహ హోమాన్ని జరుపుతున్నారు. దీనిలోభాగంగా వేకువజామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రభాత ఆరాధనలు యధావిధిగా నిర్వహించారు. సుదర్శన పెరుమాళ్‌ను వాయిద్యాల నడుమ ప్రత్యేకంగా ఆలయ కల్యాణ మండపంలో అలంకరించిన వేదికపై ఉంచారు. విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనమలతో భక్తుల గోత్రనామాలతో సంకల్పం చెప్పి హోమానికి శ్రీకారం చుట్టారు. పాంచరాత్రాగమ శాస్త్ర విధానంలో దేవాలయ ఉప ప్రధానార్చకులు వెంకటరమణాచార్యులు సారథ్యంలో అర్చకులు హోమాన్ని సంప్రదాయబద్ధంగా జరిపారు. చివరిగా పూర్ణాహుతి జరిపి పూర్ణకలశతో ధ్వజస్థంభం చుట్టూ ప్రదక్షిణ చేసి దానిలోని పవిత్ర జలాలతో భక్తులను ప్రోక్షణ చేసి యజ్ఞప్రసాదాన్ని, వేదాశీర్వచనాలను, స్వామివారి ప్రసాదాలను వినియోగం చేశారు. నృసింహ హోమంలో దేవస్థానం నిర్ణయించిన రూ.2500లు చెల్లించి ఎనిమిది మంది జంటలు పాల్గొన్నారు. నృసింహ హోమంలో రాష్ట్ర మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు దంపతులు పాల్గొన్నారు.

మీజిల్స్-రుబెల్లా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



విశాఖపట్నం: మీజిల్స్, రుబెల్లా వ్యాధులు సోకకుండా పిల్లలకు వ్యాక్సినేషన్ చేయించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ సూచించారు. సోమవారం బీచ్‌రోడ్డులో జరిగిన అవగాహన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఆగస్టు ఒకటి నుంచి ప్రారంభమయ్యే ఉచిత వ్యాక్సినేషన్‌కు వైద్య ఆరోగ్య శాఖ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. 9 నెలల చిన్నారుల నుంచి 15 ఏళ్ల వయస్సు గల పిల్లలకు మీజిల్స్ , రుబెల్లా వ్యాధులు సోకే ప్రమాదం వుందని, ఈ వైరస్ సోకకుండా జాగ్రత్త పడాలంటే ఈ టీకా వేయించుకోవాలని అన్నారు. అధిక జ్వరం, ఇతర తీవ్రమైన వ్యాధులు వున్నపుడు ఈ టీకాలు వేయించుకోకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ , డీఎంహెచ్‌వో డాక్టర్ రమేష్, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మధుసూధన్ , జేడీ రామారావు, డాక్టర్ శ్రీధర్, వైద్య, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఈహెచ్‌ఎస్‌తో ఎంతో మేలు



అవుట్ పేషెంట్లుగా ప్రభుత్వ ఆస్పత్రులలో చేరేందుకు ఉద్యోగులకు అవకాశం

దీర్ఘకాలిక రుగ్మతలకు వైద్యం పొందే వెసులుబాటు



ఉద్యోగపర్వం

(భీమునిపట్నం-రూరల్)

ప్రభుత్వ ఉద్యోగులు వివిధ ప్రైవేట్ ఆస్పత్రులలో అవుట్ పేషెంట్లుగా చేరడానికి ప్రభుత్వం ప్రత్యేక అవకాశాన్ని కల్పించింది. ప్రధాన నగరాల్లో నిర్ణయించిన కొన్ని ఆస్పత్రులలో ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్) అమలోలు ఉంది. మరికొన్ని ఆస్పత్రులలో ఉద్యోగస్తులకు ప్రభుత్వం జారీ చేసిన హెల్త్ కార్డులను అనుమతిస్తున్నారు. ఈ అవకాశాలను చాలామంది వినియోగించుకుంటున్నారు. అయితే వివిధ రుగ్మతలకు సంబంధించి ముందుగా ఆయా ఆస్పత్రులలో అవుట్ పేషెంట్లుగా చేరడానికి కూడా వైద్య, ఆరోగ్యశాఖ అవకాశాన్ని కల్పించింది. తద్వారా రోగాలకు సంబంధించిన చికిత్సలను, శస్త్రచికిత్సలను చేయించుకోకముందే అందుకు సంబంధించిన టెస్టులు, ఇతర లాంఛనాలను పూర్తి చేసుకునే అవకాశం కలుగుతుంది. ఇది ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తామని ప్రకటించిన ఆరోగ్య కార్డులు పంపిణీ ఇంతవరకు పూర్తిస్థాయిలో జారీ కానందున చాలామందికి అందలేదు. ఈ నేపథ్యంలో అటువంటి ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఆరోగ్య సమస్యలు తలెత్తితే గుర్తింపు పొందిన ఆస్పత్రులలో అవుట్ పేషెంట్లుగా చేరడానికి అవకాశం కల్పించారు. అలా చేరిన సమయంలో ఉచితంగా మందులను అందించడంతో పాటు కొన్ని ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తారు. ఈ మేరకు రాష్ట్ర ఆరోగ్య కార్యదర్శి 135 నంబర్‌తో కూడిన ఉత్తర్వులను తాజాగా జారీ చేశారు.

ఆరోగ్య చికిత్సలకు అవకాశం

ఈ జీవో వల్ల ఉద్యోగులు వివిధ రుగ్మతలకు సంబంధించి గుర్తింపు పొందిన (రిఫరల్) ఆస్పత్రులలో చికిత్స పొంది అందుకయ్యే ఖర్చులను ప్రభుత్వం నుంచి పొందడానికి అవకాశం ఉంది. దీనిని మెడికల్ రీయింబర్స్‌మెంట్ విధానమని అంటారు. వీటితో పాటు ఉద్యోగుల హెల్త్ కార్డులను అనుమతిస్తున్న కార్పొరేట్ ఆస్పత్రులలో చికిత్స కోసం చేరినప్పుడు అక్కడ ఉన్న ఈహెచ్ఎస్ విభాగం సిబ్బంది, వైద్యులు అందించే ఖర్చుల ప్రతిపాదనలతో ఉద్యోగులు తమ హెల్త్ కార్డు నంబర్‌తో ఆరోగ్యట్రస్టును సంప్రదిస్తే 24 గంటల్లోగా అనుమతి లభిస్తుంది. అప్పుడు ఆయా ఆస్పత్రులలో చేరి శస్త్రచికిత్సలు చేయించుకునేందుకు అవకాశం ఉంటుంది. ఈ విధంగా ఆపరేషన్లు చేయించుకున్న ఉద్యోగులు ఎటువంటి చార్జీలను ఆయా ఆస్పత్రులకు చెల్లించనవసరం లేదు. కార్పొరేట్ ఆస్పత్రులు తమ వద్ద ఉద్యోగులు చేయించుకున్న శస్త్రచికిత్సలు, మందుల ఖర్చులను నేరుగా ప్రభుత్వం నుంచి పొందుతాయి. ఈ రెండు పద్ధతుల వల్ల ఆరోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉద్యోగులు చికిత్స పొందుతున్నారు. అయితే తాజా ఉత్తర్వుల వల్ల కొన్ని దీర్ఘకాలిక రోగాలకు కూడా అవుట్ పేషెంట్లుగా ఆయా ఆస్పత్రుల నుంచి వివిధ రకాల సదుపాయాలను పొందే అవకాశం లభించింది.

అవుట్ పేషెంట్లకు లభించే సదుపాయాలు



- అవుట్ పేషెంట్లుగా ఆస్రత్రులలో చేరిన ఉద్యోగులు వైద్యుని పర్యవేక్షణ, రేడియాలజీ సర్వీసు, క్లినికల్ లేబొరేటరీ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు.
- అవుట్ పేషెంట్లుగా ఉన్నప్పుడు అవసరమైన మందులు ఇతర ఉపకరణాలను కూడా ఉచితంగా అందిస్తారు.
- ఆపరేషన్‌కు అవసరమైన ఎక్సరే, సిటిస్కాన్ ఏంజియోగ్రామ్, బీపీ, షుగర్ టెస్టులు, ఇతర పరీక్షలను కూడా ఉచితంగా చేస్తారు.
- ఉద్యోగికి శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం ఉన్నప్పుడు అందుకు అనుగుణమైన అన్ని పరీక్షలను ఆస్పత్రిలో చేయించుకునేందుకు కూడా అవకాశం కల్పించారు. ఇందుకోసం ఎలాంటి చార్జీలు వసూలు చేయరు.
- ఒకవేళ ఉద్యోగి అవుట్ పేషెంటుగా ఆస్రత్రిలో చేరాక అతనికి వివిధ రకాల పరీక్షలను చేసిన తర్వాత శస్త్రచికిత్స అవసరం లేదని వైద్యులు నిర్ధారిస్తే ఆ టెస్టులకు అయిన చార్జీలను ఉద్యోగుల నుంచి వసూలు చేసే అవకాశం లేదు.
- అవుట్ పేషెంట్లుగా చేరిన వారి తరపున ఒకరిని సహాయకునిగా ఉంచుకోవచ్చు. వారికి కూడా ఉద్యోగి ఆస్పత్రిలో ఉన్నంతకాలం అక్కడ నిద్రించేందుకు అవకాశం ఇస్తారు.

ఎటువంటి రుగ్మతలకు అంటే..

వివిధ రోగాలకు సంబంధించి అవుట్‌పేషెంట్లుగా చేరడానికి కొన్ని నియమ నిబంధనలను పొందుపరిచారు. వాటి ప్రకారం ఉద్యోగులు తమకు సంబంధించిన వివరాలను సమర్పించాల్సి ఉంటుంది.

- ఉద్యోగులు ఎవరైనా లెప్రసీ, కేన్సర్, హైపర్ టెన్షన్, డయాబెటీస్ వంటి తీవ్రమైన రుగ్మతలు తమకు ఉన్నట్టు గుర్తించినప్పుడు వివిధ ఆస్పత్రులలో అవుట్ పేషెంట్ విభాగంలో చేరడానికి ఈ ఉత్తర్వుల ద్వారా అవకాశాన్ని కల్పించారు.



- అవుట్ పేషెంటుగా చేరడానికి ముందు ఇతర ఆస్పత్రులలో ఎక్కడైనా పరీక్షలు చేయించుకుని ఉంటే వాటి వివరాలను అందించాలి లేదా కొత్తగా అనుమానంపై పరీక్షలు చేయించుకోవడానికి కూడా ఉద్యోగులకు అవకాశాన్ని కల్పించారు
- అవుట్ పేషెంట్లుగా చేరిన వారినుంచి రూ.50 మెడికల్‌బోర్డుకు మరో రూ.100 సూపర్ స్పెషాలిటీ కన్సెల్టింగ్‌గా తీసుకుంటారు.
- అలా ఫీజు చెల్లించిన వారి పేర్లు, వివరాలు, చిరునామా, ఫోన్ నంబర్, ఎంప్లాయ్ ఐడీ నంబర్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు
- ఉద్యోగులు అవుట్ పేషెంట్లుగా నమోదైనప్పుడు తాము ఏ శాఖలో పని చేస్తున్నది, సర్వీసు ఎంత పూర్తి చేశారో, ఇంకా ఎంత సర్వీసు ఉందన్న వివరాలను కూడా నమోదు చేస్తారు.
- ఆ విధంగా నమోదయ్యాక ఆయా ఆస్పత్రులు చికిత్సలకు అయిన ఖర్చును నేరుగా ప్రభుత్వం నుంచి పొందడానికి వీలుంటుంది.
- అవుట్ పేషెంట్లుగా చేరదలచినవారు ఏరియా ఆస్పత్రులు లేదా జిల్లా ఆస్పత్రులలో మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం నాలుగు గంటల మధ్యలో మాత్రమే చేరాల్సి ఉంటుంది.

ఈహెచ్‌ఎస్‌కు ప్రచారం కల్పించాలి



ఉద్యోగులకు చికిత్సలు చేయించుకునే అవకాశం ఉందని చాలామందికి తెలుసు కానీ అవుట్ పేషెంట్లుగా ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్) ద్వారా ఆస్పత్రు లలో చేరి వివిధ సదుపాయాలు పొందే వీలున్నట్టు చాలామందికి తెలియదు. ఈ విషయంపై ప్రచారం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఆస్పత్రుల యాజమాన్యాలు ఉద్యోగుల హెల్త్ స్కీమ్ గురించి ప్రచారం చేస్తున్న మాదిరిగా అవుట్ పేషెంట్ల విధానం గురించి కూడా తమ ఆస్పత్రుల వద్దనున్న నోటీసు బోర్డుల ద్వారా తెలియజేయాలి.

-కొలికలూరి రాజా, (గాజువాక)

పరిమితులను తొలగించాలి..



అవుట్ పేషెంట్ల విధానంలో కొన్ని పరిమితులు ఉన్నందున పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందువల్ల వాటిని తొలగించాలి. అవుట్ పేషెంట్లుగా చేరిన ప్రతివారికి ఆపరేషన్లు అవసరమవుతాయని చాలా ఆస్పత్రుల యాజమాన్యాలు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌ను వర్తింపజేస్తున్నాయి. అందువల్ల కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయి. ఆరోగ్య అవసరాల దృష్ట్యా కొంతమందికి కేవలం అవుట్ పేషెంట్ సదుపాయాలు మాత్రం కల్పిస్తే సరిపోతుంది. ప్రభుత్వం ఈ అంశంపై పునరాలోచించాలని కోరుతున్నాం.

-నడింపల్లి శ్రీనివాసరావు, పీఎంపాలెం

బాబోయ్... అంత చిల్లర మోయలేం!

పింఛన్ల పంపిణీకి రూ.5 నాణేలు ◆ రూ.2 లక్షల మొత్తం అందజేత ◆ పంచాయతీ కార్యదర్శుల ఆందోళన ◆ లబ్ధిదారులకు తప్పని భారం

వంద రూపాయల చిల్లర ఇస్తే లెక్క పెట్టుకోలేని పరిస్థితి వారిది. అందులోనూ అంధులు, వృద్ధులైతే వేరొకరిపై ఆధారపడాల్సిందే. అలాంటిది రూ.5 నాణేలు 200 ఇస్తే... వాటిని లెక్కగట్టడం, దాచుకోవడం మరింత భారమే! ఈ నెల పింఛన్ అందుకోనున్న లబ్ధిదారులకు ఈ కష్టాలు ఎదురుకానున్నాయి. సరికదా! పింఛన్ పంపిణీ చేసే కార్యదర్శులైతే 'అంత చిల్లర ఎక్కడ మోయగలం' అని గగ్గోలు పెట్టడం మరో విశేషం.

పాడేరు రూరల్:

మన్యంలో వృద్ధాప్య, వితంతు, వికలాంగులకు ఆగస్టు నెలలో పింఛన్ల పంపిణీ కోసం బ్యాంకర్లు రూ.5 నాణేలు అందించారు. వీటిని తీసుకువెళ్లేందుకు పంచాయతీ కార్యదర్శులు అవస్థలు పడుతున్నారు. మారుమూల గ్రామాలకు అంత చిల్లర ఎక్కడ మోసుకెళ్లగలమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఈ చిల్లర ఇస్తే లెక్కపెట్టుకోవడం లబ్ధిదారులకు కూడా కష్టమేనని వారు అభిప్రాయ పడుతున్నారు.

మండలంలో 26 పంచాయతీలో వివిధ ఫించన్‌ల పంపిణీకి ప్రతి నెలా రూ.51 లక్ష 32 వేలు నగదును బ్యాంకు నుంచి ఎంపీడీవో కార్యాలయ అధికారులు తీసుకు వచ్చి పంచాయతీ కార్యదర్శులకు అందిస్తారు. వారు ఆయా పంచాయతీలకు తీసుకు వెళ్లి లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు. అయితే ఈ నెల పింఛన్ అందించే డబ్బులను డ్రా చేసేందుకు వెళ్లిన ఎంపీడీవో కార్యాలయ అధికారులకు బ్యాంకర్లు రూ.5 నాణేలు ఇచ్చారు. మొత్తం రూ.2 లక్షలకు రూ.12,500 నగదు గల 16 ప్యాకెట్లు చిల్లరను అందించారు. వీటిని చూసి మండల పరిషత్ అధికారులు అవాక్కయ్యారు. అయినా చేసేది లేక ఈ చిల్లరను తీసుకు వెళ్లి పంచాయతీ కార్యదర్శుల చేతిలో పెట్టారు. దాన్ని అందుకున్న కార్యదర్శులు కూడా లబోదిబోమన్నారు. ఇంత చిల్లరను తీసుకు వెళ్లడం కష్టమని, లబ్ధిదారులు కూడా చిల్లర తీసుకోవడానికి ఇష్టపడరని, ఈ క్రమంలో తమకు వారితో తలనొప్పులు తప్పవని పంచాయతీ కార్యదర్శులు చెబుతున్నారు.

అలాగే హుకుంపేట మండలంలో పింఛన్లు అందించేందుకు రూ.53 లక్షలకుగాను, బ్యాంకు అధికారులు రూ.5 నాణేలు రూ.7.5 లక్షలు అందించారు. వాటిని పాడేరు నుంచి హుకుంపేట మండలానికి తరలించేందుకు నానా అవస్థలు పడ్డామని ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకు అధికారులు స్పందించి మన్యంలో పింఛన్ల పంపిణీకి అందించే నగదును కాగితాల రూపంలోనే ఇవ్వాలని అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు కోరుతున్నారు.



పింఛన్ల పంపిణీ కోసం బ్యాంకర్లు అందించిన రూ.5 నాణేలు

ఇద్దరు పిల్లలతో వివాహిత అదృశ్యం



భర్త, పిల్లలతో నాగమణి

కశింకోట: ఇద్దరు పిల్లలతో కలిపి వివాహిత అదృశ్యం కావడంపై సోమవారం రాత్రి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కశింకోట పూసర్లవీధిలో నివాసం ఉంటున్న యల్లపు గోవిందరావుకు, అతని భార్య నాగమణికి ఈ నెల 23న డ్వాక్రా డబ్బుల విషయమై తగాదా జరిగింది. తనకు తెలియకుండా డ్వాక్రా వేరొకరికి అప్పుగా ఇవ్వడంపై గోవిందరావు మండిపడ్డాడు. ఈ విషయమై వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో భర్తపై ఆగ్రహం చెందిన నాగమణి తన ఐదేళ్ల కుమార్తె, రెండేళ్ల కుమారుడును తీసుకొని గత నెల 25న ఇంటి నుంచి వెళ్లిపోయింది. అప్పట్నుంచి వారి జాడ లేదని గోవిందరావు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ మధుసూదనరావు చెప్పారు.

పినకోట సర్పంచ్‌కు షోకాజ్ నోటీసు

అనంతగిరి రూరల్: పినకోట సర్పంచ్ శాంతికుమారికి డీపీవో షోకాజ్ నోటీసు జారీ చేశారని ఎంపీడీవో రమేష్‌రామన్ తెలిపారు. సోమవారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ, సర్పంచ్ పంచాయతీ నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్టు జన్మభూమి కమిటీ సభ్యుడు జాకేరు అప్పలకొండ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గత నెల 4న బహిరంగ విచారణ జరిగిందని చెప్పారు. ఈ ఆరోపణలపై నెల రోజుల్లో సంజాయిషీ ఇవ్వాలని సర్పంచ్‌కు డీపీవో సూచించినట్టు చెప్పారు. ఈ మేరకు చెక్ పవర్‌ను రద్దు చేస్తూ డ్రాయింగ్ పవర్‌ను ఈవోపీఆర్డీకి అప్పగిస్తున్నామన్నారు. ఇదిలా ఉండగా పంచాయతీలో విద్యుత్ సామగ్రి కొనుగోలుతో పాటు పారిశుధ్య నిర్వహణకు మూడేళ్ల కాలంలో సర్పంచ్ సుమారు రూ.10 లక్షలు అవినీతికి పాల్పడినట్టు జన్మభూమి కమిటీ సభ్యుడు ఆరోపిస్తున్నారు.

బెల్టు దుకాణం నిర్వాహకుడి అరెస్టు

చింతపల్లి: గూడెంకొత్తవీధి మండలం ఆర్‌వీ నగర్‌లో బెల్టు దుకాణం నిర్వహిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్టు ఎక్సైజ్ సీఐ జగదీశ్వరరావు తెలిపారు. సోమవారం విలేఖర్లతో ఆయన మాట్లాడుతూ, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది జీకే వీధి, చింతపల్లి మండలాల్లో సోమవారం దాడులు నిర్వహించినట్టు చెప్పారు. ఆర్వీ నగర్‌లో బి.శ్రీనివాసరావు అనాధికారికంగా మద్యం విక్రయాలు నిర్వహిస్తూ పట్టుబడ్డాడన్నారు. అతని వద్ద మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని అరెస్టు చేశామన్నారు. అలాగే చింతపల్లి మండలంలోని తాజంగి, లంబసింగి గ్రామాల్లో నాటుసారా విక్రయిస్తున్న నలుగురుని అరెస్టు చేశామని చెప్పారు. ఈ దాడుల్లో ఎస్‌ఐ రాజశేఖరరావు పట్నాయక్, సిబ్బంది దయామణి, సురేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పశు సంవర్ధక శాఖ జేడీ కోటేశ్వరరావు

కొక్కిరాపల్లిలో పశు సంరక్షణ కేంద్రం

జాయింట్ డైరెక్టర్ కోటేశ్వరరావు

ఎలమంచిలి: జిల్లాలోని కొక్కిరాపల్లిలో పశు సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కోటేశ్వరావు చెప్పారు. తహసీల్దార్ అప్పలరాజు, పశు సంవర్ధక శాఖ ఏడీ భాస్కరరావుతో కలిసి సోమవారం కొక్కిరాపల్లిలోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ, పశు సంరక్షణ కేంద్రం ఏర్పాటుకు కొక్కిరాపల్లిలో స్థలం అనుకూలంగా ఉంటుందన్నారు. జాతీయ రహదారి మీదుగా తరలిపోతున్న పశువులను ఈ సంరక్షణ కేంద్రంలో ఉంచనున్నట్టు చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా పశువుల రవాణాపై ప్రభుత్వం ఇప్పటికే నిఘా పెట్టిందని ఆయన తెలిపారు. జంతు హింస నివారణ సంఘాన్ని జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేశారన్నారు. మున్సిపాలిటీలు, గ్రామాల్లో కూడా ఈ సంఘాలను ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు.

13 పశువుల సంతల ఆధునికీకరణ

జిల్లాలో 13 పశువుల సంతలను అన్ని రకాల సదుపాయలతో ఆధునికీకరించామని జేడీ తెలిపారు. ఈ సంతల్లో పాడి పశువులకు షెడ్ల నిర్మాణంతో పాటు తాగునీటి సదుపాయం కల్పించామన్నారు. వాహనాల్లోకి పశువులను ఎక్కించేందుకు వీలుగా ర్యాంప్‌లు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. జిల్లాలోని ప్రధానంగా నక్కపల్లి, తుంపాల, వడ్డాది, వేముల పూడి, ఎలమంచిలి ఈ సంతలు ఉన్నట్టు గుర్తించామని జేడీ తెలిపారు.

జోరుగా రిజిస్ట్రేషన్లు

నేటి నుంచి భూముల విలువ పెరుగుతుండడంతో ఎగబడిన క్రయదారులు

అనకాపల్లి: ప్రభుత్వ భూముల విలువ పెరగడంతో సోమవారం రిజిస్ట్రేషన్లు జోరందుకున్నాయి. రిజిస్ట్రేషన్ చార్జీలు కూడా మంగళవారం నుంచి పెరగడంతో సాధారణ రోజుల్లో కంటే మూడు రెట్లు ఎక్కువగా రిజిస్ట్రేషన్లు జరిగాయి. అర్ధ రాత్రి వరకూ ఈ ప్రక్రియ కొనసాగింది.

అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సోమవారం రాత్రి వరకు భూముల కొనుగోలుదారులు రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. ఆగస్టు ఒకటో తేదీ నుంచి రిజిస్ట్రేషన్ చార్జీలు 25 శాతం పెంచుతున్నట్టు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో రిజిస్టేషన్ల కోసం జనం ఎగబడ్డారు. కార్యాలయ సమయం ఐదు గంటలకు ముగియాల్సి ఉన్నప్పటికీ, సిబ్బంది రాత్రి 11 గంటల వరకు రిజిస్ట్రేషన్లు చేశారు. సాధారణ రోజుల్లో రోజుకు 20 రిజిస్ట్రేషన్లు జరగడం గగనం. అయితే రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం వల్ల గత బుధవారం 58 రిజిస్ట్రేషన్లు, గురువారం 54 రిజిస్ట్రేషన్లు, శుక్రవారం 48 రిజిస్ట్రేషన్లు, శనివారం 60 రిజిస్ట్రేషన్లు జరిగాయి. సోమవారం కూడా రాత్రి ఎనిమిది గంటల వరకు 43 రిజిస్ట్రేషన్లు కాగా, మరో 70 మందికి చేస్తున్నారు.

అయితే, సాధారణంగా రెండేళ్లకోసారి రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచాల్సి ఉండగా, ఈ ఏడాది రెండు సార్లు పెంచడం అన్యాయమని భూముల కొనుగోలుదారులు ఆవేదన వ్యక్తం చేశారు.

నిరర్థకంగా దోమతెరలు

కోళ్ల గూళ్లు, మొక్కల సంరక్షణకు వినియోగం

మన్యంలో విజృంభిస్తున్న మలేరియా జ్వరాలు

దోమ కాట్ల నుంచి దూరంగా ఉండేందుకు ఉపయోగపడాల్సిన దోమతెరలు నిరర్థకంగా మారుతున్నాయి. అవగాహనా రాహిత్యంతో గిరిజనులు వాటిని కోళ్లగూళ్లు, మొక్కల సంరక్షణకు ఉపయోగిస్తున్నారు. మరో వైపు అనేక ప్రాంతాలలో ఇప్పటికీ దోమల నివారణ మందు స్ప్రేయింగ్ చేయకపోడంతో ప్రజలకు మలేరియా బెడద తప్పడం లేదు.

అనంతగిరిరూరల్: మన్యంలో ఓపక్క వ్యాధులు విజృంభిస్తూనే ఉన్నాయి. ఏ గ్రామంలో చూసినా జ్వర పీడితులు కనిపిస్తూనే ఉన్నారు. మన్యంలో మలేరియా తగ్గిందని గణాంకాలలో చెబుతున్నప్పటికీ వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగానే ఉన్నాయి. మూడేళ్ల క్రితం వెలుగు సంస్థ ద్వారా మండలంలోని ప్రతీ కుటుంబానికి ఇద్దరికి ఒకటి చొప్పున దోమతెరలు పంపిణీ చేశారు. రసాయనాలతో కూడిన ఈ దోమతెరలు ఐదేళ్లపాటు దోమల బారినుంచి కాపాడే విధంగా రూపొందించారు. ఐతే దోమ తెరలు పంపిణీ చేసిన అధికారులు వాటివినియోగంపై గిరిజనుల్లో అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారనే



నదిమవలసలో మొక్కకు రక్షణగా దోమతెర

చెప్పాలి. దోమతెరల వినియోగంపై అవగాహన లేక వేలాది రూపాయిలు విలువచేసే తెరలను ఇంటి పరిసరాల్లో కోళ్ల గూడులకు, మొక్కలకు అడ్డుతెరలుగా వినియోగిస్తున్నారు. దాంతో అవి కాస్తా నిరుపయోగంగా మారాయి. ఈ ఏడాది ఇప్పటికే దోమల తీవ్రత గ్రామాల్లో అధికంగా ఉండగా నివారణ మందును ఒక్కసారి సైతం సక్రమంగా పిచికారి చేయలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దోమ తెరల వినియోగంపై గ్రామస్థాయిలో గిరిజనులకు అవగాహన కల్పించి వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలి.

వృథా చేస్తున్నారు



అన్ని గ్రామాలకు రెండేళ్ల క్రితం దోమతెరలు పంపిణీ చేశారు. ఐతే గ్రామాల్లో వాటిని వినియోగించకుండా వృథా చేస్తున్నారు. నేను గ్రామాల్లో పర్యటించే సమయాల్లో తెరల వినియోగంపై ఆరా తీస్తున్నాను. అలాగే పీహెచ్‌సీకి వచ్చేవారికి వీటి వినియోగంపై అవగాహన కల్పిస్తున్నాను. అయితే చాలామంది గిరిజనుల్లో వీటి వినియోగంపై అవగాహన లేదు. వారికి అవగాహన వచ్చేలా కార్యక్రమాలు చేపట్టాలి.

- కృష్ణమూర్తి, వైద్యాధికారి, భీమవరం పీహెచ్‌సీ

డుంబ్రిగుడ సీహెచ్‌సీకి రోగుల తాకిడి

606కు చేరిన ఓపీ నమోదు ● మలేరియా, టైఫాయిడ్, కామెర్లతో గిరిజనులు సతమతం ● దోమలు, వర్షాలతో అనారోగ్య సమస్యలు



డుంబ్రిగుడ పీహెచ్‌సీల్లో నెలకొన్న రోగుల తాకిడి



వైద్యసేవలు అందిస్తున్న వైద్యాధికారిణి సింధూరాంపడాల్

డుంబ్రిగుడ, జూలై 31: స్థానిక పీహెచ్‌సీలో సోమవారం రోగుల తాకిడి నెలకొంది. గత కొన్ని రోజులుగా వర్షాలు పడటంతో గిరిజనులకు తీవ్ర స్థాయిలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. మలేరియా, టైఫాయిడ్, పచ్చకామెర్లు వంటి రోగాలతో నిత్యం డుంబ్రిగుడ, కిల్లోగుడ పీహెచ్‌సీల్లో రోగులు నిండిపోతున్నారు. స్థానిక పీహెచ్‌సీల్లో గత వారం రోజుల్లో సుమారు 666 ఓపీ కాగా, వీరిలో 8 మలేరియా కేసులు నిర్ధారించినట్టు వైద్యాధికారి శాంతికిరణ్ శెట్టి తెలిపారు. డుంబ్రిగుడలో వైద్యాధికారులు శాంతికిరణ్‌తో పాటు నూతన వైద్యాధికారిణి సింధూరాంపడాల్ నేతృత్వంలో రోగులకు చికిత్స చేశారు. అవసరమైన వారి నుంచి రక్తం సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపుతున్నారు.

శోభకోటలో 20 మందికి జ్వరాలు

హుకుంపేట: మండలంలోని శోభకోట గ్రామంలో 20 మంది జ్వరాలతో బాధపడుతున్నట్టు టీడీపీ మండల యువత నాయకుడు సుమన్ తెలిపారు. వంతాలరామలింగందొర, జి.శ్యామ్‌నాయుడు, కె.బొంజుబాబు, కె.రాంబాబు, ఎం.విజయ్‌కుమారి, వి.లలిత కుమారి, తదితరులు తీవ్రమైన చలిజ్వరాలతో బాధపడుతున్నారన్నారు. వీరంతా గత మూడు, నాలుగు రోజులుగా మంచాలకే పరిమితమయ్యారన్నారు. వైద్యులు స్పందించి గ్రామంలో తక్షణమే వైద్య శిబిరం ఏర్పాటు చేసి, గ్రామంలోని రోగులకు వైద్యసేవలు అందించాలని ఆయన కోరారు.

పీహెచ్‌సీల్లో గిరిజన సంఘం భోజనాలు

అరకురూరల్: మండలంలోని గన్నెల పీహెచ్‌సీలో రోగులకు 12వ రోజు గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు పొద్దు బాలదేవ్ ఆధ్వర్యంలో భోజన సౌకర్యం కల్పించారు. సోమవారం గన్నెల పీహెచ్‌సీకి వచ్చిన రోగులకు ఉచిత భోజన సౌకర్యం గిరిజన సంఘం నాయకులు బాలదేవ్, కె.రామారావులు, డి.సద్దు అందించారు. ఈ సందర్భంగా పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల నుంచి వైద్యం పొందేందుకు వచ్చిన రోగులకు భోజన సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భోజన నిర్వహకురాలు డి.పద్మ, బలబద్దర్ తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: మండలంలోని స్థానిక పీహెచ్‌సీలో



భోజనాలు వడ్డిస్తున్న గిరిజన నాయకులు

గిరిజన సంఘం నాయకులు అచ్యుత్, సత్యారావు ఆధ్వర్యంలో రోగులకు భోజన సౌకర్యం కల్పించారు. పీహెచ్‌సీకి వచ్చిన రోగులకు భోజనాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గిరిజన ప్రాంతంలో సుదూరం నుంచి రోగులు వస్తున్నారని వారికి భోజన సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ తక్షణమే స్పందించి గిరిజనులకు భోజనాలతో పాటు రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు డొంబు తదితరులు పాల్గొన్నారు.

అరకు బీఆర్వోగా టి.అశోక్‌కుమార్



హుకుంపేట: కాంగ్రెస్ పార్టీ అరకు నియోజకవర్గ బీఆర్వోగా తుడుము అశోక్ కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆశోక్‌కుమార్ మాట్లాడుతూ, అరకు, డుంబ్రిగుడ, అనంతగిరి మండలాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, బూత్ కమిటీలు నియమిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి పార్టీ సభ్యత్వ కార్యక్రమాలు గ్రామాల్లో పర్యటించి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మన్యం అభివృద్ధి బాటలో ఉండేదని, ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం అభివృద్ధిని మరుస్తుందన్నారు. నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజలు మద్ధతు తెలపాలని కోరారు.

మావూరు సాంబశివరావుకు సత్కారం



మాఊరు సాంబశివరావును సన్మానిస్తున్న దృశ్యం

పెదబయలు: పదవీ విరమణ పొందిన ఐసీడీఎస్ జూనియర్ అసిస్టెంట్ మాఊరు సాంబశివరావును ఐసీడీఎస్ సిబ్బందితో పాటు ఇతర శాఖ అధికారులు ఘనంగా సన్మానించారు. సోమవారం ఐసీడీఎస్ సీడీపీవో కె.బాలచంద్రమణిదేవి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన సేవలను కొనియాడారు. అలాగే జడ్పీటీసీ సభ్యురాలు జె.గంగాభవానీ, స్థానిక ఎస్ఐ రామకృష్ణ, ఎంఈవో కె.సింహాచలం, సర్పంచ్ విజయ,ఎంపీటీసీ సభ్యురాలు సావిత్రి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరస్వతమ్మ, రాజేశ్వరి, ఆయాలతో పాటు ముంచంగిపుట్టు అంగన్‌వాడీ కార్యకర్త, ఆయాలు పాల్గొని పలు బహుమతులు అందిస్తూ ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జి.సూరయ్య, సాంబశివరావు, కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

జేవీ సత్యనారాయణ సేవలు ఆదర్శనీయం



ఇంజనీరింగ్ అధికారిని సన్మానిస్తున్న నాయకులు

హుకుంపేట, జూలై 31: ప్రతీ అధికారి పంచాయతీ రాజ్ జేసీఈ జేవీ సత్యనారాయణ సేవల్ని ఆదర్శవంతంగా తీసుకోవాలని ఎంపీపీ టి.సత్యమాధవి, జడ్పీటీసీ సభ్యురాలు సాగర వసంతకుమారి పేర్కొన్నారు. పదవీ విమరణ పొందుతున్న జేవీ సత్యనారాయణను ఎంపీడీవో కార్యాలయం వదద్ద ప్రజా ప్రతినిధులు, అధికారులు ,కాంట్రాక్టర్లు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయన సేవల్ని ప్రస్తుతించారు. జర్రకొండ వంటి మారుఉమూల ప్రాంతల్లో కూడా ఆయన పర్యటించి రహదార్లు అభివృద్ధికి కృషి చేస్తారన్నారు. గడిచిన అయిదేళ్లలో రూ.70 కోట్ల మేరకు రహదార్లు అభివృద్ధి పరిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఉషారాణి, పీఆర్‌డీఈ పడాల్, కాంట్రాక్టర్లు వై.సురేష్, కె.ప్రవీణ్‌కుమార్, ఎం.సామ్యూల్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈఈ రమేష్‌బాబు, పీఆర్ పెదబయలు జేఈఈ ఎస్.సంజీవరావు, తహసీల్దార్ శ్యామ్‌బాబు, ఎంఈవో రామచంద్రరావు పాల్గొన్నారు.





ముంచంగిపుట్టు, అనంతగిరి, హుకుంపేటలో నిరసన ప్రదర్శనలు చేస్తున్న విద్యార్థులు

సమస్యల పరిష్కారానికి విద్యార్థుల ర్యాలీ

ముంచంగిపుట్టు, అనంతగిరి, హుకుంపేటలో నిరసన ప్రదర్శన

ముంచంగిపుట్టు: పాఠశాల, వసతి గృహాల్లో నెల కొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన బాటపట్టారు. నాలుగు రోడ్ల కూడలి మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు రామ దాస్, పవన్‌కల్యాణ్, వినోద్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇటీవల పాడేరు ఐటీడీఏ ఆవరణలో దీక్షలు చేపట్టామన్నారు. ఆ సమయంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న 21 సమస్యలను పరిష్కరిస్తామని ఐటీడీఏ పీవో, డీడీలు రాతపూర్వకంగా ఇచ్చారన్నారు.

గడువు ముగిసినా అధికారుల హామీలు కార్యరూపం దాల్చలేదన్నారు. ఈ నేపథ్యంలో సమస్యలను త్వరగతిన పరిష్కరించకపోతే భారీ ఆందోళన చేపడతామని హెచ్చరించారు. విద్యార్థులకు గిరిజన సంఘం మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కె.త్రినాథ్, ఆయా సంఘాల నాయకులు పి.శాస్త్రిబాబు, భీమరాజు, కళాశాల, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

మన్యంలో మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేయాలి

అనంతగిరిరూరల్: విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలంటూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ర్యాలీ చేపట్టారు. ముందుగా పిలుపునిచ్చిన క్రమంలో జూనియర్ కళాశాల విద్యార్థులు తరగతులను బహిష్కరించి ర్యాలీలో పాల్గొన్నారు. విద్యాసంస్థల్లో ఖాళీలను భర్తీ చేయాలని, మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలలు మన్యంలో ఏర్పాటు చేయాలని, స్పెషల్ డీఎస్సీని వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు జన్నిరాజు, గిరిజన సంఘం నాయకులు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై స్పందించరేం?

హుకుంపేట: మండలంలోని విద్య సంస్థల్లో నెల కొన్న సమస్యల్ని పరిష్కారించాలని డిమాండ్‌తో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు సమస్యలతో సతమతమవుతున్నా అధికారుల్లో చలనం లేదన్నారు. ఆశ్రమాల్లో పాఠ్యపుస్తకాలు పంపిణీ, రగ్గులు, మరుగుదొడ్లు, తాగు నీరు, తదితర సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. ప్రభుత్వ, ఉన్నత, జిల్లా పరిషత్ పాఠశాలల్లో 6వ తరగతిలో చేరేందుకు అడ్మిషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్.అర్జున్, పి.చిరంజీవి, కె.అశోక్, వి.సుబ్బారావు పాల్గొన్నారు.



నిరసన ర్యాలీ చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అరకులో..

అరకురూరల్: సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలనే డిమాండ్‌తో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు అరకులో ర్యాలీ చేపట్టారు. ప్రధానంగా ప్రభుత్వ డిగ్రీకళాశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు లేకుండానే కళాశాల నడుస్తున్నాయని, తక్షణం అధ్యాపకులను నియమించాలని, నినాదాలు చేశారు. ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు పి.రామన్న కె.భాస్కర్, కె.రామ్మూర్తి, ఎస్.ఆనందరావు, మూర్తి, అర్జున్ పొల్గొన్నారు.

రైతులకు అందుబాటులో వ్యవసాయ శాఖ సిబ్బంది

ఎం.అనసూయ, వ్యవసాయ అధికారి, డుంబ్రిగుడ

ఇంటర్వ్యూ



ప్రశ్న: వ్యవసాయ సిబ్బంది గ్రామాల్లో పనితీరు ఎలా ఉంది ?

జవాబు: ప్రస్తుతం ఇద్దరు ఎంపీవోలు మాత్రమే ఉన్నారు. దీంతో 18 పంచాయతీల్లో 312 హేబిటేషన్ గ్రామాల్లో ఇద్దరే చూసుకోవడం కష్టంగా ఉంది. అయినప్పటికీ ఉన్నంతలో కార్యకలాపాలు కొనసాగిస్తున్నాం.

ప్ర: మండలంలోని గిరిజన రైతులు ఎన్ని హెక్టార్లలో వరితో పాటు వివిధ రకాల పంటలను సాగుచేస్తున్నారు?

జ: మొత్తం 9,275 హెక్టార్లలో వివిధ పంటలను గిరిజనులు సాగు చేస్తున్నారు. అందులో వరి పంట 3,396 హెక్టర్లు, రాగి 2,854, సామ 2,208, మొక్కజొన్న 256, కందులు 104, మిరప 36, పసుపు 45, వేరుశనగ 23 హెక్టార్లలో సాగవుతోంది.

ప్ర: ఎటువంటి విత్తనాలు రైతులకు సబ్సిడీ ద్వారా అందజేశారు?

జ: ప్రస్తుతం ఎంటీయూ 1010తో పాటు హైబ్రీడ్ విత్తనాలు హెరైజ్ వరి పంట అందజేశాం. అలాగే వేరుశనగతో పాటు 75 శాతం సబ్సిడీతో పచ్చిరొట్ట విత్తనాలు అందజేశాం.

ప్ర: ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఆయిల్ ఇంజన్లు, పవర్ టిలర్లు, ట్రాక్లర్లు ఎంత మందికి అందజేశారు.

జ: 2017 సంవత్సరం కొత్త బడ్జెట్‌లో అందజేయలేదు. 2016-17 పాత బడ్జెట్‌లో మాత్రం 30 పవర్‌టిల్లర్లు, నాలుగు ఆయిల్ ఇంజన్లు అందజేశాం. 2015-16 బడ్జెట్‌లో ట్రైకార్ ద్వారా ఐటీడీఏ సబ్సిడీతో అందజేయాల్సిన ట్రాక్టర్లను రూ.4 లక్షలు సబ్సిడీతో మొత్తం ఐదు ట్రాక్టర్లను రైతులకు అందజేశాం.

ప్ర: పంటలు బాగా దిగుబడి వచ్చేందుకు రైతులకు సూచనలు ఇస్తున్నారా?

జ: ప్రతీ మంగళ, బుధవారాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఇందులో భాగంగానే గిరిజన గ్రామాల్లో వెళ్లి పంటలను పండించే గిరిజన రైతులకు సలహాలు ఇస్తున్నాం. రైతుల పొలం బట్టి నాట్లు, కాలిబాటలు వంటి సలహాలు ఇస్తున్నాం. ఈ సలహాలను గిరిజనులు పాటిస్తే అధిక పంట దిగుబడి వస్తుంది.

- డుంబ్రిగుడ

విద్యార్థిని మృతిపై విచారణ చేపట్టాలి

పాడేరు రూరల్: ఇంటర్ విద్యార్థిని మృతిపై విచారణ నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని ఏబీవీపీ రాష్ట్ర గిరిజన విద్యార్థుల కో-కన్వీనర్ డి.సత్యనారాయణ డిమాండ్ చేశారు. పెదబయలు మండలం పర్రెడ పంచాయతీ వంచడిపుట్టు గ్రామానికి చెందిన జి.చినతల్లి ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నదని, కళాశాలకు వచ్చిన తర్వాత అనారోగ్యంతో బాధపడుతూ ఏరియా ఆస్పత్రిలో వైద్య సేవలు పొందిందని చెప్పారు. పరిస్థితి మెరుగుపడక పోవడంతో విశాఖ కేజీహెచ్‌కు తరలించారని, అక్కడ సోమవారం మృతి చెందిందని చెప్పారు.

ఎంఆర్ వ్యాక్సిన్ వేయించుకోవాలి

డుంబ్రిగుడ, జూలై 31: మీజిల్స్ - రూబెల్లా వ్యాక్సిన్స్‌లను 9 నెలల నుంచి 15 ఏళ్ల చిన్నారులకు ప్రభుత్వం అందిస్తోందని.. స్థానిక వైద్యాధికారి శాంతి కిరణ్ శెట్టి తెలిపారు. గిరిజన గ్రామాల్లోని చిన్నారులు అందరికీ వ్యాక్సిన్ వేసే విధంగా ఆశ కార్యకర్తలు బాధ్యత వహించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక పీహెచ్‌సీలో నిర్వహించిన ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, హెల్త్ సిబ్బందితో సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. తట్టు, ఇతర వ్యాధులు దరి చేరకుండా ఈ వ్యాక్సిన్ ఉపకరిస్తుందన్నారు. గిరిజన ప్రాంతంలో చిన్నారులకు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు.



మాట్లాడుతున్న వైద్యాధికారి శాంతికిరణ్‌శెట్టి

ప్రజా సమస్యలు గుర్తించండి

కొయ్యూరు: గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను బూత్ కమిటీలు గుర్తించాలని బీజేపీ మండల అధ్యక్షుడు కె.సుబ్రహ్మణ్యం సూచించారు. మండల కేంద్రంలో సోమ వారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలను వివరించారు. గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించడంతో పాటు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. తద్వారా పార్టీ బలోపేతానికి పాటుపడాలని సూచించారు. వీరబాబు, నాయకులు శివ, మురుకుర్తి అప్పలరాజు, కూడా నూకరాజు, లోవరాజు, కర్రయ్య, అర్జునుడు పాల్గొన్నారు.

వరినారు మోసుకెళ్తున్న లక్ష్మీపురం రైతులు



వ్యవసాయ పనులు ప్రారంభం

గత వారం పూర్తిగా వర్షాలు కురవడంతో వ్యవసాయ క్షేత్రాలలో నీరు చేరింది. దీన్ని అదునుగా చేసుకున్న రైతులు దుక్కి, దమ్ము పనులు చేసుకుని వరి నాట్లు పనుల్లో నిమగ్నమయ్యారు. ప్రధానంగా మండలంలోని గోమంగి, పర్రెడ, లక్ష్మీపేట, అడుగులపుట్టు, గంపరాయి, గుల్లేలు, పోయిపల్లి, రూడకోట, కిముడుపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో గిరిరైతులు వరి పనుల్లో నిమగ్నమయ్యారు. అటూ మహిళా రైతులు వరి నారుతీత పనుల్లో నిమగ్నమయ్యారు. ఈ నేపథ్యంలో పొలాలు రైతులతో కళకళలాడుతున్నాయి. ఇదిలా ఉండగా వర్షాలు మరో వారం పడితే బాగుంటుందని పలువురు ఆశిస్తున్నారు.

- పెదబయలు



పర్రెడలో వరినారు తీస్తున్న మహిళలు

స్వచ్ఛ సంకల్ప్‌పై నీలినీడలు!

... మొదటి పేజీ తరువాయి

ఇప్పటివరకు దశలవారీగా 1,72,88 మరుగుదొడ్లు మంజూరు చేయగా కేవలం 56,657 మరుగుదొడ్లు పూర్తి చేశారు. మరో 20,256 మరుగుదొడ్ల నిర్మాణాలు వివిధ దశల్లో వున్నాయి. ఉపాధిహామీ పథకం కింద 91,924 మరుగుదొడ్లు మంజూరు చేశారు. లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపునకు నిధుల కొరత ఏర్పడడంతో నిర్మాణ పనులు మందకొడిగా నడుస్తున్నాయి. వీటిలో సగం కూడా పూర్తి కాలేదు.

పనుల జాప్యానికి కారణం.....

జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులు పూర్తికాకపోవడానికి ప్రధానంగా బిల్లులు సకాలంలో చెల్లించకపోవడమేనని తెలుస్తున్నది. మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాలని లబ్ధిదారులను అధికారులు కోరుతున్నా, గతంలో కట్టినవారికి బిల్లులు అందలేదని, తాము కూడా పనులు చేపడితే అదే పరిస్థితి ఎదురవుతుందని తేల్చి చెబుతున్నారు. వాస్తవానికి గ్రామాల్లో మరుగుదొడ్ల వినియోగంపై లబ్ధిదారులకు ముందుగా అవగాహన కల్పించాల్సిన అధికారులు.. గోడల మీద రాతలు, కరపత్రాల ద్వారా ప్రచారం చేశారే తప్ప, పంచాయతీ స్థాయిలో లబ్ధిదారులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసిన సందర్భాలు తక్కువేనని చెప్పాలి. ముఖ్యంగా ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న మరుగుదొడ్లకు బిల్లులు సకాలంలో అందడం లేదని పలువురు లబ్ధిదారులు కొత్త నిర్మాణాలకు వెనకడుగు వేస్తున్నారు. ఓడీఎఫ్ గ్రామాలపై దృష్టిపెట్టిన అధికారులు లక్ష్యాలను చేరుకొనేందుకు ఆ మేరకు కృషి చేస్తున్నామని చెబుతున్నా గ్రామాల్లో పనులు ముందుకు సాగడంలేదు.

ఓడీఎఫ్ గ్రామాల్లోనూ మందగమనం...

2016-17లో కొత్తగా స్వచ్ఛభారత్ మిషన్ పథకంలో భాగంగా జిల్లాలో 105 గ్రామాలను ఎంపిక చేసి బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చి దిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆయా గ్రామాల్లో ఇప్పటికే ప్రగతి సాధించినట్టు అధికారులు నివేదికలు తయారుచేసినా, ఆశించినస్థాయిలో లేదు. స్వచ్ఛభారత్ మిషన్ కింద ఉపాధి హామీ నిధులతో ఓడీఎఫ్ గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించిన అధికారులు, బిల్లుల చెల్లింపుల్లో జాప్యం చేశారు. దీంతో ఆయా పనులు నత్తనడకన సాగాయి. కొత్తగా జిల్లాలో మరో 250 గ్రామాలను ఓడీఎఫ్ కింద ఎంపిక చేసి మరుగుదొడ్లు నిర్మించాలని భావించినా, ఇంకా ఆచరణలోకి రాలేదు. వ్యక్తిగత మరుగుదొడ్ల పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగకపోవడంపై గ్రామీణ నీటి సరఫరాల శాఖ ఎస్ఈ మెహర్‌ప్రసాద్‌ను 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధి వివరణ కోరగా, ఉపాధి హామీ కింద చేపట్టిన పనులకు చెల్లింపుల్లో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని, అయినప్పటికీ చాలవరకు చెలింపులు జరిగాయని తెలిపారు. నిధుల విడుదలలో కొంత జాప్యం కారణంగా పనులు ముందుకు సాగలేదని, ప్రస్తుతం పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.



ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

గనులు, రెవెన్యూ శాఖాధికారులు, పోలీసులు సమన్వయంతో పని చేయాలి

గ్రామీణ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చే ఇసుక రవాణా వాహనాలను సీజ్ చేయాలి

ప్రభుత్వ గృహాలు, సీసీ రోడు, ఎన్ఆర్ఈజీఎస్ పనులకే జిల్లా ఇసుక: కలెక్టర్

విశాఖపట్నం, జూలై 31, (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల నుంచి నగరానికి, పట్టణ ప్రాంతాలకు వాణిజ్య అవసరాల కోసం ఇసుకను అక్రమంగా రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం 'ఉచిత ఇసుక పాలసీ అమలు'పై చర్చించేందుకు జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ, గనులు, భూగర్భ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ పోలీసుల సాయంతో కేసులు నమోదు చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి నగర, పట్టణ ప్రాంతాలకు ఇసుక రవాణా చేసే వాహనాలను సీజ్ చేయాలని రవాణాశాఖ ఉప కమిషనర్‌ను ఆదేశించారు. 2016 అక్టోబర్ నాటికే జిల్లాలోని రీచ్‌ల్లో ఇసుక నిండుకున్నందున, కేవలం ప్రభుత్వ గృహాలు, సీసీ రోడ్లు, ఉపాధి పనులకు మాత్రమే జిల్లాలోని ఇసుకను వినియోగించుకున్నామన్నారు. అయితే, ఆయా శాఖల అధికారులు జారీ చేసే ఇండెంట్ల ఆధారంగానే ఇసుక రవాణాకు అనుమతించాలని, అధికారులకు సూచించారు. ఎస్.రాయవరం, చోడవరం తదితర ప్రాంతాల నుంచి ఇసుకను వాణిజ్యపరమైన అవసరాలకు అక్రమంగా తరలిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయని, ఇటువంటి వాటిపై దృష్టి సారించాలని, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు విస్తృతంగా తనిఖీలు, దాడులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలోని నగర, పట్టణ ప్రాంతాల్లో జరిగే నిర్మాణాలకు తూర్పు గోదావరి, శ్రీకాకుళం జిల్లాల నుంచి వచ్చే ఇసుకనే వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో 104 ప్రకారం ఇసుక తవ్వకం, లోడింగ్, అన్-లోడింగ్, ర్యాంప్ నిర్వహణ, రవాణా, చార్జీలను మాత్రమే వసూలు చేయాలని, ఇసుకకు ఎటువంటి చార్జీలు వసూలు చేయకూడదన్నారు.

ఈ సమావేశంలో జేసీ సృజన, ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ, విజిలెన్స్ ఎస్పీ కోటేశ్వరరావు, గనులశాఖ ఏడీ సీహెచ్ సూర్యచంద్రరావు, జి.శివాజీ, విజయలక్ష్మి, ఇరిగేషన్ ఈఈ మల్లికార్జునరావు, గ్రౌండ్ వాటర్ శాఖ డీడీ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

గురందొరపాలెంలో పది మందికి బకాయిలు

నర్సీపట్నం టౌన్: మండలంలో ఓడీఎఫ్ గ్రామంగా ప్రకటించిన గురందొరపాలెం పంచాయతీ ఇప్పటివరకు 241 మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తిచేశారు. మరో పది మరుగుదొడ్లను నిర్మించాల్సి ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదు. నిర్మాణాలు పూర్తిచేసిన వారిలో పది మందికి బిల్లులు అందాల్సి ఉంది. నిర్మాణాలు పూర్తిచేసి రెండు నెలలైనప్పటికీ బిల్లులు రాలేదని వారు తెలిపారు. అధికారులను అడిగితే ఆన్‌లైన్‌లో సమస్యలు అని చెబుతున్నారని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. చెట్టుపల్లి పంచాయతీ నగరం గ్రామంలో కర్రి యర్రయ్యమ్మ అనే వృద్ధురాలు మరుగుదొడ్డి నిర్మాణం పూర్తిచేసి మడు నెలలైనా బిల్లు మంజూరు కాలేదు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ శాఖకు చెందిన మరుగుదొడ్ల సమన్వయకర్త జానీని వివరణ కోరగా పది మందికి బిల్లులు అందాల్సి ఉందని, వారిలో నలుగురి బ్యాంకు ఖాతాల్లో తేడాలున్నందున నిధులు జమ కావడానికి సమయం పడుతుందన్నారు.

మూడు నెలలైనా బిల్లు ఇవ్వలేదు



ముమ్మిన నూకరాజు, గురందొరపాలెం

మరుగుదొడ్డి నిర్మించి మూడు నెలలు అవుతున్నది. బిల్లు కోసం ఎదురు చూస్తున్నాం. అధికారులు, నాయకులు వెంటపడి, మాచేత అప్పులు చేయించి మరీ మరుగుదొడ్డి కట్టించారు. ఇప్పుడేమో బిల్లులు మంజూరు చేయడంలేదు.

బిల్లుల చెల్లింపునకు ఆన్‌లైన్‌లో సమస్యలట!

మాడుగుల రూరల్: మండలంలో బహిరంగ మల విసర్జన నిర్మూలన రహిత(నాన్ ఓడీఎఫ్) గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు బిల్లుల మంజూరు కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. పనులు పూర్తి చేసి, జియోట్యాగింగ్ చేసి, ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసినప్పటికీ బ్యాంకు ఖాతాల్లో బిల్లుల సొమ్ము జమ కాలేదని పలువురు లబ్ధిదారులు చెబుతున్నారు. వీరవిల్లి అగ్రహారం గ్రామంలో పరిశీలిస్తే... 200 మంది వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ముందుకు వచ్చారు. వీరిలో వంద మంది వరకు మరుగుదొడ్లు నిర్మాణాలు చేపట్టారు. వీటిలో 40 మరుగుదొడ్లు మూడు నెలల క్రితం పూర్తయ్యాయి. మిగిలినవి వివిధ దశల్లో వున్నాయి. మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసిన 40 మంది లబ్ధిదారుల్లో 15 మందికి మాత్రమే బిల్లులు అందాయి. మిగిలిన 25 మంది డబ్బుల కోసం మూడు నెలలుగా ఎదురు చూస్తున్నారు. ఆన్‌లైన్‌లో సమస్యలు తలెత్తుతున్నాయని, త్వరలో బిల్లుల చెల్లింపు జరుగుతుందిని అధికారులు చెబుతున్నారు.

రెండు నెలల నుంచి నిరీక్షణ



అనుపోజు వెంకటలక్ష్మి, వీరవిల్లి అగ్రహారం

అధికారులు చెప్పడంతో మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టాం. దశలవారీగా అయిన పనులనుబట్టి బిల్లు వస్తుందని చెప్పారు. డబ్బులు అప్పు తీసుకుని, రెండు నెలల క్రితం పనులు పూర్తి చేశాం. జియో ట్యాగింగ్ కూడా జరిగింది. కానీ ఇంతవరకు ఒక్క విడత బిల్లు కూడా మంజూరు కాలేదు. అధికారులను అడిగితే ఆన్‌లైన్‌లో సమస్యలు ఉన్నాయని చెబుతున్నారు.

ఉగ్గినపాలెంలో బిల్లుల చెల్లింపు అస్తవ్యస్తం

కశింకోట: మండలంలోని ఉగ్గినపాలెం గ్రామాన్ని రెండేళ్ల కిందట ఓడీఎఫ్‌కు ఎంపికచేశారు. 2015-16లో 135 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరుచేశారు. వీటిలో ఇప్పటివరకు 105 మరుగుదొడ్లకు మాత్రమే పేమెంట్లు జరిగాయి. ఇంకా 30 మరుగుదొడ్లకు పేమెంట్లు జరగలేదు. వీటికి సంబంధించి నాలుగు లక్షల రూపాయలు మంజూరు కావల్సి ఉంది. 2016- 17 సంవత్సరానికిగాను 80 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేశారు. వీటిలో 40 మరుగుదొడ్లు నిర్మాణమయ్యాయి. కానీ బిల్లులు అరకొరగానే అందాయి. బిల్లుల చెల్లింపులో జాప్యం కారణంగా 40 మరుగుదొడ్ల నిర్మాణాలు ప్రారంభం కాలేదు. ఓడీఎఫ్ గ్రామంగా ఎంపికచేసిన తర్వాత బిల్లుల చెల్లింపులో జాప్యం ఉండదని అధికారులు చెప్పారని, తీరా నిర్మాణం పూర్తయిన తరువాత పేమెంట్లు చేయకుండా కాలయాపన చేస్తున్నారని లబ్ధిదారులు చెబుతున్నారు.


ఎనిమిది నెలలుగా బిల్లు అందలేదు




వేసారు లక్ష్మణరావు, ఉగ్గినపాలెం

మా గ్రామాన్ని ఓడిఎఫ్‌గా ఎంపికచేశామని అధికారులు చెప్పారు. మరుగుదొడ్డి కట్టుకుంటే వెంటనే పేమెంటు ఇస్తామన్నారు. ఎంతోకొంత కలిసి వస్తుందన్న ఉద్దేశంతో సుమారు 30 వేల రూపాయల వరకు ఖర్చు చేసి మరుగుదొడ్డి నిర్మించుకున్నాను. మరుగుదొడ్డిని వినియోగిస్తే బిల్లు రాదన్న భయంతో వాడకుండా ఉన్నాను. బిల్లు గురించి అధికారులను అడిగితే అడిగితే అదిగో, ఇదిగో అంటున్నారు.









జయప్రకాష్ నారాయణను సత్కరిస్తున్న దృశ్యం



సదస్సుకు హాజరైన ప్రజలు

భూరికార్డులు సంస్కరిస్తే నేరాలు అదుపు

- ప్రజల భాగస్వామ్యంతో రీసర్వే చేయాలి
- లోక్‌సత్తా జాతీయ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ

అనకాపల్లి/గవరపాలెం: భూముల రికార్డులను సంస్కరిస్తే నేరాలు తగ్గుతాయని లోక్‌సత్తా జాతీయ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ అన్నారు. సోమవారం స్థానిక గవరపాలెం గౌరీ గ్రంథాలయం హాలులో భూములు-రికార్డులు-పౌరసేవలు-సమాచార హక్కు చట్టం అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కోర్టుల్లో 60 శాతం కేసులు భూములకు సంబంధించినవేనన్నారు. భూముల రికార్డులను సక్రమంగా స్థిరీకరించాలని సూచించారు. అలాగే దీనికి ముందున్న రికార్డులను ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. దీని వల్ల అభ్యంతరాలు, లోపాలను ప్రజలు ఎత్తిచూపే వీలుంటుందన్నారు. రికార్డులకు సంబంధించి ప్రజాభిప్రాయసేకరణ, గ్రామ సభల్లో అభ్యంతరాలు స్వీకరించి రికార్డులను సరిచేయాలని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతో శాస్త్రీయంగా భూములను రీసర్వే చేయాలని, జీపీఎస్, గ్లోబల్ పొజిషనింగ్ విధానం ద్వారా భూమి హద్దులు నిర్ణయించాలన్నారు. భూరికార్డులను ప్రజలకు అందుబాటులో ఉంచడమే సమాచార హక్కును కల్పించడం అవుతుందన్నారు. రిజిస్ట్రేషన్‌కు ముందు సర్వే చేయించడం వల్ల కొనుగోలుదార్లు, అమ్మకందారులకు కూడా మేలు జరుగుతుందన్నారు. సరైన విస్తీర్ణం, సర్వే నెంబర్లు సబ్ డివిజన్లతో కచ్చితమైన రిజిస్ట్రేషన్ దస్తావేజుల తయారీకి ఉపయోగపడపడుతుందన్నారు. భూసమస్యల కోసం ఏర్పాటైన భూ లోక్ అదాలత్‌ను నిర్వహించాలని, శాస్త్రీయత, సరియైన పరిశీలన లేకుండా తప్పుల తడకలుగా రూపొందించిన నిషేధిత ఆస్తుల జాబితాను సంస్కరించాలన్నారు. 2016 జూలైలో హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను తక్షణం అమలు చేయాలన్నారు. సదస్సు నిర్వహించిన గ్రంథాలయ కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ప్రయివేటు భూములు కొన్ని చోట్ల ప్రభుత్వ అవినీతి అంతానికి పక్కాగా పౌర సేవల చట్టం రావాలన్నారు. ఈ చట్టం ద్వారానే అవినీతి అంతమవుతుందని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సిటిజన్ చార్టులు ప్రవేశపెట్టాలని, సాంకేతికత పెరిగినా అవినీతి మొత్తం అదుపులోకి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీఐ కంటే శక్తివంతమైనది పౌరసేవల చట్టం అని అన్నారు. ముందుగా జయప్రకాష్ నారాయణకు గ్రంథాలయ పాలకవర్గం ఘనంగా స్వాగతం పలికింది. సమావేశం ముగిసిన అనంతరం ఆయనను ఘనంగా సత్కరించింది. మున్సిపల్ మాజీ చైర్మన్ మళ్ల సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గౌరీ గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ, పీఎస్ అజయ్‌కుమార్, మళ్ల సత్యనారాయణ, ఎస్‌ఎఫ్‌ఐ సత్యనారాయణ, లోక్‌సత్తా రాష్ట్ర నాయకుడు భీశెట్టి బాబ్జీ, మారిశెట్టి భాస్కరరావు పాల్గొన్నారు. పలువురు అడిగిన ప్రశ్నలకు జయప్రకాష్‌నారాయణ సమాధానాలు చెప్పారు.

తగ్గిన ఆర్టీసీ చార్జి

- సిటీ బస్సులో కనీస ధర ఐదు రూపాయలే
- రెండు రూపాయలు తగ్గింపు
- మెట్రోల్లో రూ.8 నుంచి రూ.5కి...
- మూడు నెలలపాటు ప్రయోగాత్మకంగా అమలు
- నేటి నుంచే ప్రారంభం
- ఆర్టీసీ ఆర్ఎం సుదేశ్‌కుమార్

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

ఆర్టీసీ సిటీ బస్సుల్లో కనీస టిక్కెట్ ధర రూ.5కి తగ్గింది. నగర పరిధిలోని 180 రూట్లలో తిరిగే 620 ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మంగళవారం నుంచే తగ్గింపు ధరలు అమలులోకి కానున్నాయి. ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సుధేశ్‌కుమార్ మంగళవారం తన ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆదాయం కోణంలో కాకుండా అన్ని వర్గాల ప్రయాణికులను ఆకట్టుకోవడమే లక్ష్యంగా ఆర్టీసీ అనేక ప్రయోగాలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగా ఆటోలను ఆశ్రయిస్తున్న ప్రయాణికులను ఆర్టీసీ బస్సుల వైపు తిప్పుకునేలా సిటీ బస్సుల్లో కనీస ధరలను తగ్గించాలని ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించిందన్నారు. దీని ప్రకారం నగర పరిధిలో తిరిగే అన్ని సిటీసర్వీసుల్లో కనీస టిక్కెట్ ధరను రూ.7 నుంచి రూ.5కి, అలాగే మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కనీస టిక్కెట్ ధరను రూ.8 నుంచి రూ.5కి తగ్గించామన్నారు. ఆగస్టు ఒకటి నుంచి ఈ ధరలు అమల్లోకి వస్తాయన్నారు. పల్లెవెలుగు, మెట్రో సూపర్ లగ్జరీ (ఏసీ) బస్సుల ఛార్జీలు మాత్రం గతంలో మాదిరిగానే యథావిధిగా వుంటాయన్నారు. నగర పరిధిలో 180 రూట్లలో తిరిగే 620 బస్సుల్లో కనీస చార్జీలు తగ్గుతాయన్నారు. ఈ నిర్ణయాన్ని మూడు నెలల పాటు ప్రయోగాత్మకంగా అమలుచేసి తర్వాత లాభనష్టాలను భేరీజు వేసుకుని కొనసాగింపుపై నిర్ణయం తీసుకుంటామన్నారు. అలాగే చిల్లర సమస్య లేకుండా వుండేందుకు సిటీ బస్సుల్లో రూ.11, రూ.12 టిక్కెట్‌లను రూ.10కి రూ.13, రూ.14, రూ.16 టిక్కెట్‌లను రూ.15కి సవరించామన్నారు. దీనివల్ల చిల్లర సమస్య పరిష్కారం కావడంతోపాటు ప్రయాణికులు కూడా ఆర్టీసీ వైపు చూసేందుకు తోడ్పడుతుందని ఆశిస్తున్నామన్నారు. నగర పరిధిలోని 52 డి, 60, 48 రూట్లలో కనీస టిక్కెట్ ధరలను గత డిసెంబర్‌లో తగ్గించామని, ప్రస్తుతం ఆర్టీసీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మిగిలిన రూట్లకు వర్తింపజేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (అర్బన్) సుధాబిందు పాల్గొన్నారు.

కష్టపడితే మంచి ఫలితాలు

తాండవ షుగర్ ఫ్యాక్టరీ ఎండీ వి.ఎస్.నాయుడు

పాయకరావుపేట : కష్టపడి పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని, నాలుగేళ్లలో తాండవ షుగర్స్‌లో కార్మికులు, రైతులు అందజేసిన సహకారంతో అవార్డు అందుకున్నానని ఫ్యాక్టరీ ఎండీ వి.సన్యాసినాయుడు అన్నారు. ఈ ఏడాది జాతీయ ఉత్తమ మేనేజింగ్ డైరెక్టర్‌గా అవార్డు అందుకున్న వి.సన్యాసినాయుడును కార్మిక సంఘం అభినందిస్తూ సోమవారం ఫ్యాక్టరీ ఆవరణలో సభ ఏర్పాట ుచేసింది. ఈ సందర్భంగా ఎండీ వి.సన్యాసినాయుడిని యూనియన్ నాయకులు దేవవరపు నారాయణస్వామి, కర్రి శ్రీనివాస్, రొంగల వెంకటరమణ, కర్రి వెంకటేశ్వరరావు పూలమాలలతో సత్కరించారు. అనంతరం ఎండీ మాట్లాడుతూ గతేడాది రూ.6.5 కోట్లు బకాయి ఉన్నప్పటికీ రైతులకు భరోసా ఇవ్వడం వల్ల ఫ్యాక్టరీకి చెరకు సరఫరా చేశారన్నారు. అదేవిధంగా ఫ్యాక్టరీని సమర్థంగా నడిపించి గతేడాది సుమారు రూ.10 కోట్ల వరకు అప్పులు తీర్చగలిగామన్నారు. ప్రభుత్వ సహాయ సహకారాలు అందజేస్తే ఉప ఉత్పత్తులను పెంచుకుని ఫ్యాక్టరీ మరింత ఆర్థికాభివృద్ధికి కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు శరత్ కుమార్, కె.వి.రమణ, ఆర్మ్‌స్ట్రాంగ్, బి.ప్రసాద్ పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న సన్యాసినాయుడు

కోల్హాపూర్‌లో అవార్డు అందుకున్న ఎండీ

ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న చక్కెర కర్మాగారాల్లో అత్యుత్తమ సేవలు అందించే అధికారులకు భారతీయ షుగర్స్ సంస్థ జాతీయ స్థాయిలో ఇచ్చే అవార్డుల్లో ఈ ఏడాది ఉత్తమ మేనేజింగ్ డైరెక్టర్‌గా తాండవ షుగర్స్ ఎండీ వి.సన్యాసినాయుడు ఎంపికయ్యారు. శనివారం కోల్హాపూర్‌లో జరిగిన 5వ వార్షికోత్సవ సింపోజియంలో నేషనల్ షుగర్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ నదేంద్రమోహన్, భారతీయ షుగర్స్ అధ్యక్షుడు విక్రమ్‌సిన్హా అవార్డును ప్రదానం చేశారు. ఉత్తమ చక్కెర కర్మాగారం అవార్డు సామర్లకోట నవభారత్ షుగర్స్‌కు, ఉత్తమ చీఫ్ ఇంజనీర్ అవార్డు ఖమ్మం మధుకాన్ షుగర్స్‌కు, ఉత్తమ చీఫ్ కెమిస్ట్‌గా రాజాం ఈఐడీ ప్యారీ షుగర్స్‌కు, ఉత్తమ అకౌంటెంట్ అవార్డు జంగారెడ్డి గూడెం ఆంధ్రా షుగర్స్‌కు ప్రదానం చేశారు. నేషనల్ షుగర్ ఇండస్ట్రీకి అనుసంధానంగా నాలుగు దశాబ్దాలుగా సేవలందిస్తున్న భారతీయ షుగర్స్ సంస్థ గత ఐదేళ్లుగా అవార్డులు ప్రదానం చేస్తుందని షుగర్స్ ఎండీ వి.ఎస్.నాయుడు తెలిపారు.

అన్న అమృతహస్తంపై అధికారుల ఆరా

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నర్సీపట్నం టౌన్: అన్న అమృతహస్తం పథకంపై సీడీపీఓ ఎం.శ్రీకళ ఆరా తీశారు. 'అమృతహస్తంపై పెదవి విరుపు' అనే శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో సోమవారం ప్రచురితమైన కథనానికి ఐసీడీఎస్ అధికారులు స్పందించారు. పట్టణంలోని కొత్తవీధి -1, 2 కేంద్రాలతోపాటు శివపురం, రామారావుపేట, ఆలేటిజమ్మయ్యవీధి కేంద్రాలతోపాటు గబ్బాడలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న భోజనాలను పరిశీలించారు. గర్భిణులు, బాలింతలు కేంద్రాల్లోనే భోజనం చేసేలా అంగన్‌వాడీ కార్యకర్తలు చూడాలన్నారు. అలాగే ఇందిరమ్మ అమృతహస్తం పేరిట ఉన్న బ్యానర్‌ను చూసి అన్న అమృతహస్తం బ్యానర్‌గా మార్పుచేయాలని సూచించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న గుడ్లను తూనిక వేసి పరిశీలించారు. ప్రతి గుడ్డు నిర్ధిష్ట బరువు లేకపోతే వెంటనే తమకు తెలియజేయాలని ఆదేశించారు. అమృతహస్తం పథకంపై మరింత ప్రచారం నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ జి.వి.రమణి, సెక్టార్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, సిబ్బంది ప్రసాద్ పాల్గొన్నారు.

సుందరయ్యపేట వీఆర్వో, వీఆర్ఏలకు మెమోలు

అనకాపల్లి: మండలంలోని సుందరయ్యపేట వీఆర్వో, వీఆర్ఏలకు తహసీల్దార్ సత్యనారాయణ సోమవారం మెమోలు జారీ చేశారు. 'ప్రభుత్వ భూమికి పక్కా స్కెచ్' అనే శీర్షికతో ఆదివారం ప్రచురించిన 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైనట్లు గుర్తించి వీఆర్వో, వీఆర్ఏల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారికి మెమోలు జారీ చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. దీంతో ఆదేశాల మేరకు వీఆర్వో సూరిబాబు, వీఆర్ఏలు అయితా అప్పారావు, కట్టా నాయుడులకు మెమోలు జారీ చేశారు. ఆక్రమణలు తొలగించాలని, లేకుంటే మరింత కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆక్రమణలు తొలగించకపోతే కలెక్టర్‌కు వివరణ ఇవ్వాలని మెమోలో పేర్కొన్నారు.

జి.మాడుగుల పీహెచ్‌సీలో వైద్యులున్నా అందని సేవలు

మండిపడిన రోగులు

జి.మాడుగుల: స్థానిక పీహెచ్‌సీలో వైద్యులున్నప్పటికీ సోమవారం వైద్యసేవలు అందకపోవడంతో రోగులు మండిపడ్డారు. వివిధ గ్రామాల నుంచి రోగులు వైద్యసేవల నిమిత్తం స్థానిక పీహెచ్‌సీకి వచ్చారు. పీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్లు ఉన్నారు. ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ ఓపీ నిర్వహించలేదు. సిబ్బందితో సమావేశం నిర్వహిస్తున్నామని చెప్పి ఓపీ నిర్వహించకపోవడంతో రోగులు తీవ్ర అవస్థలు పడ్డారు. కొందరు అసహనానికి గురయ్యారు. వైద్యుల తీరుపై మండిపడ్డారు. మండలంలోని సొలభం గ్రామానికి చెందిన ఎస్.రాజేంద్రప్రసాద్ మలేరియా జ్వరంతో బాధపడుతూ ఉదయం 11 గంటలకు ఆస్పత్రికి చేరుకున్నాడు. మధ్యాహ్నం 3 గంటల వరకు నిరీక్షించినా వైద్యం అందించలేదని వాపోయాడు. కనీసం వైద్య సిబ్బంది పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. వంతాల పంచాయతీకి చెందిన పలాసి బాలంనాయుడుకు కందిరీగలు కుట్టడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఆస్పత్రికి వచ్చిన వైద్యసేవలు అందలేదని వాపోయారు.



వైద్య సేవల కోసం పీహెచ్‌సీకి వచ్చిన రోగులు

శివారు ఆయకట్టుపై చిన్నచూపు


లింగాపురం వద్ద కొట్టుకుపోయిన తూములు

సిమెంట్ లైనింగ్‌కు నోచుకోని 'తాండవ' కాలువలు

తాండవ రిజర్వాయర్ ఎడమ కాలువ చివరి ఆయకట్టు భూములకు సాగు నీరు అందడంలేదు. కాలువలకు సిమెంట్ లైనింగ్ చేయకపోవడం, పూడిక నిండిపోవడం, తుప్పలు పెరిగిపోవడంతో రూపురేఖలు కోల్పోయాయి. ఖరీఫ్‌లో శివారు కాలువలకు నీరు ఎప్పుడు వస్తుందో తెలియదు. వరి నారు సిద్ధంమైనా... దమ్ము చేయడానికి నీరుండదు. నీరు వచ్చేసరికి నారు ముదిరిపోతుంది. నారు కొనుక్కొచ్చి నాట్లు వేస్తే, తరువాత నీరు సరిగా అందక పైరు ఎదగదు. పాతికేళ్లుగా కోటవురట్ల మండంలోని తాండవ ఆయకట్టు చివరి భూముల పరిస్థితి. మొత్తం ఐదు వేల ఎకరాల ఆయకట్టు పరిస్థితి తాండవాదీనంగా మారింది. దీనిలో సుమారు రెండున్నర వేల ఎకరాలకు చుక్కనీరు అందని పరిస్థితి.

- పూడిక, తుప్పలతో అధ్వానం
- పారని సాగు నీరు
- పంటలు పండక బీడువారుతున్న భూములు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

కోటవురట్ల:

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ఆరంభంలో వర్షాలు బాగానే కురిశాయి. జూన్ నెలలో కోటవురట్ల మండల సాధారణ వర్షపాతం 123.4 మిల్లీమీటర్లుకాగా, ఈ ఏడాది 330 మిల్లీమీటర్లు కురిసింది. పరిస్థితులు ఆశా జనకంగా వుంటాయని భావించిన రైతులు వరి ఆకుమడులు పోశారు. కానీ కొద్ది రోజుల నుంచి వర్షాలు సరిగా పడకపోవడంతో వరి నారు ఎదుగుదల లోపించింది. తాండవ జలాశయం నుంచి ఎప్పుడు నీరు విడుదల చేస్తారో తెలియదు. ఒకవేళ నీరు విడుదల చేసినా.... తమ భూములకు ఇప్పట్లో అందడం కష్టమేనని మండలంలోని తాండవ ఆయకట్టు రైతాంగం వాపోతున్నది.

తాండవ జలాశయం ఎడమ కాలువ కింద కోటవుటర్ల మండలంలో సుమారు ఐదు వేల ఎకరాల ఆయకట్టు వుంది. దీనిలో సగం ఆయకట్టు వరకు నీరు వచ్చే కాలువలకు సిమెంట్ లైనింగ్ పనులు చేశారు. దీంతో పాములవాక, నీలిగుంట, బోడపాలెం, బీంరెడ్డిపాలెం, బీకేపల్లి గ్రామాల పరిధిలోని సుమారు 2,600 ఎకరాలకు నీరు అందుతున్నది. లింగాపురం, కోటవురట్ల, కైలాసపట్నం రాట్నాపాలెం గ్రామాలకు భూములకు నీరందించే కాలువలకు కాలువలకు సిమెంట్ లైనింగ్ చేయకపోవడంతో పాటు నిర్వహణను గాలికొదిలేయడంతో 2,400 ఎకరాలకు నీరందక బీడుగా మారిపోయాయి. పీకేపల్లి శివారు రామన్నపాలెం వద్ద కాలువ పైపులైన్‌లో మట్టి, రాళ్లు పేరుకుపోయి నీరు పారడంలేదు. తాండవ శివారు భూములకు కూడా సకాలంలో సాగునీరు అందిస్తామని తాండవ ప్రాజెక్టు ఛైర్మన్ ఇచ్చిన హామీ ఇంతవరకు కార్యరూపం దాల్చలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లింగాపురం నుంచి కైలాసపట్నం వరకు కాలువలకు సిమెంట్ లైనింగ్ పనులు చేయాలని వారు కోతున్నారు.


పిచ్చిమొక్కలతో నిండిన పంట కాలువ


లింగాపురం వద్ద అర్ధంతరంగా ఆగిన కాలువ లైనింగ్ పనులు

పిల్లకాలువకు లైనింగ్ పనులు చేయాలి



సన్యాసిరాజుపాలెం మీదుగా వెళుతున్న తాండవ ప్రధాన కాలువకు, సుంకపూర్, తంగేడు గ్రామాల పరిధిలోని పిల్ల కాలువలకు సిమెంట్ లైనింగ్ పనులు చేయాలి. మా భూములకు సాగునీరు అందేలా ప్రభుత్వ చర్యలు తీసుకోవాలి. దీనికి ప్రజాప్రతినిధులు చొరవ చూపాలి.

- కోరుప్రోలు సత్తిబాబు, రైతు, లింగాపురం

కాలువ గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు



తాండవ ఎడమ కాలువకు అనుబంధంగా వున్న లింగాపురం ఛానెల్ నుంచి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు. కాలువకు సిమెంట్ లైనింగ్ పనులు చేయలేదు. పూడిక, పిచ్చి మొక్కలు పెరిగి పోయాయి. దీంతో వర్షాలపై ఆధార పడి పంటలు సాగు చేసుకుంటున్నాం. వర్షాలు మొహం చాటేస్తే పంట పండనట్టే. కాలువకు లైనింగ్ పనులు చేయించాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించు కోవడం లేదు.

- ఓబులరెడ్డి సతీష్, రైతు, తంగేడు


సాగునీరు లేక బీడుగా మారిన భూములు

ఎంఆర్ వ్యాక్సినేషన్‌కు ఏర్పాట్లు పూర్తి

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఆర్.రమేష్



విశాఖపట్నం(ఆంధ్రజ్యోతి): మీజిల్స్, రూబెల్లా వ్యాక్సినేషన్‌కు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఆర్.రమేష్ తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు ఒకటో తేదీ నుంచి సెప్టెంబర్ ఎనిమిదో తేదీ వరకు ఐదు వారాలపాటు ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. మొదటి రెండు వారాలు స్కూల్స్‌లోనే ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్నామన్నారు. ప్రతి 200 మంది విద్యార్థులకు ఒక ఏఎన్ఎంను నియమించామన్నారు. జిల్లాలో 10,75,577 మంది బాలలకు వ్యాక్సిన్‌ను అందించనున్నామన్నారు. ఈ వ్యాక్సిన్‌ను ఏఎన్ఎంలు మాత్రమే అత్యంత సురక్షితమైన పద్ధతిలో చిన్నారులకు ఇస్తారన్నారు. ఇప్పటికే తల్లిదండ్రులకు, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలకు కూడా అవగాహన కలిగించామని ఆయన వివరించారు. నగరంలో 150 మందితో 18 మాక్ సెంటర్లలో ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. సీతమ్మధారలోని నెహ్రూ మున్సిపల్ హైస్కూల్‌లో నిర్వహించే కార్యక్రమానికి మంత్రి గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, కలెక్టర్ తదితరులు హాజరై చిన్నారులకు వ్యాక్సిన్ వేయనున్నారన్నారు. ఏజెన్సీ ఏరియాల్లోని చిన్నారులకు కూడా వ్యాక్సిన్ అందించేందుకు కూడా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. తల్లిదండ్రులంతా పిల్లలకు త ప్పకుండా వ్యాక్సిన్ వేయించేలా చూడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఎంఆర్ వ్యాక్సిన్‌ను పిల్లలకు అందించడం వల్ల పలురకాల వ్యాధుల నుంచి కాపాడవచ్చన్నారు. ఇప్పటికే చిన్నారులకు వివిధ రకాల టీకాలు వేసినప్పటికీ ఎంఆర్ వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా వేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ డి.హేమలత, డాక్టర్ దేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అమృతతుల్యం

- వ్యాధినిరోధక శక్తిని కోల్పోతున్న పిల్లలు
- ఎదుగుదల లోపాలతోనూ ఇబ్బందులు
- వైద్యులు సూచిస్తున్నా పట్టని వైనం
- అవగాహనతోనే సమస్యకు పరిష్కారం

తల్లిపాలతో ప్రయోజనాలు ఎన్నో

- అర్ధ సంవత్సరం పాటు తప్పనిసరి
- అపోహలు, అనుమానంతో దూరం చేస్తున్న తల్లులు

అమ్మతనం ఓ సంతోష సమయం... పుట్టిన బిడ్డ కేర్‌మనగానే తల్లి హృదయం ఉప్పొంగి పోతుంది... బిడ్డ బోసినవ్వు చూసి మురిసిపోతుంది... మమకారం అమ్మ సొంతం... అన్నీ బాగున్నా బిడ్డకు 'అమృతం' వంటి ముర్రుపాలు అందించడం లోనే కొందరు తల్లులు తప్పుచేస్తున్నారు. మురిపెంతో కొందరు, అపోహలతో మరికొందరు, గ్లామర్ దెబ్బతింటుందని ఇంకొందరు... రకరకాల కారణాలతో బిడ్డకు తల్లిపాలను దూరం చేస్తున్నారు. చేజేతులా బిడ్డ ఆరోగ్యానికి చెక్ పెడుతున్నారు. ఆహారం రూపంలో అమ్మ అందించే ఈ అమృతాన్ని ప్రతి బిడ్డకూ అందించడం తప్పనిసరని అంటున్నారు నిపుణులు.

ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం

పోషకాహారం ఎదుగుదలకు కీలకం. పుట్టినప్పటి నుంచి ప్రతి ఒక్కరికీ పోషకాహారం తప్పనిసరి. పెద్దవారయ్యాక ఆహారం రూపంలో తీసుకోవచ్చు. మరి అప్పుడే పుట్టిన బిడ్డ పరిస్థితి ఏమిటి? ఈ వయసులో తల్లిపాలే పిల్లలకు అమృత తుల్యం. బిడ్డ ఆరోగ్యంతోపాటు, శారీరక ఎదుగుదలకు ఇవి ఎంతగానో దోహదపడతాయి. ఈ విషయం తెలిసినా చాలామంది ముర్రుపాలు ఇచ్చేందుకు ఇష్టపడడం లేదు. పట్టణాలు, నగరాల్లో మహిళలు అందం దెబ్బతింటుందన్న అపోహతో అయితే, గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లోని ఎంతో మంది తల్లులు అపనమ్మకం, ఇతర కారణాల వల్ల బిడ్డకు తల్లిపాలు అందించడం లేదు. తల్లిపాలను ప్రతి బిడ్డకు అందించాలన్న లక్ష్యంతోనే గత కొన్నేళ్లుగా 'బ్రెస్ట్ ఫీడింగ్ ప్రమోషన్ నెట్ వర్క్ ఆఫ్ ఇండియా' ఏటా ఓ థీమ్‌తో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తోంది. ఈ ఏడాది తల్లిపాలను పిల్లలకు అందించేందుకు కలిసి ముందుకు తీసుకువెళ్లడం' అన్న థీమ్‌తో వారోత్సవాలను సమగ్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ నిర్వహిస్తోంది. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నిపుణులతో మాట్లాడి 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది.

ఆరు నెలలు ముఖ్యం


బిడ్డ పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలను మాత్రమే అందించాలి. తర్వాత అనుబంధ ఆహారాన్ని బిడ్డకు ఇవ్వడం ద్వారా వారిని ఆరోగ్యంగా ఉంచేందుకు అవకాశం ఉంది. అనుబంధ ఆహారంలో పప్పులను ఉడికించి ముద్దలా చేసి అందించాలి. నవజాత శిశువుకు బలవర్ధకమైన ఆహారం తల్లిపాలేనని నిపుణులు కూడా చెబుతున్నారు. బిడ్డ ఎదుగుదలకు కావాల్సిన ప్రొటీన్లు, పోషకాలు, మాంసకృత్తులు, పిండి పదార్థాలన్నీ సమతుల్యంగా తల్లిపాలలో దొరుకుతాయి. కాబట్టి తప్పని సరిగా ఆరు నెలల వరకు తల్లిపాలనే బిడ్డకు పట్టాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ప్రచారం చేస్తోంది.

పోషకాలు మెండుగా..

తల్లిపాలను తీసుకోవడం వల్ల బిడ్డకు పోషకాలను మెండుగా అందించే అవకాశముంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ప్రధానంగా తల్లిపాలలో 100 మి.లీ పాలలో 1.5 గ్రాముల ప్రోటీన్లు, 650 మి.లీ పాలలో 300 మైక్రో గ్రాముల ఏ విటమిన్, 650 మి.లీ పాలలో 0.25 నుంచి 0.3 మైక్రో గ్రాముల బి విటమిన్, 700 మి.లీ పాలలో 3 మిల్లీ గ్రాముల ఐరన్ ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

అపోహలు అవసరం లేదు

ప్రసవం తర్వాత శిశువుకు ముర్రుపాలు అందించేందుకు రకరకాల అపోహల వల్ల వెనుకాడుతుంటారు. వాటిలో పుట్టిన వెంటనే పాలు జిగటగా ఉంటాయి కాబట్టి బిడ్డ గొంతులోకి దిగవన్న భావనతో కొందరు తల్లులు ఇవ్వరు. మొదటిసారి తల్లి స్థనాల నుంచి పాలను గట్టిగా పీల్చాల్సి ఉంటుందని, దీనివల్ల బిడ్డ తాగలేడేమోనని అనుమానం, తల్లికి శస్త్రచికిత్స జరిగి ఉంటే ఆ మత్తులో పాలు పట్టకూడదన్న ఆలోచనతో చాలా మంది ముర్రుపాలు ఇవ్వకుండా దూరంగా ఉంచుతున్నట్లు సమాచారం.

బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

తల్లిపాలను బిడ్డకు అందించడం వల్ల సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించినట్టవుతుంది. కొన్ని అపోహలు, ఇతర కారణాలతో కొంతమంది బిడ్డకు పాలిచ్చేందుకు దూరంగా ఉంటున్నారు. దీనివల్ల పిల్లలకు అవసరమైన పోషకాలను, వ్యాధి నిరోధక శక్తిని అందించే సామర్థ్యం దూరం చేసినట్టే. బిడ్డ పుట్టినప్పటి నుంచి కనీసం ఆరు నెలలపాటు తల్లిపాలను అందించడం వల్ల వారు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేందుకు దోహదం చేసినట్టవుతుంది. ప్రజల్లో అవగాహన కలిగించేందుకు వారం రోజులపాటు పలు కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నాం.

- జి.చిన్మయిదేవి, ఐసీడీఎస్ పీడీ

మొదటి రెండు రోజులు కీలకం

బిడ్డ పుట్టిన మొదటి రెండు రోజులు ఎంతో కీలకమని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ రెండు రోజుల్లో వచ్చే పాలలో కొలస్ట్రామ్ ఉంటుంది. ఇందులో రోగ నిరోధక శక్తిని పెంచే అంశాలు ఉంటాయి. బిడ్డ పలు రకాల వ్యాధుల బారిన పడకుండా ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. చాలా మందికి ఈ సమయంలో బిడ్డకు పాలను అందించడం వల్ల కలిగే ఉపయోగాలు తెలియక దూరంగా ఉంటున్నారు. బిడ్డ పుట్టిన కొద్దిసేపటికే తల్లి ఎదపై పడుకోబెట్టి చనుమొన అందించి ముర్రుపాలు తాగేలా చూడాలి. కానీ చాలామంది పలు అపోహలతో ఈ పని చేయడం లేదు.





ఆరు నెలలు సెలవు

తల్లి ఉద్యోగస్తురాలైతే బిడ్డకు తల్లిపాలను అందించడం ఇబ్బంది అవుతుందన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రసూతి చట్టాన్ని తీసుకువచ్చింది. ప్రత్యేక సెలవులను మంజూరు చేస్తోంది. 1961 చట్టం సవరణలో భాగంగా 2008లో మహిళా ఉద్యోగులకు ఆరు నెలలు ప్రసూతి సెలవులు ఇవ్వాలని చట్టం చెబుతోంది. అదే విధంగా నలుగురు కన్నా ఎక్కువ మంది మహిళలు పని చేసే ఆఫీసుల్లో తప్పనిసరిగా క్రష్ (శిశు సంరక్షణ కేంద్రాలు)లు ఏర్పాటు చేసి బిడ్డకు పాలిచ్చేందుకు అనువైన వాతావరణాన్ని కల్పించాలి. ప్రతీ గంటన్నర సమయంలో బాలింత బిడ్డకు పాలిచ్చేందుకు రెండుసార్లు విరామం తీసుకోవచ్చు. మొత్తమ్మీద బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలనే అన్ని చట్టాలు చెబుతున్నాయి. ఇవేవీ అమలవుతున్న దాఖలాలు కనిపించడం లేదు. తల్లిలేని సమయాల్లో కూడా బిడ్డకు తల్లిపాలను ఇచ్చేందుకు అవకాశం ఉంది. బ్రెస్ట్ మిల్క్ పంప్స్‌తోగాని, స్వయంగా స్తన్యం నుంచి పాలుతీసి రిఫ్రిజిరేటర్‌లో భద్రపర్చవచ్చు. ఇవి 24 గంటల వరకు నిల్వ ఉంటాయి. బిడ్డ దగ్గర తల్లి లేని సమయంలో ఈ పాలను తాగించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఆరు నెలలలోపు శిశువుకు తప్పనిసరిగా రోజుకు కనీసం ఎనిమిది సార్లు తల్లిపాలు ఇవ్వాలి.

తల్లిపాలతో ప్రయోజనాలెన్నో...

- పోతపాలు తాగే వారితో పోలిస్తే తల్లిపాలు తాగిన పిల్లల్లో ఊబకాయం, గుండె జబ్బులు, అధిక రక్తపోటు, డయాబెటీస్ వంటి వ్యాధులు తక్కువని ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిశోధనల్లో తేలింది.
- తల్లిపాలు తాగిన పిల్లల్లో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంది. ఎదుగుదల సక్రమంగా ఉంటుంది. ఎముకల పుష్టి బాగుంటుంది.
- వీరిలో కొన్ని రకాల క్యాన్సర్లు వచ్చే శాతం తక్కువని పరిశోధనల్లో తేలింది. కొన్ని రకాల మానసిక రుగ్మతలు దూరమవుతాయని వైద్యులు చెబుతున్నారు.
- తల్లిపాలు తాగడం వల్ల బిడ్డకే కాకుండా తల్లి ఆరోగ్యానికి కూడా మంచిది.
- కాన్పు తరువాత వచ్చే కొన్ని రకాల మానసిక వ్యాధులు తల్లి దరిచేరవు.
- బిడ్డకు పాలిచ్చే స్త్రీలలో రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ ముప్పు తక్కువగా ఉంటుంది.
- డబ్బాపాలు ఇన్‌ఫెక్షన్లతోపాటు డయేరియా వంటి జబ్బులకు గురిచేస్తాయి.
- బిడ్డకు పాలిచ్చే తల్లులు రోజుకు 400 క్యాలరీలు అదనంగా ఆహారం తీసుకోవాలి. అవి కూడా పండ్లు, పాలు వంటి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.



అంకెల్లో ఇదీ సారాంశం

- దేశంలో ఏటా సుమారు 12 లక్షల మంది పిల్లలు తల్లిపాలు అందకపోవడం వల్ల నెలలోపే మరణిస్తున్నారు.
- పోషకాహార లోపంతో ఏటా 23 లక్షల మంది మృతి చెందుతున్నారు.
- ప్రపంచ వ్యాప్తంగా సంభవిస్తున్న శిశు మరణాల్లో 30 శాతం భారత్‌లోనే జరుగుతున్నాయి.
- ఐదేళ్లలోపు పిల్లల్లో కనీసం 50 శాతం మంది ఉండాల్సిన దాని కంటే తక్కువ బరువు ఉంటున్నారు.





పోషకాహారం అవసరం

ప్రసవం తర్వాత బాలింతలు తీసుకునే ఆహారం కూడా పోషకాలు కలిగి ఉండాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. తల్లి పోషకాహారం తీసుకుంటే బిడ్డకు కూడా పోషకాలతో కూడిన పాలను అందించేందుకు అవకాశం ఉంటుంది. ప్రతి రోజూ 600 గ్రాముల అన్నం, 200 గ్రాముల పప్పు, 150 గ్రాముల కూరలు, ఉడకబెట్టిన గుడ్డు, ఓ పండు, 100 మిల్లీలీటర్ల పాలు తీసుకోవాలి. అదేవిధంగా ప్రతిరోజూ ఆహారంలో పప్పు, ఆకుకూరలు, పీచు పదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

వారోత్సవాల్లో ఇవీ కార్యక్రమాలు

- జిల్లాలో మొత్తం 4,951 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్రాల పరిధిలో వారోత్సవాల్లో భాగంగా రోజుకో కార్యక్రమం నిర్వహించనున్నారు.
- ఆగస్టు ఒకటి నుంచి ఏడో తేదీ వరకు తల్లిపాలను అందించడం వల్ల కలిగే ఉపయోగాలను వివరిస్తారు.
- మొదటిరోజు సీడీపీఓలకు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లకు జిల్లా స్థాయిలో ఓరియంటేషన్ కార్యక్రమాన్ని పీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు.
- రెండో రోజు అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాలను అందించడం వల్ల కలిగే ఉపయోగాలను వివరించనున్నారు. ఇందులో భాగంగా ర్యాలీలు, వర్క్‌షాప్‌లు నిర్వహించనున్నారు.
- మూడో రోజు బ్లాక్ స్థాయిలో ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు నిర్వహించనున్నారు. ఇందులో అంగన్‌వాడీ, ఆశావర్కర్‌లను భాగస్వాములను చేయనున్నారు.
- నాలుగోరోజు సెక్టార్ లెవెల్‌లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. సూపర్‌వైజర్లు, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు పాలిచ్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించనున్నారు.
- ఐదో రోజు తల్లిపాల విలువను తెలియజేయడంతోపాటు పనిచేసే ప్రాంతాల్లో బిడ్డకు పాలను ఎలా ఇవ్వాలి, ప్రభుత్వపరంగా పాలిచ్చే తల్లులకు ఉన్న చట్టపరమైన అవకాశాలను వివరించనున్నారు. దీన్ని జిల్లా, బ్లాక్, మేజర్ పంచాయతీ స్థాయిలో చేయనున్నారు.
- ఆరో రోజు ఇంటింటికీ వెళ్లి ఆరు నెలల వయసు వచ్చేంత వరకు బిడ్డకు తల్లిపాలను ఇవ్వడం వల్ల కలిగే ఉపయోగాలను ఐసీడీఎస్ సీడీపీఓలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు వివరించనున్నారు.
- ఏడో రోజున తల్లిపాలను బిడ్డకు ఇవ్వక పోవడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలను తెలియజేసి ఆరోగ్యపరమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నారు.

పుట్టిన వెంటనే అందించాలి



ప్రసవం జరిగిన రెండు గంటల్లోగా తల్లిపాలను బిడ్డకు అందించాలి. ఆరు నెలలపాటు తల్లిపాలు బిడ్డకు అందిస్తూ ఉండాలి. దీనివల్ల బిడ్డకు కావాల్సిన పోషకాలను అందించడంతోపాటు వ్యాధి నిరోధక శక్తిని కూడా పెంచేందుకు అవకాశం ఉంటుంది. చాలా మంది అవగాహన లోపంతో ప్రసవం తర్వాత తల్లిపాలను దూరం చేస్తున్నారు. దీనివల్ల బిడ్డ ఎదుగుదలపైన, ఆరోగ్యంపైన ప్రభావం చూపే అవకాశం ఉంది. తల్లిపాలను తీసుకున్న బిడ్డకు, సాధారణ బిడ్డకు ఆరోగ్యపరంగా, బరువుపరంగా తేడా స్పష్టంగా కనిపిస్తుంది.

- డాక్టర్ డి.హేమలత, ఘోష ఆసుపత్రి సూపరింటెండెంట్

భారతి ఆచూకీ తెలిపితే రూ.25 వేల పారితోషికం



భారతి అదృశ్యంపై గోడపత్రికలను వేయించిన పోలీసులు

బుచ్చెయ్యపేట: వడ్డాది ఎస్సీకాలనీకి చెందిన కోరుకొండ భారతి ఆచూకి తెలిపితే రూ.25 వేల పారితోషికాన్ని బుచ్చెయ్యపేట పోలీసులు ప్రకటించారు. ఈమేరకు ఎస్ఐ బి.కృష్ణారావు గోడపత్రికలను వివిధ గ్రామాల్లో అంటింపజేశారు. గత నెల 21వ తేదీన ఇంటి నుంచి కనిపించకుండా పోయిన భారతి ఆచూకి 40 రోజులు అయినా తెలియకపోవడంతో పారితోషకాన్ని ప్రకటించామని ఎస్ఐ కృష్ణారావు తెలిపారు. ఈ గోడ పత్రికలను విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి, తదితర జిల్లాల్లో గల రైల్వే, బస్ స్టేషన్లల్లో, ముఖ్యమైన కూడలిల్లో అంటించామన్నారు. భారతి ఆచూకి తెలిసినవారు 9440796077, 944004211 నంబర్లకు తెలియజేయాలని ఎస్ఐ కృష్ణారావు తెలిపారు.

రేవుపోలవరం తీరంలో యువకుడి గల్లంతు

ఎస్.రాయవరం(నక్కపల్లి): మండలంలోని రేవుపోలవరం సముద్రతీరంలో సోమవారం మధ్యాహ్నం యువకుడు గల్లంతైనట్టు ఎస్.రాయవరం పోలీసులు చెప్పారు. మండలంలోని కొత్తపోలవరం గ్రామానికి చెందిన సురేష్ (26) అనే యువకుడు సోమవారం స్నేహితులతో కలిసి రేవుపోలవరం తీరంలోకి స్నానం చేయడానికి వెళ్లినట్టు తెలిసింది. కెరటాల ఉధృతికి ఈ యువకుడు గల్లంతైనట్టు స్థానికులు చెబుతున్నారు. గాలింపు చర్యలు చేపట్టారు. ఫిర్యాదు మేరకు ఎస్.రాయవరం పోలీసులు కేసు నమోదు చేశారు.

దొంగ స్వామీజీ అరెస్ట్



అరెస్ట్ చేసిన దొంగ స్వామీజీతో ఎస్ఐ రాము

కె.కోటపాడు: మండలంలోని కె.సంతపాలెం శివారు చంద్రయ్యపేటకి చెందిన దొంగస్వామీని సోమవారం అరెస్ట్ చేశామని కె.కోటపాడు ఎస్ఐ డి.రాము తెలిపారు. గ్రామానికి చెందిన గుడిసెల వెంకటశ్రీరామ్ గ్రామాల్లో తిరుగుతూ ఇళ్లలో దోషాలను నివారిస్తామని, పూజలు చేస్తామని ప్రజల నుంచి దోచేస్తున్నాడని తెలిపారు. విశాఖపట్నంకి చెందిన విజయలక్ష్మి వద్ద ఇంట్లో దోషాన్ని పోగొట్టేందుకు పూజలు చేస్తానని రూ.70వేలు తీసుకుని పరారయ్యాడని తెలిపారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామని ఎస్ఐ తెలిపారు.

సీఐ కాంతారావుకు వారెంట్ జారీ

అనకాపల్లి టౌన్: విశాఖలో సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న కాంతారావుకు రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జేవీవీ సత్యనారాయణమూర్తి సోమవారం నాన్‌బెయిల్‌బుల్ వారెంట్ జారీ చేశారు. కోర్టుకు హాజరు కానందుకుగాను ఆయనకు వారెంట్ జారీ చేసినట్టు తెలిసింది. 2004లో బవులవాడ పంచాయతీ దర్జీనగర్‌కు చెందిన శరగడం గీతారాణి తన భర్త వెంకటజగన్నాథరావుపై వేధింపుల కేసు పెట్టగా అప్పటి ఎస్ఐ అయిన కాంతారావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేశారు. ప్రస్తుతం ఈ కేసు కోర్టులో నడుస్తుండగా ఆయన సాక్ష్యం చెప్పేందుకు హాజరు కాకపోవడంతో వారెంట్ జారీ చేసినట్టు తెలిసింది. ఈనెల మూడో తేదీ లోగా కోర్టుకు హాజరుకావాల్సి ఉంది.

చెట్టుపల్లి వద్ద స్కూల్ వ్యాన్ బోల్తా

20 మంది విద్యార్థులకు గాయాలు.. ఇద్దరికి తీవ్ర గాయాలు.. విశాఖ తరలింపు



గాయపడిన విద్యార్థులు



గాయపడిన డ్రైవర్



విద్యార్థులను పరామర్శిస్తున్న సీఐ రేవతమ్మ

నర్సీపట్నం రూరల్: మండలంలోని చెట్టుపల్లి సమీపంలోని చెరువు వద్ద పాఠశాల విద్యార్థులను తీసుకువెళుతున్న టాటా మేజిక్ బోల్తా పడింది. ఈ సంఘటనలో 20 మంది విద్యార్థులు గాయపడ్డారు. వీరిలో ఇద్దరు చిన్నారులు తీవ్రగాయాల కావడంతో వారిని విశాఖపట్నం తరలించారు. వ్యాన్ డ్రైవర్‌తోపాటు మిగిలిన విద్యార్థులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. వివరాల్లోకి వెళితే.. నర్సీపట్నంలోని ఒక ప్రైవేటు పాఠశాలలో నిండుగొండ, కొండపాలెం, రోలుగుంట, చెట్టుపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు చదువుతున్నారు. వీరు పాఠశాలకు ప్రతీరోజూ వ్యాన్‌లో రాకపోకలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం పాఠశాల విడిచిపెట్టిన తర్వాత ఆయా గ్రామాల విద్యార్థులు టాటా మేజిక్‌లో ఇంటికి తిరిగి వెళుతుండగా ఎదురుగా వస్తున్న వేరొక ఆటోను తప్పించబోయి సడన్‌బ్రేక్ వేయడంతో బోల్తా పడింది. వెంటనే స్థానికులు ఆటోలోని విద్యార్థులను బయటకు తీసి సపర్యలు చేశారు. ఈ ప్రమాదంలో రోలుగుంట, కొండపాలెం గ్రామాలకు చెందిన అన్నాచెల్లెళ్లు కర్రి మోహనదుర్గాప్రసాద్ (8), మీనా మాధురి (5), తీవ్రంగా గాయపడ్డారు. ఆటోడ్రైవర్ గదీల గోవింద్, మిగిలిన విద్యార్థులంతా స్వల్పగాయాలతో బయటపడ్డారు. గాయపడిన వారందరిని 108 వాహనంలో నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు. కాగా తీవ్రంగా గాయపడిన కర్రి మోహన్‌దుర్గాప్రసాద్, మీనా మాధురిలను ప్రైవేటు ఆస్పత్రిలో వైద్య సేవలు అందించిన అనంతరం విశాఖకు తరలించారు. ఆటోడ్రైవర్ గదీల గోవింద్‌ను ఏరియా ఆస్పత్రిలో చికిత్స అందించారు. సమాచారం అందుకున్న నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ, ఎస్ఐ టి.శ్రీనులు ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లి గాయపడిన విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. గాయపడిన కొండపాలెంకు చెందిన విద్యార్థులను సర్పంచ్ బంటు సూర్యనన్యాసిదేముళ్లు, టీడీపీ నాయకుడు బంటు చిరంజీవి పరామర్శించారు.

మంత్రి గంటా ఇల్లు ముట్టడి



మంత్రి ఇంటిముందు బైఠాయించిన విద్యార్థులు

విశాఖపట్నం, జూలై 31: తమ సమస్యలను పరిష్కరించాలంటూ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు అఖిల భారతీయ విద్యార్థిపరిషత్ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు ఇంటిని ముట్టడించారు. పేద విద్యార్థులు చదువుకునే సంక్షేమ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు మచ్చుకైనా కనిపించడం లేదని, నాణ్యత లేని భోజనం తినలేక తీవ్రఇబ్బందులకు గురవుతున్నామని విద్యార్థులు వాపోయారు. నాసిరకం వంటకాలను తినడం వల్ల పలువురు విద్యార్థులు పోషకాహార లోపంతో వ్యాధుల బారిన పడుతున్నా వైద్య పరీక్షలు చేపట్టడం లేదన్నారు. అన్ని సంక్షేమ హాస్టళ్లలో మెస్ చార్జీలను పెంచాలని, సంక్షేమహాస్టళ్ల మూసివేత నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వసతిగృహాలలో వండేందుకు సన్నబియ్యం సరఫరా చేయాలని, హాస్టళ్లకు సొంత భవనాలను నిర్మించడంతో పాటు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయాలని కోరారు.

1,620 కిలోల గంజాయి పట్టివేత: ఐదుగురి అరెస్ట్



పట్టుబడిన గంజాయి నిందితులతో పోలీసులు

నర్సీపట్నం రూరల్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలోని అయ్యన్నకాలనీ వద్ద 1,620 కిలోల గంజాయినిని పట్టుకొని ఐదుగురుని అరెస్టు చేసినట్టు స్థానిక టౌన్ సీఐ ఎస్.సింహాద్రినాయుడు అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీఐ మాట్లాడుతూ, తమకు అందిన సమాచారం మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలోని అయ్యన్నకాలనీ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా లారీలో ఊకబస్తాలతో కలిపి రవాణా చేస్తున్న 1,620 కిలోల గంజాయిని పట్టుకున్నామన్నారు. ఈ సందర్భంగా ధారకొండకు చెందిన పూజారి బాబురావు (32), చోడిరాయికి చెందిన డ్రైవర్ కె.సత్తిబాబు(30), ఒడిశాకు చెందిన వంతల బంధు (38), వరంగల్‌కు చెందిన వనమ్మ (55), ప్రణీత్‌పాటిల్ (21)లను అదుపులోకి తీసుకున్నామన్నారు. అలాగే మరో ముగ్గురు పరారీలో ఉన్నారన్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ. మూడు కోట్లకు పైనే ఉంటుందని అంచనా వేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈకాడిలో ఎస్ఐలు జీవన్అప్పన్న, దామోదరనాయుడు, తదితరులు ఉన్నారు.


హైవేపై లారీ బోల్తా : డ్రైవర్‌కు స్వల్పగాయాలు



హైవేకు అడ్డంగా బోల్తాపడ్డ కంటైనర్ లారీ

నక్కపల్లి: విశాఖ నుంచి రాజమండ్రి వైపు వెళ్తున్న కంటైనర్ లారీ సోమవారం మధ్యాహ్నం ఉద్దండపురం-గొడిచెర్ల జాతీయ రహదారిపై బోల్తాపడింది. రోడ్డుకు అడ్డంగా లారీ పడిపోవడంతో ఎలమంచిలి నుంచి తుని వైపు వెళ్లే మార్గంలో వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందిన వెంటనే నక్కపల్లి ఎస్ఐ పి. సింహాచలం సిబ్బందితో హుటాహుటీన అక్కడకు చేరుకొని ట్రాఫిక్ అంతరాయం లేకుండా వేరే రూట్‌లో వాహనాలను దారి మళ్లించారు. ప్రమాదంలో లారీ డ్రైవర్ అనిల్ కుమార్ గాయపడ్డాడు. అతన్ని నక్కపల్లి 30 పడకల ఆస్పత్రికి తరలించారు. క్రేన్‌ల సాయంతో బోల్తాపడ్డ లారీని పక్కకు తొలగించారు. కృష్ణా జిల్లా గుడివాడ నుంచి చేపలలోడుతో భువనేశ్వర్ వెళ్లిన లారీ, మళ్లీ చేపల లోడింగ్‌కు గుడివాడ వెళ్తుండగా మార్గమధ్యలో బోల్తా పడింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ సింహాచలం చెప్పారు.

మావోయిస్టు అమరవీరుల వారోత్సవాలకు వ్యతిరేకంగా వాల్‌పోస్టర్లు



పెదబయలులో వెలసిన పోస్టర్లు

పెదబయలు: ఈనెల 28 నుంచి ఆగస్టు 3వ తేదీ వరకు నిర్వహిస్తున్న మావోయిస్టు అమరవీరుల వారోత్సవాలకు వ్యతిరేకంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద సోమవారం బ్యానర్లు వెలిశాయి. మాకు స్థూపాలు వద్దు.. వారోత్సవాలు వద్దు.. మాకు రోడ్లు కావాలి, బస్సు, ఆస్పత్రులు కావాలి.. అంటూ బ్యానర్లపై ఉన్నాయి. మావోయిస్టుల చేతిలో గిరిజనులు మృతిచెందినట్టు ఫొటోలతో బ్యానర్లు వెలిశాయి.

కొట్టి, నిర్బంధించిన వ్యక్తిపై కేసు నమోదు

అనకాపల్లి టౌన్: వ్యాపారం నిమిత్తం తీసుకున్న రుణం చెల్లించనందుకు వ్యాపారిని ఒక వ్యక్తి కొట్టి నిర్బంధించిన సంఘటనపై సోమవారం కేసు నమోదుచేసినట్టు పట్టణ సీఐ సంపతిరావు విద్యాసాగర్ తెలిపారు. పిసినికాడకి చెందిన యల్లపు రమేష్ అనే యువకుడు తన వ్యాపారం నిమిత్తం గవరపాలెంకు చెందిన యల్లపు నూకరాజు వద్ద కొంత నగదును రుణంగా తీసుకున్నాడన్నారు. తీసుకున్న రుణంలో కొంత జమచేసినప్పటికీ కొంత బకాయి ఉందన్నారు. బకాయి పడిన మొత్తాన్ని చెల్లించాలని నూకరాజు ఒత్తిడి చేస్తుండేవాడన్నారు. 29వ తేదీ రాత్రి రింగ్‌రోడ్డు జంక్షన్‌లో రమేష్ ఉండగా అక్కడికి వెనుక నుంచి వచ్చి నూకరాజు దౌర్జన్యం చేశాడన్నారు. తర్వా తన అతిథిగృహానికి రమేష్‌ను తీసుకువెళ్లి మూడుగంటలపాటు నిర్బంధించినట్టు బాధితుడు ఫిర్యాదు చేశాడన్నారు. బకాయిపడిన డబ్బు చెల్లించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటావని నూకరాజు హెచ్చరించినట్టు పేర్కొన్నారు. ఈ మేరకు ఎస్ఐ సూర్యప్రకాశరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారని సీఐ విద్యాసాగర్ తెలిపారు.

25 పంచాయతీలకు జలధార





తాగునీటి జలాలను శుద్ధిచేసేందుకు ప్లాంట్ నిర్మించనున్న స్థలం ఇదే, వచ్చే ఏడాదికి ఈ కష్టాలు ఉండకపోవచ్చు

నక్కపల్లి, జూలై 31: మూడు మండలాలు... 25 పంచాయతీలు.... 57 గ్రామాలు.... లక్షన్నరపైచిలుకు జనాభా... రూ.130 కోట్లు... ఏడాదిలో నిర్మాణం.... ఇదీ నక్కపల్లి మండలం ఉద్దండపురంలో నిర్మించనన్న మెగా తాగునీటి ప్రాజెక్టు సంగ్రహరూపం. పాయకరావుపేట నియోజకవర్గంలోని ఎస్.రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట మండలాల్లో నీటి ఎద్దడిని శాశ్వతంగా నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేట్టింది. తొలుత రూ.51 కోట్లు మంజూరు చేయగా, ఎమ్మెల్యే వి.అనిత వినతి మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ మరో రూ.80 కోట్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. మే నెల ఐదో తేదీన ఆయన చేతులమీదుగా శంకుస్థాపన జరిగిన ఈ ప్రాజెక్టు నిర్మాణం ఏడాదిలో పూర్తి చేయాలని లక్ష్యం. పాయకరావుపేట నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో వేసవిలో తాగునీటి ఎద్దడి చాలా తీవ్రంగా వుంటుంది. ప్రస్తుతం కోటవురట్ల మండలం గొట్టివాడ పైలెట్ ప్రాజెక్టు నుంచి ఎస్.రాయవరం,నక్కపల్లి మండలాల్లోని కొన్ని గ్రామాలకు తాగునీరు సరఫరా అవుతున్నది. అయితే తరచూ మరమ్మతులకు గురవుతుండడంతో నీటి సరఫరా సక్రమంగా జరగడంలేదు. దీంతో పాయకరావుపేట నియోజకవర్గంలో తాగునీటి సమస్యను పూర్తిగా నివారించాలని భావించిన ఎమ్మెల్యే వి.అనిత, మెగా పైలెట్ ప్రాజెక్ట్ అవసరమని భావించారు. తాగునీటి ఎద్దడి, ప్రజల ఇబ్బందులను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యపై స్పందించిన ఆయన ఈ ఏడాది ఏప్రిల్‌లో పైలట్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం జాతీయ గ్రామీణ అభివృద్ధి నిధుల నుంచి రూ.51 కోట్లు మంజూరు చేశారు. మే 5న నక్కపల్లి మండలం ఉద్దండపురంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలో నీటి ఎద్దడిని పూర్తిగా నివారించాలంటే మరో రూ.80 కోట్లు అవసరమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిత కోరారు. ఇందుకు మంత్రి లోకేష్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

ఏలేరు కాలువ నుంచి నీరు

ఉద్దండపురంలో నిర్మించనున్న మెగా వాటర్ ప్రాజెక్టుకు ఏలేరు కాలువ నుంచి నీటిని తీసుకుంటారు. ఉద్దండపురం వద్ద జలాశయం, నీటి శుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేస్తారు. తూర్పుగోదావరి జిల్లా కోటనందూరు మండలం మీదుగా వెళుతున్న ఏలేరు కాలువ నుంచి ఉద్దండపురం వరకు పైపులైన్ ఏర్పాటు చేస్తారు. ఉద్దండపురం హైవే నుంచి ప్రాజెక్ట్ నిర్మించే స్థలం వరకు రెండు కిలోమీటర్ల మేర గ్రావెల్ రోడ్డు నిర్మించారు. పైపులైన్ల ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. ఉద్దండపురం వద్ద ఆవకు సమీపంలో నీటిని నిల్వ చేసేందుకు రాతి గట్లను నిర్మిస్తున్నారు. మొత్తం పనులు ఏడాదిలో పూర్తి చేస్తారు. 25 పంచాయతీలు, వాటి పరిధిలోని 32 శివారు గ్రామాలకు నిరంతరం నీటి సరఫరా జరుగుతుంది.

పుష్కలంగా తాగునీరు



నేను 2014 ఎన్నికల్లో ప్రచారానికి వెళ్లినప్పుడు అన్నిచోట్లా మహిళలు తాగునీటి సమస్య గురించే ఎక్కువగా చెప్పేవారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు అయ్యన్న, నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లాను .వారు సానుకూలంగా స్పందించి, రూ.130 కోట్లు మంజూరు చేశారు. వీలైనంత త్వరగా దీనిని పూర్తి చేసి వచ్చే ఏడాది వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చేయాలన్నది నా ఉద్దేశం.

-వి.అనిత, ఎమ్మెల్యే, పాయకరావుపేట

ఎమ్మెల్యే కృషి వల్లే..



మెగా తాగునీటి ప్రాజెక్ట్ మంజూరు కావడానికి ఎమ్మెల్యే అనిత కృషే కారణమని చెప్పాలి. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ఆమె పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది. మా గ్రామ పరిధిలో ప్రాజెక్ట్ నిర్మాణం జరగడం ఎంతో సంతోషంగా వుంది..

- పొడగట్ల రమణ, సర్పంచ్, ఉద్దండపురం

దేవాంతకుడు

భూ కుంభకోణంలో భీమిలి పూర్వపు తహసీల్దార్ బీటీవీ రామారావు అరెస్టు

ఏసీబీ కోర్టులో హాజరుపరచిన పోలీసులు



(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

సాధారణంగా శాంతిభద్రతల విభాగం పోలీసులు ఎవరినైనా అరెస్టు చేస్తే రిమాండ్ కోసం జిల్లా న్యాయస్థానంలో హాజరుపరుస్తారు. కానీ నగర పోలీస్ కమిషనరేట్ చరిత్రలో తొలిసారిగా ఒక నిందితుడిని రిమాండ్ కోసం ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. ఈ విషయం కోర్టులో కూడా చర్చనీయాంశంగా మారింది. భీమిలి తహసీల్దార్‌గా పనిచేసిన బీటీవీ రామారావు ఆదాయానికి మించి ఆస్తులు కూడగట్టారనే అభియోగంపై ఏసీబీ అధికారులు ఈ ఏడాది ఫిబ్రవరిలో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆయన రెండు నెలల కిందట బెయిల్‌పై విడుదలై బయటకు వచ్చారు. అయితే భీమిలి మండలం చిప్పాడ, అన్నవరం గ్రామాల్లో మాన్సాస్ ట్రస్టుకు చెందిన 150 ఎకరాల భూములను తహసీల్దార్‌గా పనిచేస్తున్నప్పుడు బీటీవీ రామారావు ఇతరులకు అడ్డగోలుగా కట్టబెట్టేశారు. పీవీజీ రాజు తన పేరిట వున్న 150 ఎకరాలను 1972లో మాన్సాస్ ట్రస్ట్‌కు అప్పగించేశారు. అయితే రికార్డుల్లో ఆ భూముల మ్యూటేషన్ మాత్రం జరగకపోవడంతో పీవీజీ రాజు పేరు మీదనే వున్నాయి. దీనిని అసరా తీసుకుని బీటీవీ రామారావు తనను ప్రసన్నం చేసుకున్నవారి పేరిట ఆయా భూములకు పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీ చేసేశారు. 150 ఎకరాల భూములకు రిజిస్ట్రేషన్ జరగకుండానే పాస్‌బుక్‌లు జారీచేసేయడంతో ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ ఫీజు రూపంలో రావాల్సిన సుమారు రెండు కోట్ల రూపాయల ఆదాయానికి గండిపడింది. అలాగే ఆయా భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీచేసినందుకు ప్రతిఫలంగా ఆ భూముల్లోని 1.5 ఎకరాల భూమిని బీటీవీ రామారావు తీసుకుని తన మామగారి పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఇటీవల ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో రామారావు ఇంట్లోనే వాటి డాక్యుమెంట్లు బయటపడ్డాయి. అన్నవరం, చిప్పాడ భూముల అన్యాక్రాంతంపై 'ఆంధ్రజ్యోతి'లో రెండు నెలల కిందట ప్రచురితమైన వరుస కథనాలపై స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ భీమిలి తహసీల్దార్ బీటీవీ రామారావుపై సీపీ యోగానంద్‌కు ఫిర్యాదుచేశారు. సీపీ యోగానంద్ దీనిపై కేసు నమోదుచేసి అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని నార్త్ సబ్ డివిజన్ ఏసీపీ నాగేశ్వరరావును ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు భీమిలి పోలీస్‌స్టేషన్‌లో రెండు నెలల కింద కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. రామారావుపై అభియోగాలు నిర్ధారణ కావడంతో అవినీతి నిరోధక చట్టం 1988 సెక్షన్ 13 (1) (సీ) (డీ) రెడ్‌విత్ 13 (2) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. రామారావును సోమవారం అరెస్టు చేసి ఏసీబీ కోర్టులో రిమాండ్ నిమిత్తం హాజరుపరిచారు. శాంతిభద్రతల విభాగం పోలీసులు నిందితుడిని రిమండ్ కోసం ఏసీబీ కోర్టులో హాజరుపరచడంతో అక్కడ కొంత సేపు చర్చజరిగింది. చివరకు శాంతిభద్రతల విభాగం పోలీసుల్లో డీఎస్పీస్థాయి అధికారి అవినీతి నిరోధక చట్టం కింద కేసు దర్యాప్తు చేయవచ్చుననే నిబంధన వుండడంతో దాని ప్రకారం నిందితుడికి ఆగస్టు 12 వరకూ రిమాండ్ విధించారు. దీనిపై పోలీస్ ఉన్నతాధికారుల వద్ద ప్రస్తావించగా నగర పోలీస్ కమిషనరేట్ చరిత్రలో ఒక నిందితుడిని ఏసీబీ కోర్టులో హాజరుపరచడం ఇది మొదటిసారే అయినా నిబంధనలకు వ్యతిరేకం మాత్రం కాదని పేర్కొంటున్నారు. ఇకపై నగర పోలీసులు లంచం డిమాండ్ కేసులపై ట్రాప్ చేసినా ఆశ్చర్యపోనక్కల్లేదని పోలీస్ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు.

నేడు కల్యాణపులోవ నీరు విడుదల

రావికమతం: మండలంలో కల్యాణపులోవ జలాశయం నీటిని ఆయకట్టు భూములకు మంగళవారం విడుదల చేస్తామని జలాశయ ఇరిగేషన్ ఏఈ సత్యనారాయణ తెలిపారు. 460 అడుగుల సామర్థ్యం ఉన్న ఈ జలాశయంలో ప్రస్తుతం 451.6 అడుగుల మేర నీటి నిల్వలు ఉందన్నారు. జలాశయం పరిధిలో 4484 ఎకరాలు ఆయకట్టు ఉండగా.. ఈ ఏడాది సుమారు 3500 ఎకరాలకుపైగా వరిసాగుకు రైతులు సన్నద్ధమయ్యారన్నారు.

అయితే ఈ కాలువలు ఇప్పటికే పూడుకుపోయి పిచ్చితుప్పలు బలిసి ఉన్నాయి. దీనికి తోడు గంపవానిపాలెం 5వ డిస్టిబ్యూటర్ వద్ద, వమ్మవరం 17వ డిస్టిబ్యూటర్ వద్ద కాలువల మరమ్మతుకు గురైంది. అలాగే అర్జాపురం మరిసావారి కల్లాల వద్ద బలహీనంగా ఉన్న కాలువగట్లు పటిష్టపర్చడానికి, కాలువల్లో పూడిక తొలగించేందుకు, కాలువలకు ఇరువైపులా ఉన్న తుప్పలు తొలగించేందుకు తదితర మరమ్మతులకు రూ.32లక్షలు నిధులు మంజూరయ్యాయి. అయితే పనులు చేపట్టకపోవడంతో ఈ నిధులు అలాగే మిగిలి ఉన్నాయి. దీంతో కాలువ చివర ఆయకట్టు అయిన ఆర్.కొత్తూరు, వమ్మవరం, కన్నంపేట గ్రామాల చివర ఆయకటుకు నీరు చేరడం ప్రశ్నార్థకమని ఆయకట్టు ప్రాంతాలకు చెందిన పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



కల్యాణపులోవ జలాశయం

'రవీంద్ర భారతి' విద్యార్థుల ప్రతిభ

● రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్‌లో పలు పతకాలు కైవశం

అనకాపల్లిటౌన్: గాజువాక రాజీవ్ గాంధీ ఇండోర్‌స్టేడియంలో శని, ఆదివారాల్లో నిర్వహించిన 25వ రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో స్థానిక దాసరిగెడ్డరోడ్డులోని రవీంద్రభారతి స్కూల్ విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీల్లో బి.మనోజ్ ప్రథమ బహుమతి, పి.మనోజ్ ద్వితీయ బహుమతులు గెలుచుకోగా మోనా ప్రవల్లిక, కె. అఖిల్, ఎం.జయవర్ధన్‌లు తృతీయ బహుమతులు గెలుచుకున్నారని స్కూల్ డీన్ కె.రవికుమార్ తెలిపారు. ు. మార్షల్‌ఆర్ట్సతె ఆత్మరక్షణతో పాటు మంచి ఆరోగ్యం, చదువు పట్ల ఏకాగ్రత కలుగుతుందన్నారు. విజేతలను ఆయనతో పాటు మూర్తి, కోచ్ జి.శరత్‌లు అభినందించారు.



పతకాలు, సర్టిఫికెట్లతో విద్యార్థులు

వ్యక్తి ఆత్మహత్యా యత్నం

ఆక్రమణను తొలగిస్తున్నారని మనస్థాపం

అచ్యుతాపురం రూరల్: నిరుపేద కుటుంబం ఆక్రమించుకుని నివాసం ఏర్పరచుకుంది. అయితే అధికారులు గత నెల రోజులుగా తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో అతడు మనస్థాపం చెంది ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన ధూళి గోపాలకృష్ణ రెండేళ్ల క్రితం తనకు ఉండడానికి సొంత ఇల్లు లేక పోవడంతో మల్లవరం కొండ సమీపంలో తాత్కాలికంగా నివాసం ఏర్పరచుకున్నాడు. ఇదే ప్రాంతంలో మరో 26 మంది నివాసాలు, పశువుల పాకలు వేసుకుని జీవిస్తున్నారు. అయితే వారి నివాసాలను తొలగించకుండా అధికారులు, గ్రామనాయకులు తనపై కక్షగట్టినట్లు తన నివాసాన్నే తొలగించడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన చెందుతున్నాడు. సోమవారం గ్రామ విఆర్‌ఓ, తలయారీలు పాకను తొలగించే ప్రయత్నం చేయడంతో వంటిపై కిరోసిన్ వేసుకుని ఆత్మహత్యాయత్నం చేసాడు. దీంతో రెవెన్యూ సిబ్బంది వెనుదిరిగారు. తనకు ఉండటానికి స్వంత ఇళ్లు లేదని, నివాసం తొలగిస్తే కుటుంబంతో రోడ్డున పడాల్సి వస్తుందని అధికారులకు ఎన్నిమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నాడు.



రెవెన్యూ సిబ్బందితో వాదిస్తున్న గోపాలకృష్ణ భార్య, అతని తల్లి

At present member nations of NATO?

Current Affairs & GK

1. **ICC Women's Cricket World Cup 2017 won by…**
   1) England 2) India
   3) South Africa 4) Australia
2. **105th Indian Science Congress 2018 to be held in**
   1) Osmania University, Hyderabad
   2) S.V.University, Tirupati
   3) University of Mysore, Mysore
   4) University of Mumbai, Mumbai
3. **Find the wrong pair?**
   1) National Voters Day : January 25
   2) National Science Day : February 28
   3) National Mathematics Day : March 22
   4) National Civil Services Day : April 21
4. **Name the largest economy in the European Union (EU)?**
   1) United Kingdom 2) France
   3) Germany 4) None of these
5. **Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?**
   1) Ministry of Home Affairs
   2) Ministry of Law and Justice
   3) Ministry of Women and Child Development
   4) Ministry of Human Resource Development
6. **The United Nations declared 2017 as…..**
   1) International Year of Family Farming
   2) International Year of Soils
   3) International Year of Pulses
   4) International Year of Sustainable Tourism for Development
7. **Nobel Prizes are awarded every year in …..**
   1) 5 categories 2) 6 categories
   3) 7 categories 4) 8 categories
8. **Find the Indirect Tax?**
   1) Income Tax 2) Corporate Tax
   3) Gift Tax 4) Goods and Service Tax
9. **National Democratic Alliance (NDA) was founded in**
   1) 1998 2) 1999 3) 2000 4) None of these
10. **At present member nations of NATO?**
    1) 27 2) 28 3) 29 4) None of these
11. **Who is associated with Bachpan Bachao Andolan?**
    1) Medha Patkar 2) Anna Hazare
    3) Baba Amte 4) Kailash Satyarthi
12. **Income Tax Day observed every year in India on…..**
    1) June 29 2) July 24
    3) August 29 4) September 15
13. **Which country has recently declared total independence from IMF and World Bank (WB)?**
    1) North Korea 2) South Korea
    3) Bolivia 4) Myanmar
14. **Who is Takehiko Nakao?**
    1) The President of New Development Bank
    2) The President of Asian Development Bank
    3) The President of World Bank
    4) The President of Asian Infrastructure Investment Bank
15. **Who is the captain of Indian Cricket Team in ICC Women's World Cup 2017?**
    1) Harmanpreet Kaur 2) Poonam Raut
    3) Rajeshwari Gayakwad
    4) Mithali Raj
16. **Mossack Fonseca & Co., a law firm and corporate service provider, belongs to**
    1) Mauritius 2) Trinidad and Tobago
    3) Jamaica 4) Panama
17. **Ram Nath Kovind, the 14th President of India, assumed office on…..**
    1) 24 July 2017 2) 25 July 2017
    3) 26 July 2017 4) 27 July 2017
18. **Who was conferred with the Japan's imperial decoration 'Order of the Rising Sun' award for his contribution to fostering Japan-India ties?**
    1) Veerappa Moily 2) Shashi Tharoor
    3) Ashwani Kumar 4) None of these


A. Ravi Prakash Reddy
Senior Faculty

19. **Rahul Chaudhari is associated with which sport?**
    1) Billiards 2) Hockey
    3) Shooting 4) Kabaddi
20. **Who among the following person is NOT associated with BRICS countries?**
    1) Mauricio Macri 2) Vladimir Putin
    3) Jacob Zuma 4) Xi Jinping
21. **Which of the following is correct regarding Grand Slim (Tennis) 2017?**
    1) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Australia Open 2017, by defeating Rafael Nadal (Spain).
    2) Rafael Nadal (Spain) is the winner of Men's Singles in French Open 2017, by defeating Stan Wawrinka (Switzerland).
    3) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Wimbledon Open 2017, by defeating Marin Cilic (Croatia).
    4) All of the above
22. **Who is the ambassador for Central Government's flagship Skill India campaign, with the National Skill Development Corporation?**
    
    1) Amitabh Bachchan
    2) Shah Rukh Khan
    3) Priyanka Chopra 4) None of these
23. **Match the following?**

Company	Chairman
A. Amazon.com	(i) Mary Barra
B. General Motors	(ii) Jeff Bezos
C. IBM	(iii) Larry Ellison
D. Orcale Corporation	(iv) Mark Zuckerberg
E. Facebook	(v) Ginni Rometty

	A	B	C	D	E
1)	(v)	(iv)	(iii)	(ii)	(i)
2)	(i)	(ii)	(iii)	(iv)	(v)
3)	(i)	(iii)	(v)	(ii)	(iv)
4)	(ii)	(i)	(v)	(iii)	(iv)

24. **Shikha Sharma is the MD & CEO of……**
    1) Kotak Mahindra 2) AXIS Bank
    3) HDFC Bank 4) ICICI Bank
25. **The Fiscal Responsibility and Budget Management (FRBM) Committee headed by...**
    1) Arvind Subramanian
    2) Arvind Panagariya
    3) Ajit Kumar Doval
    4) Nand Kishore Singh (N. K. Singh)
26. **The 18th Anniversary of 'Kargil Vijay Diwas' was observed recently on…..**
    1) 24 July 2) 25 July 3) 26 July 4) 27 July
27. **The Insurance Regulatory and Development Authority of India (IRDAI) is head quartered at..**
    1) New Delhi 2) Mumbai
    3) Chennai 4) Hyderabad
28. **Mayawati is resigned from Rajya Sabha recently. She is the national President of …..**
    1) Bahujan Samaj Party (BSP)
    2) Samajwadi Party (SP)
    3) Nationalist Congress Party (NCP)
    4) All India Trinamool Congress (AITC)
29. **The World Economic Outlook (WEO) is a survey conducted and published by…..**
    1) World Trade Organisation (WTO)
    2) World Economic Forum (WEF)
    3) International Monetary Fund (IMF)
    4) Organisation for Economic Co-operation and Development (OECD)
30. **Which of the following is a nodal statutory agency responsible for protecting and promoting public health in India through the regulation and supervision of food safety?**
    1) FICCI 2) FIPO
    3) FSSAI 4) None of these
31. **Which of these are payment banks in India?**
    1) Airtel Payments Bank
    2) Paytm Payments Bank
    3) India Post Payments Bank
    4) All of the above
32. **Global Conference on Cyber Space (GCCS) 2017, the world's largest conference on cyber space and related issues, will be held in November 2017 in..**
    1) New Delhi 2) Mumbai
    3) Bengaluru 4) Hyderabad

FOR ALL COMPETITIVE EXAMS

33. **What is the 'Malabar Exercise 2017'?**
    1) It is the naval exercise amongst USA, UK and India.
    2) It is the naval exercise amongst Russia, Japan and India.
    3) It is the naval exercise amongst USA, Japan and South Korea.
    4) It is the naval exercise amongst USA, India and Japan.
34. **Which country faced highest number of terrorist attacks in 2016? (According to the Country Report on Terrorism released by the US State Department)**
    1) Iraq 2) Afghanistan 3) India 4) Pakistan
35. **Tedros Adhanom Ghebreyesus (Ethiopia) is the Director General of………**
    1) WTO 2) WHO 3) ILO 4) WEF
36. **Find the correct statement?**
    1) The Cabinet Committee on Economic Affairs (CCEA) has approved sale of government's 51.11% stake along with management control in HPCL to ONGC.
    2) The Union Ministry of Rural Development launched Aarambh mobile app for performance based maintenance contracting and community contracting for maintenance of rural roads.
    3) The Union Ministry of Earth Science has launched Sagar Vani, an integrated information dissemination system that will serve the coastal community, especially the fishermen community with the advisories and alerts towards their livelihood as well as their safety at Sea.
    4) All of the above
37. **Name the trophies/Cups which are associated with Tennis?**
    1) Davis Cup 2) Hopman Cup
    3) Fed Cup 4) All of the above
38. **The current Central Vigilance Commissioner of India?**
    1) K.K.Venugopal 2) K.V.Chowdary
    3) Achal Kumar Jyoti 4) R.K.Mathur

Answers					
		11) 4	18) 3	25) 4	32) 1
		12) 2	19)4	26) 3	33) 4
1) 1	6) 4	13) 3	20) 1	27) 4	34) 1
2) 1	7) 2	14) 2	21) 4	28) 1	35) 2
3) 3	8) 4	15) 4	22) 3	29) 3	36) 4
4) 3	9) 1	16) 4	23) 4	30) 3	37) 4
5) 3	10) 3	17) 2	24) 2	31) 4	38) 2

JOBS ఉద్యోగాలు

పవర్ గ్రిడ్

న్యూఢిల్లీలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్-నార్త్ ఈస్టరన్ రీజియన్ పవర్ సిస్టం ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్‌కోసం కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 382
పోస్టులు - ఖాళీలు: ఫీల్డ్ ఇంజనీర్(ఎలక్ట్రికల్ 80, సివిల్ 42), ఫీల్డ్ సూపర్‌వైజర్(ఎలక్ట్రికల్ 192, సివిల్ 63), ఫీల్డ్ ఆఫీసర్(ఎన్విరాన్‌మెంట్ & సోషల్ మేనేజ్‌మెంట్)5
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: 55 శాతం మార్కులతో ఇంజనీర్ పోస్టులకు (బిఇ/ బిటెక్)(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్)/ బిఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. సూపర్‌వైజర్ పోస్టులకు సంబంధిత విభాగంలో 55 శాతం మార్కులతో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 29 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంజనీర్ పోస్టులకు అభ్యర్థులను రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. సూపర్‌వైజర్ పోస్టులకు టెక్నికల్ నాలెడ్జ్ టెస్ట్, ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.powergridindia.com

హెచ్‌సిఎల్

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్(హెచ్‌సిఎల్)- ట్రేడ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్‌కు దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 20, ఎలక్ట్రీషియన్ 16, వెల్డర్ 3, మెషినిస్ట్ 1, టర్నర్ 2
అర్హత: పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు 60 శాతం మార్కులతో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: రెండేళ్ల ఐటిఐ అభ్యర్థులకు నెలకు రూ.5148 కాగా ఏడాది ఐటిఐ కోర్సు చేసిన అభ్యర్థులకు రూ.4576
ఎంపిక: రాత పరీక్ష ద్వారా
రాత పరీక్ష: సెప్టెంబరు 10న
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 19
చిరునామా: Ch Mgr.(HR)R&E, Indian Copper Complex, PO- Moubhandar - 832103, East Singhbhum, Jharkhand
వెబ్‌సైట్: www.hindustancopper.com

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బిఇసిఐఎల్)- **ఆఫీస్ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. అడ్మినిస్ట్రేషన్ రంగంలో మూడేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 21 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.21,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటరాక్షన్/ డిస్కషన్ ద్వారా
పరీక్షల వివరాలు: జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లీష్ గ్రామర్, ఇంగ్లీష్ రైటింగ్ అంశాలకు సంబంధించి రాత పరీక్ష ఉంటుంది. స్కిల్ టెస్ట్‌లో వర్డ్, ఎక్సెల్& పవర్ పాయింట్ అంశాలమీద కంప్యూటర్ నాలెడ్జ్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ఉంటాయి.
దరఖాస్తు ఫీజు: 300
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 18
చిరునామా: Assistant General Manager (HR), Corporate Office , BECIL Bhawan, c - 56/ A-17, Sector - 62, Noida 201307
వెబ్‌సైట్: www.becil.com

స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

ఉష్ణం

1. ఆర్‌సిసి రూఫ్‌లో స్టీలు కడ్డీలను వాడడానికి కారణం?
ఎ) కాంక్రీటులోకి స్టీలు వ్యాపనం
బి) స్టీలు, కాంక్రీటు వ్యాకోచ గుణకాలు సమానం
సి) స్టీలు వ్యాకోచ గుణకం, కాంక్రీటు వ్యాకోచ గుణకం కంటే చాలా తక్కువ
డి) స్టీలు, కాంక్రీటు మధ్య ససంజన బలం, అసంజన బలం ఏర్పడేందుకు

2. పరమ శూన్య ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఉపయోగించే ఉష్ణమాపకం?
ఎ) వికిరణ ఉష్ణమాపకం
బి) పైరో హీలియో ఉష్ణమాపకం
సి) అయస్కాంత ఉష్ణమాపకం
డి) సీబెక్ ఉష్ణమాపకం

3. ఒక లోహపు పలకలో వృత్తాకార రంధ్రం ఉన్న పలకను వేడిచేస్తే రంధ్రం వ్యాసం?
ఎ) పెరుగుతుంది బి) మారదు
సి) తగ్గుతుంది డి) పైవేవీకావు

4. కిందివాటిలో ఉష్ణోగ్రత మారినపుడు స్థితిస్థాపకత స్థిరత్వం కల్గిన పదార్థం?
ఎ) ద్విలోహ పలక బి) ఎలిన్ వాక్
సి) ఇన్‌వార్ స్టీల్ డి) ఆల్‌నికో

5. ఘనపరిమాణ వ్యాకోచ గుణకం?
ఎ) దైర్ఘ్య వ్యాకోచ గుణకం కంటే తక్కువ
బి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి రెట్టింపు
సి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి సమానం
డి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి మూడు రెట్లు

6. కింది వానిలో సరైన దానిని గుర్తించండి
ఎ) $1^0C < 1^0F$ బి) $1^0C > 1^0F$
సి) $1\ ^0C \leq 1\ ^0F$ డి) $1^0C \geq 1\ ^0F$

7. ఒక కెలోరి/ గ్రా. సెంటిగ్రేడ్ = -------- జౌల్/ కిగ్రా. కెల్విన్
ఎ) 10^3 బి) 4.186 సి) 4.2×10^3 డి) 4.186×10^2

8. ఒక స్టీలు కడ్డీ ఉష్ణోగ్రత 330K. దాని ఉష్ణోగ్రత సెంటీగ్రేడ్స్‌లో
ఎ) 55 బి) 57 సి) 59 డి) 63

9. బాహ్య పీడనం పెరిగితే
ఎ) నీరు మరిగే ఉష్ణోగ్రత పెరుగుతుంది
బి) మంచు ద్రవీభవన ఉష్ణోగ్రత పెరుగుతుంది
సి) రెండూ పెరుగుతాయి డి) రెండూ తగ్గుతాయి

10. విశిష్టోష్ణం---------- పై ఆధారపడుతుంది
ఎ) పదార్థ ఉనికి బి) పదార్థ తొలి ఉష్ణోగ్రత
సి) పదార్థ తుది ఉష్ణోగ్రత డి) పదార్థ ద్రవ్యరాశి

11. α, β, γ మధ్య సంబంధం?
ఎ) 2:3:1 బి) 1:2:3 సి) 2:1:3 డి) 3:2:1

12. పైరో హీలియో మీటర్‌ను దేనిని కొలవడానికి ఉపయోగిస్తారు?
ఎ) అల్ప ఉష్ణోగ్రత బి) అధిక ఉష్ణోగ్రత
సి) సౌర స్థిరాంకం డి) శోషణ సామర్థ్యం

13. సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రతను ఏ సూత్రం నుంచి అంచనా వేయవచ్చు?
ఎ) న్యూటన్ శీతలీకరణ సూత్రం
బి) కిర్చాఫ్ సూత్రం సి) జౌల్ సూత్రం
డి) స్టీఫెన్ సూత్రం

14. అధమ ఉష్ణ శోషకాలు?
ఎ) అధమ ఉద్గారిణులు
బి) ఉత్తమ ఉద్గారిణులు
సి) ఎక్కువ పాలిష్‌తో ఉంటాయి
డి) ఉద్గారాలు కావు

15. వికిరణ శక్తిని కొలవడానికి ఉపయోగపడని పరికరం
ఎ) పైరోమీటర్ బి) బారోమీటర్
సి) కెలోరిమీటర్ డి) రేడియో మైకోర మీటర్

16. సూర్యుని నుంచి వచ్చే ఉష్ణం భూమికి ఎలా చేరుతుంది?
ఎ) వహనం బి) సంవహనం
సి) కణ పుంజం డి) వికిరణం

గ్రూప్స్ ప్రత్యేకం - జనరల్ స్టడీస్ - ఫిజిక్స్

17. ఏ ఉష్ణోగ్రత వద్ద వస్తువు వికిరణాన్ని ఉద్గారించదు?
ఎ) 0^0C బి) -273^0C సి) 100^0C డి) 273^0C

18. మానవ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $37^\circ C$ బి) $98.4^\circ F$ సి) $36.9^\circ C$ డి) ఎ, బి

19. ప్రెషర్ కుక్కర్‌లో ఎంత వరకు ఉష్ణోగ్రత పెరుగుతుంది?
ఎ) $110^\circ C$ బి) $120^\circ C$ సి) $130^\circ C$ డి) $150^\circ C$

20. $10^\circ C$ గల A అనే వస్తువుకు 10K వద్ద B వస్తువుతో ఉష్ణీయ స్పర్శలో ఉంచితే ఉష్ణం ప్రవహించే దిశ?
ఎ) B నుంచి A బి) B నుంచి B
సి) A నుంచి B డి) A నుంచి A

21. సురక్షిత అగ్గిపుల్ల తల భాగంలో ----- ఉంటుంది?
ఎ) ఆంటిమొని ట్రై సల్ఫైడ్
బి) ఆంటిమొని డై సల్ఫైడ్
సి) ఆంటిమొని ట్రై సల్ఫేట్
డి) ఆంటిమొని డై సల్ఫేట్

22. సురక్షిత అగ్గి పెట్టె పక్క తలంలో ------ ఉంటుంది?
ఎ) తెల్ల పాస్ఫరస్ బి) ఎర్ర పాస్ఫరస్
సి) పిండి డి) బంకమన్ను

13. వేసవి రోజుల్లో ఉక్కపోతకు కారణం?
ఎ) అధిక బాష్పీభవనం బి) అధిక ఉష్ణోగ్రత
సి) కరెంట్ కోత డి) సాంద్రీకరణం

24. ఊర్ధ్వ స్థిర స్థానాన్ని గుర్తించేందుకు వాడే సాధనం?
ఎ) ఆల్టిమీటర్ బి) హైగ్రో మీటర్
సి) హైడ్రో మీటర్ డి) హిప్సా మీటర్

25. ఒక పదార్థ విశిష్టోష్ణం, దాని కెలోరిఫిక్ విలువలు సాధారణంగా
ఎ) సమానం బి) అసమానం
సి) పోల్చలేం డి) పైవేవీకావు

26. తాపన నియంత్రకాల్లో ఉపయోగించేది?
ఎ) స్విచ్ బి) డయోడ్
సి) ద్విలోహ పట్టీ డి) ట్రయోడ్

27. నీటి విశిష్టోష్ణం --------- cal/gr^oC
ఎ) 1 బి) 0.94 సి) 0.03 డి) 0.52

28. స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?
ఎ) పీడనం ఎక్కువైతే ద్రవీభవన స్థానం తగ్గుతుంది
బి) పీడనం ఎక్కువైతే నీరు మరిగే స్థానం పెరుగుతుంది
సి) పీడనం తక్కువైతే మంచు ద్రవీభవన స్థానం తగ్గుతుంది
డి) పీడనం తక్కువైతే నీరు మరిగే స్థానం తగ్గుతుంది

29. అధిక దైర్ఘ్య వ్యాకోచ గుణకం గల పదార్థం?
ఎ) అల్యూమినియం బి) రాగి సి) మంచు డి) సీసం

30. ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం?
ఎ) $du = dq + dw$ బి) $dw = dq + dv$
సి) $dq = du + pdv$ డి) $dw = dq + pdv$

31. అత్యధిక విశిష్టోష్ణం గల పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) ఇనుము డి) వజ్రం

32. ఏ ఉష్ణోగ్రత వద్ద సెంటీగ్రేడ్, ఫారన్‌హీట్ కొలతలు సమానంగా ఉంటాయి?
ఎ) $0^\circ C$ బి) $32^\circ C$ సి) $-40^\circ C$ డి) $40^\circ F$

33. ఏ ఉష్ణోగ్రత వద్ద వాయు ఘనపరిమాణం సున్న అవుతుంది?
ఎ) $0^\circ C$ బి) $273^\circ C$ సి) $-273^\circ C$ డి) $546^\circ C$

34. ఎస్‌టిపి వద్ద 1 మోల్ వాయువు ఘనపరిమాణం విలువ లీటర్లలో
ఎ) 11.2 బి) 22.4 సి) 5.2 డి) 18.6

35. $pv = nRT$ సమీకరణంలో n అనేది?
ఎ) అవగాడ్రో సంఖ్య బి) మోల్స్ సంఖ్య
సి) వాయు పరమాణువుల సంఖ్య
డి) వాయు భారం

36. టార్ అనేది దేని ప్రమాణం?
ఎ) పీడనం బి) ఘనపరిమాణం
సి) సాంద్రత డి) ఉష్ణోగ్రత

37. వాయు ఘనపరిమాణం, పీడనానికి మధ్య సంబంధాన్ని తెలిపేది?
ఎ) చార్లెస్ నియమం బి) గెలూసాక్ నియమం
సి) బాయిల్ నియమం డి) డాల్టన్ నియమం

38. ఒకే వ్యాపన వేగం గల వాయువుల జంటను గుర్తించండి?
ఎ) CO, NO బి) N_2O, CO_2
సి) N_2O, CO డి) CO_3, CO_2

39. కింది వాటిలో శీతలీకరణ పదార్థం?
ఎ) క్లోరిన్ ద్రవం బి) అమ్మోనియా ద్రవం
సి) సంపీడ్యత ఆక్సిజన్ డి) సంపీడ్యత హీలియం

40. స్థిరోష్ణక ప్రక్రియలో వాయువు వ్యాకోచం చెందితే అది
ఎ) చల్లగా మారుతుంది బి) వేడెక్కుతుంది
సి) చల్లగా మారదు, వేడెక్కదు డి) పైవేవీ కాదు

41. వాయువుపై ---------పెంచి ద్రవీకరిస్తారు
ఎ) ద్రవ్యరాశి బి) ఘనపరిమాణం
సి) పీడనం డి) ఉష్ణోగ్రత

42. వాయువుల అణు సిద్ధాంతాన్ని మొదట ప్రతిపాదించింది?
ఎ) న్యూటన్ బి) బాయిల్ సి) బెర్నొలి డి) క్లాసియస్

43. పీడనాన్ని పెంచి వాయు ఘనపరిమాణాన్ని తగ్గించే విధానాన్ని ఏమంటారు?
ఎ) సంపీడ్యత బి) వ్యాపనం
సి) విసరణం డి) అధిశోషణం

44. గ్రాహం విసరణ నియమాన్ని ఉపయోగించి బొగ్గు గనుల్లోని ఏ వాయువును గుర్తించవచ్చు?
ఎ) ఆక్సిజన్ బి) మార్ష్ సి) హైడ్రోజన్ డి) క్లోరిన్

45. O_2, N_2, H_2, CO_2 వంటి వాయువుల పీడనాన్ని దేని ద్వారా నిర్ణయిస్తారు?
ఎ) బారోమీటర్ బి) మానోమీటర్
సి) స్టెరోమీటర్ డి) హైడ్రోమీటర్

46. కింది వానిలో మంచి ఉష్ణ వాహకం?
ఎ) గాజు బి) చెక్క సి) రాగి డి) కాగితం

47. రసాయన శక్తిని ఉష్ణ శక్తిగా మార్చేది?
ఎ) విద్యుత్ హీటర్ బి) టార్చిలైట్
సి) గ్యాస్ స్టవ్ డి) ఎలక్ట్రిక్ బల్బ్

48. గాలిని ద్రవీకరించిన శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిండే
సి) దేవార్ డి) కామర్ లింగ్ ఓన్స్

49. హైడ్రోజన్‌ను ద్రవీకరించిన మొదటి శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిడే సి) దేవార్ డి) కపిట్జా

50. సీబెక్ ప్రభావానికి విపర్యం?
ఎ) ఓమ్ నియమం బి) కిర్చాఫ్ నియమం
సి) జౌల్ నియమం డి) కూలోంబ్ నియమం

సమాధానాలు

1) బి	9) ఎ	17) బి	25) సి	34) బి	43) ఎ
2) సి	10) ఎ	18) డి	26) సి	35) బి	44) బి
3) ఎ	11) బి	19) బి	27) ఎ	36) ఎ	45) బి
4) బి	12) సి	20) సి	28) ఎ	37) సి	46) సి
5) డి	13) డి	21) ఎ	29) సి	38) బి	47) సి
6) బి	14) ఎ	22) బి	30) సి	39) బి	48) బి
7) సి	15) సి	23) ఎ	31) బి	40) ఎ	49) సి
8) బి	16) సి	24) డి	32) సి	41) సి	50) సి
			33) సి	42) సి	

అడ్మిషన్స్

బార్క్

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్(బార్క్) - **డిప్లొమా** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల పోస్ట్ ఎమ్మెస్సీ ప్రోగ్రామ్.
విభాగం: రేడియోలాజికల్ ఫిజిక్స్
సీట్లు: 30(నాన్ స్పాన్సర్డ్ 25 కాగా స్పాన్సర్డ్ 5)
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 26 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులకు నెలకు రూ.9,300 ఇస్తారు
ఎంపిక: కామన్ ఎంట్రెన్స్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
కామన్ ఎంట్రెన్స్ టెస్ట్: సెప్టెంబరు 3
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4 నుంచి 6 వరకు
పరీక్ష కేంద్రం & ఇంటర్వ్యూ వేదిక: New Training School Complex, Anushakti nagar, BARC, Trombay, Mumbai- 400094
అడ్మిషన్ ఫీజు: రూ.3000 **దరఖాస్తు ఫీజు:** రూ.200
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
వెబ్‌సైట్: recruit.barc.gov.in

క్యాట్ 2017

దేశంలోని పలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) & ఇతర మేనేజ్‌మెంట్ సంస్థల్లో ప్రవేశానికి ఉద్దేశించిన **కామన్ అడ్మిషన్ టెస్ట్** (క్యాట్) 2017కు ప్రకటన విడుదలయింది.
అర్హత: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
క్యాట్ 2017 స్కోర్ వ్యాలిడిటీ: 2018 డిసెంబరు 31 వరకు
అభ్యర్థుల ఎంపిక: షార్ట్ లిస్ట్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
క్యాట్ 2017 జరుగు తేదీ: నవంబరు 26న
అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 18 నుంచి
దరఖాస్తు ఫీజు: రూ.1800(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.900)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం ప్రారంభం: ఆగస్టు 9 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
వెబ్‌సైట్: www.iimcat.ac.in

JOBS ఉద్యోగాలు

విశాఖ వైద్య విధాన పరిషత్

విశాఖపట్నంలోని ఏపీ వైద్య విధాన పరిషత్ - సంబంధిత ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 35
పోస్టులు - ఖాళీలు: గైనకాలజిస్ట్ 3, అనెస్థటిస్ట్ 5, పీడియాట్రీషియన్ 6, స్టాఫ్ నర్స్ 21
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణత + సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నర్స్ పోస్టులకు ఇంటర్ + డిప్లొమా(జనరల్ నర్సింగ్/ మిడ్ వైఫరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 5
చిరునామా: District Coordinator of Hospital Services, Peda Waltair, Opp. Govt. ENT Hospital, Dt. Cold Chain Complex Building, Visakhapatnam.

ఎన్ఐఆర్‌డిపిఆర్

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీ రాజ్ (ఎన్ఐఆర్‌డిపిఆర్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జాయింట్ డైరెక్టర్
విభాగం: ట్రైనింగ్ & డెవలప్‌మెంట్
అసిస్టెంట్ డైరెక్టర్ **ఖాళీలు:** 2
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
ప్రాజెక్ట్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
వెబ్‌సైట్: www.nird.org.in, www.ddugky.info

ముగిసిన టీచర్ల బదిలీల కౌన్సెలింగ్

నేటి నుంచి కొత్త స్థానాల్లో చేరిక సందేహమే?



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్, సీఈవో, డీఈవో

విశాఖపట్నం, జూలై 31 (ఆంధ్రజ్యోతి): టీచర్ల బదిలీల కౌన్సెలింగ్ ముగిసింది. ఎస్జీటీ సీనియార్టీ జాబితాలో 1301 నుంచి 2201 వరకు టీచర్లకు సోమవారం రాత్రి కౌన్సెలింగ్ నిర్వహించారు. దీంతో పది రోజుల పాటు సాగిన బదిలీల జాతరకు తెరపడింది. జిల్లా పరిషత్ వేదికలో ఈ నెల 22న ప్రారంభమైన కౌన్సెలింగ్ కొన్ని సబ్జెక్టులకు అక్కడకు సమీపంలో రామకృష్ణ మిషన్ పాఠశాలలో నిర్వహించారు. జిల్లాలో అన్ని సబ్జెక్టులు కలిపి బదిలీలకు దరఖాస్తు చేసిన 5530 మంది హాజరయ్యారు. సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జీటీ) మినహా మిగిలిన సబ్జెక్టులకు దరఖాస్తు చేసిన వారిలో కొద్దిమంది తప్ప అందరూ బదిలీలకు సమ్మతించారు.

ఎస్జీటీల్లో మైదానంలో 2201, ఏజెన్సీలో 700 మంది దరఖాస్తు చేశారు. మైదానానికి సంబంధించి తొలి రెండు రోజుల వరకు టీచర్లకు అనుకూలమైన పాఠశాలల్లో పోస్టింగ్ దక్కింది. తరువాత నగరానికి సుదూర ప్రాంతాలు, రవాణాను అనువుగా లేని చోట్ల ఖాళీలు వుండడంతో అక్కడకు వెళ్లేందుకు ఎక్కువ మంది టీచర్లు సుముఖత వ్యక్తం చేయలేదు. దీంతో దాదాపు ఆరేడు వందల మంది ఎస్జీటీలు కౌన్సెలింగ్‌కు హాజరైనా పోస్టింగ్ విషయంలో వెనుకడుగు వేశారు. అయితే ఎంతమంది విముఖత వ్యక్తం చేశారు? అనే దానిపై మంగళవారానికి స్పష్టత వస్తుందని విద్యాశాఖ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

కాగా, ఈ నెల 22నే కౌన్సెలింగ్ ప్రారంభమైనా బదిలీ అయిన వారిలో ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు, స్కూల్ అసిస్టెంట్ (తెలుగు)కు సంబంధించి మాత్రమే బదిలీ ఉత్తర్వులు వచ్చాయి. వీరంతా మంగళవారం కొత్తగా పోస్టింగ్ పొందిన పాఠశాలల్లో చేరాలి. ఇక మిగిలిన సబ్జెక్టులకు సంబంధించి బదిలీ ఉత్తర్వులు జనరేట్ కావడానికి సమయం పడుతుందని భావిస్తున్నారు.


ఎస్జీటీలకు అయితే బదిలీ చేసిన టీచర్ల జాబితాను మరోసారి తనిఖీ చేస్తే తప్ప ఉత్తర్వులు వెలువడేందుకు అవకాశం లేదు. ముందుగా నిర్ణయించిన మేరకు ఆగస్టు ఒకటిన పోస్టింగ్ పొందిన చోట విధిగా చేరాలి. అయితే ఈ నిబంధన సాధ్యం కాదని ఉపాధ్యాయ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. కాగా కౌన్సెలింగ్‌లో గ్రేడ్-2 తెలుగు పండిట్లు ఆందోళన, బయోమెట్రిక్ పని చేయకపోవడం వంటి ఇబ్బందులు తప్ప మిగిలిన సబ్జెక్టులకు ప్రశాంతంగా బదిలీలు చేపట్టారు. పాఠశాల విద్యా నుంచి జేడీలు నరసింహారావు, కృష్ణారెడ్డి , కలెక్టర్ తరపున డీఆర్వో చంద్రశేఖరరెడ్డిలు హాజరయ్యారు. డీఈవో నాగమణి, డిప్యూటీ డీఈవో రేణుక, ఏడీలు రామరాజు, ప్రేమ్‌కుమార్, ఇతర సిబ్బంది సమన్వయంతో వ్యవహరించడం, సంఘాలు సహకరించడంతో కౌన్సెలింగ్ ముగిసింది. కాగా కౌన్సెలింగ్ ప్రశాంతంగా ముగిసిందని, టీచర్లు, అధికారులు, సిబ్బందికి డీఈవో నాగమణి కృతజ్ఞతలు తెలిపారు.

పాముకాటుకు అన్నదమ్ముల బలి

... మొదటి పేజీ తరువాయి

కుటుంబ సభ్యులు భోజనాలు చేసి, ఇంటిలో నిద్రపోయారు. సోమవారం వేకువ జామున మూడు గంటల సమయంలో నాగరాజు నిద్ర నుంచి లేచి, తనను ఏదో కుట్టిందని తల్లిదండ్రులకు చెప్పాడు. బొంజుబాబు, పుష్పాలమ్మ లేచి చూశారు. కానీ ఏమీ కనిపించలేదు. కొద్దిసేపటి తరువాత చిన్నకుమారుడు కళ్యాణ్‌రామ్ కూడా తనను ఏదో కుట్టిందని చెప్పాడు. దీంతో తల్లిదండ్రులు ఇంటిలో వెతికారు. ఒక మూలన కట్ల పాము కనిపించింది. వెంటనే దానిని చంపివేశారు. అయితే వారు తమ బిడ్డలను పాము కాటేసిన విషయాన్ని





నాగరాజు మృతదేహం వద్ద తల్లిదండ్రులు (ఇన్‌సెట్)లో కళ్యాణ్ రామ్ మృతదేహం

గర్తించలేకపోయారు. తొలుత పెద్దకుమారుడు నాగరాజు అస్వస్థతకు గురై ఇంటి వద్ద మృతి చెందాడు. అప్పటికే అపస్మారక స్థితికి చేరుకున్న కళ్యాణ్‌రామ్‌ను సోమవారం ఉదయం 8.45 గంటలకు 108 వాహనంలో పాడేరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ సేవలు అందించిన వైద్యులు, బాలుడి పరిస్థితి విషమంగా ఉండడంతో 108 వాహనంలో విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అయితే అప్పటికే పరిస్థితి విషమించడంతో కేజీహెచ్‌లో వైద్యసేవలు పొందుతూ కళ్యాణ్‌రామ్ మృతి చెందాడు. కాగా అన్నదమ్ములు పాముకాటుకు గురై మృతి చెందడంతో సరియా గ్రామంలో విషాదం అలుముకుంది. నలుగురితో సరదాగా ఉంటూ, చదువుకుంటున్న ఇద్దరు చిన్నారులను పాము పొట్టన పెట్టుకోవడంతో తల్లిదండ్రుల వేదనకు అంతులేకుండా పోయింది.

అడవి బిడ్డలకు పాముకాటు!

పాడేరు రూరల్: మన్యంలో పాముకాటుకు గురవుతున్న వారి సంఖ్య ఇటీవల అధికంగా వుంది. గత వర్షాకాలంలో పాముల బెడద అధికంగా వుంటుంది. కానీ ఈ ఏడాది వేసవిలో కూడా పలువురు గిరిజనులు పాముకాటుబారిన పడ్డారు. ఐదు నెలల్లో 57 మంది పాముకాటుకు గురయ్యారు. వీరిలో 21 మంది ఒక్క జూలై నెలలోనే పాముకాటు బారిన పడ్డారు. తాజాగా జి.మాడుగుల మండలం భీరం పంచాయతీ సరియా గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు పాటు కాటుకు గురై మృతి చెందారు.

మన్యంలో పాముల సంచారం అధికంగానే వుంటుంది. 30 నుంచి 50 రకాల వరకు పాములు వుంటాయని అటవీ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చెబుతుంటారు. వీటిలో ప్రమాదకరమైన పాములు చాలా తక్కువ. ఏటా వందల సంఖ్యలో గిరిజనులు పాముకాటు బారిన పడుతుంటారు. కానీ రెండు మూడు రకాల పాములే విషపూరితమైనవి కావడంతో మరణాలు అరుదుగా సంభవిస్తుంటాయి. రవాణా సదుపాయం లేకపోవడం, స్థానికంగా నాటు వైద్యులు వుండడంతో పాముకాటుకు గురైన వారిలో కొంతమంది మాత్రమే ఆస్పత్రులకు వస్తుంటారు. అందువల్ల మన్యంలో పాము కాటుకు ఎంతమంది గురవుతున్నారో కచ్చితంగా లెక్కలు వుండవు. కేవలం ఆస్పత్రులకు వచ్చిన వారినే పరిగణనలోకి తీసుకుంటుంటారు.

ఈ ఏడాది మార్చి నుంచి జూలై వరకు 57 మంది పాముకాటుకు గురయ్యారు. మార్చిలో ఆరుగురు, ఏప్రిల్‌లో ఐదుగురు, మేలో తొమ్మిది మంది, జూన్‌లో 15 మంది, జూలైలో 21 మంది పాముకాటు బారిన పడినట్టు సమాచారం. జూలై నెలలో ఏ గ్రామంలో ఎవరు పాము కాటుకు గురయ్యారో పరిశీలిస్తే.... ఐదో తేదీన పాడేరు మండలం వై.మోదాపుట్టు గ్రామానికి చెందిన ఎస్.సర్మిళ(5), ఏడో తేదీన మినుములూరుకు చెందిన కె.మహేశ్వరి(48), జి.మాడుగుల మండలం గన్నేరుపుట్టుకు చెందిన కె.రసాయి(40), 9న హుకుంపేట మండలం బర్సింగి గ్రామానికి చెందిన డి.పుష్ప(26), 10న బొడ్డాపుట్టుకు చెందిన పాంగి బాలన్న(55), 11న అదే గ్రామానికి చెందిన టి.బోడయ్య(60), 14న పాడేరు మండలం వై.సొలములకు చెందిన జి.సన్యాసయ్య(60), వి.కోడాపుట్టుకు చెందిన డి.సంజీవరావు(26), 15న కోడగుమ్మలికి చెందిన గెమ్మెలి కృష్ణ(22), 16న చౌడపల్లికి చెందిన మాసాడ చిన్ని(25), 19న జి.మాడుగుల మండలం అనర్భ గ్రామానికి చెందిన కొర్రా భవాని(27), పెదబయలు మండలం మారడపల్లికి చెందిన కొర్రా అప్పారావు(22), 20న హుకుంపేట మండలం ఆమేరుకు చెందిన పాంగి తేజ(5), జి.మాడుగుల మండలం కె.కోడాపల్లికి చెందిన కూడా లక్ష్మయ్య(25), 21న హుకుంపేట మండలం నిమ్మలగొంది గ్రామానికి చెందిన పి.సతీష్(7), 23న పాడేరు మండలం ఈ.కొత్తూరుకు చెందిన ఎం.ఈప్పన్న(42), పెదబయలు మండలం వెల్లపాలెంకు చెందిన కిముడు జీవన్‌కుమార్(12), 24న హుకుంపేట మండలం పందిమెట్టకు చెందిన పాంగి నూకరాజు(35), 27న జి.మాడుగుల మండలం సుర్తిపల్లి గ్రామానికి చెందిన కె.సోమలింగం(20), 31న జి.మాడుగుల మండలం భీరం పంచాయతీ సరియా గ్రామానికి చెందిన మాదుల బొంజుబాబు కుమారులు నాగరాజు(13), కళ్యాణ్ రామ్(12) పాము కాటుగురయ్యారు.

అనకాపల్లి మార్కెట్ ధరలు

కూరగాయలు (కిలో)



ఉల్లిపాయలు	రూ.20
బంగాళదుంపలు	రూ.15
టొమేటో	రూ.50
వంకాయలు(తెల్లవి)	రూ.30
వంకాయలు(నల్లవి)	రూ.30
బీరకాయలు	రూ.30
బెండకాయలు	రూ.30
దొండకాయలు	రూ.25
క్యారెట్	రూ.30
క్యాబేజీ	రూ.25
బీన్స్	రూ.70
కొబ్బరి కాయ(చిన్నది)	రూ.10
కొబ్బరికాయ(పెద్దది)	రూ.15
బీట్‌రూట్	రూ.30
మిర్చి	రూ.60
చిక్కుడు	రూ.--
గోరుచిక్కుడు	రూ.30
బరబాటీ	రూ.30
అల్లం	రూ.70
చేమదుంపలు	రూ.30
దోసకాయ	రూ.30
కాకరకాయలు	రూ.30
ఆనపకాయ(చిన్నది)	రూ.10
ఆనపకాయ(పెద్దది)	రూ.15
అరటికాయలు (మూడు)	రూ.20


పప్పుదినుసులు (కిలో)

కందిపప్పు	రూ.70
పెసరపప్పు	రూ.70
మినపపప్పు	రూ.75
శనగ పప్పు	రూ.75
పంచదార	రూ.44
ఇడ్లీనూక	రూ.28
గోధుమ రవ్వ	రూ.34
చింతపండు	రూ.100
మైదా	రూ.28

నూనెధరలు (లీటర్)

పామోలిన్	రూ.62
సన్‌ఫ్లవర్	రూ.82
వేరుశనగ	రూ.120
కొబ్బరి	రూ.120
డాల్డా (కిలో)	రూ.70

కోడి గుడ్లు(నెక్)



వంద గుడ్లు రూ.లలో

విశాఖపట్నం	318
విజయనగరం	322
శ్రీకాకుళం	322

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	బ్యాగ్
లైవ్ ధర	68.00	65.00
విత్ స్కిన్	95.00	100.00
స్కిన్ లెస్	112.00	110.00

బెల్లం ధరలు(రూ.లలో)

	కనిష్ఠ	గరిష్ఠ
మొదటి రకం	4195	4420
రెండో రకం	3940	4050
మూడో రకం	2120	3490

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాల తీసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నవ్వుల్ నవ్వుల్

మిస్టర్ మేధావి : అరేయ్! ఈ రోజు టీవీలో 30 అడుగుల పామును చూపిస్తారట! కానీ ఏం లాభం నేను మాత్రం కేవలం తోకనే చూడగలను.

నిరంజన్ : అలా ఎందుకు రా?

మిస్టర్ మేధావి : మా టీవీ 24 అంగుళాలదే రా!

నిరంజన్ : !!!!!!!!!!!!



ఔనా !

ఉత్తరంపై అడ్రస్ రాస్తేనే.. గమ్యస్థానానికి చేరవేస్తారనేది అందరికీ తెలిసిన విషయం. కానీ ఐస్‌లాండ్‌లో అడ్రస్ రాయకపోయినా.. గమ్యం తాలూకు మ్యాప్ గీస్తే సరిపోతుంది.




మీకు తెలుసా?



మనిషి మెదడు పెరుగుదల... 18 ఏళ్లకు ఆగిపోతుంది.

చెప్పగలరా?

సరుకులో ఉన్నా గానీ ఉరుకులో లేను
మరుపులో ఉన్నా గానీ మెరుపులో లేను
గాయంలో ఉన్నా గానీ గానంలో లేను
అయితే ఇంతకీ నేనెవరో చెప్పగలరా?



చిట్టి హృదయాలు

పదకొండు ఫేస్‌బుక్ పోస్టులు.. యాభై ఏడు ఈ-మెయిల్స్.. వంద ఫోన్ కాల్స్.. రెండొందల వాట్సాప్ మెసేజ్‌లు.. మూడొందల ఎస్ఎమ్ఎస్‌లు... ఐదుగురికి ప్రాణం పోశాయి. ఎలా?

* * *

అందరూ స్కూలు విద్యార్థులే. కానీ అందరిలోనూ ఏదో చేయాలనే ఆరాటమే. వాళ్ల ముందున్నది.. కొండంత లక్ష్యం అయినా అధైర్యపడకుండా అడుగు ముందుకు వేశారు. హృదయ సంబంధ లోపంతో బాధపడుతున్న 41 మంది చిన్నారుల బతుకుల్లో నవ్వుల వెలుగులు పూయించారు.

అద్భుతం చేశాయ్!

కాంజెన్షియన్ హార్ట్ డిసీజ్(సీహెచ్‌డీ).. అంటే హృదయాకార లోపంతో పుట్టడం. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. మన దేశంలో ఏటా 1.6 లక్షల పిల్లలు.. హృదయ సంబంధ లోపాలతో పుడుతున్నారు. వారిలో దాదాపు 78 వేల మంది చనిపోతున్నారు. 33 శాతం మంది మాత్రమే ఈ వ్యాధికి చికిత్స చేయిస్తున్నారు. పేదలు, దిగువ మధ్యతరగతి కుటుంబాలు మాత్రం తమ పిల్లలకు ప్రాణాంతక వ్యాధి ఉందని తెలిసినా.. నయం చేయించడానికి తగినంత డబ్బులు లేక వారిని కోల్పోతున్నారు. ఎంతో తీవ్ర సమస్యగా పరిణమిస్తున్న దీని గురించి తెలుసుకున్న 'ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బెంగళూరు నార్త్' (డీపీఎస్‌బీఎన్) విద్యార్థులు తమ వంతుగా ఏమైనా చేయాలని భావించారు. అందుకోసం 60 రోజుల్లో 20 లక్షల రూపాయల విరాళాలు సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సీహెచ్‌డీతో బాధపడే పేద చిన్నారులకు గుండె ఆపరేషన్ చేయించే ఉద్దేశంతో 'డీపీఎస్ బిగ్ హార్ట్స్' పేరుతో ఆన్‌లైన్ క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టారు. 'ఫ్యుయల్ ఏ డ్రీమ్' ఆన్‌లైన్ క్రౌడ్ ఫండింగ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్యాంపెయిన్‌ను ముందుకు నడిపించారు.

ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించాలంటే.. ఎంతో సమయం వృథా అవుతుంది. అందుకే విద్యార్థులంతా ఆన్‌లైన్ మార్గాన్ని ఎంచుకున్నారు. విద్యార్థులు తమ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వాళ్ల అందరికీ మెసేజ్‌ల రూపంలో తమ సందేశాన్ని పంపించారు. ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్, ఈ-మెయిల్.. ఇలా ప్రతి మాధ్యమాన్నీ వాడుకున్నారు.

- ఒక పిల్లోడికి 'గుండె ఆపరేషన్' చేయించాలంటే.. కనిష్ఠంగా 40 వేల రూపాయలు ఖర్చవుతుంది.
- 'డీపీఎస్‌బీఎన్'లో చదువుతున్న యాభై మంది విద్యార్థులు స్వచ్ఛందంగా ఈ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు.
- ఒక్కో విద్యార్థి విరాళాల ద్వారా మినిమమ్ 40 వేల రూపాయల సేకరించాలి.
- ఈ క్యాంపెయిన్ ద్వారా విద్యార్థులు 17 లక్షల రూపాయలను సేకరించారు. దాదాపు 41 మంది పేద చిన్నారులకు ఆయువు పోశారు.

'రెండు నెలల్లోనే.. మా విద్యార్థులు 41మంది చిన్నారుల జీవితాలను కాపాడారంటే. ఒక్కసారి ఊహించండి.. మనం తలుచుకుంటే ఎంతోమందికి జీవితాన్నివ్వగలం. సంతోషాలను పంచగలం. మంచి కోసం సమయాన్ని కేటాయించండి. వీలైనంత సాయం చేయండి. అందుకోసం టెక్నాలజీని వాడుకోండి'

- డీపీఎస్‌బీఎన్ ప్రిన్సిపాల్



'24 గంటల్లోనే నేను అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాను. 40 వేలు పోగయ్యాయి. నాకు డబ్బులు ఇచ్చిన వాళ్లంతా సాయం చేయలేదు. ఓ ప్రాణాన్ని కాపాడారు. కేవలం ఒకే ఒక్క రోజులో.. ఓ ప్రాణం నిలబడింది. అప్పుడే నాకో ఆలోచన మొదలైంది. ఎంతోమంది మనసున్నవారున్నారు. సాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. ఇక్కడితో ఆగిపోకూడదని అనుకున్నాను. ఐదు వారాలు నిరంతరాయంగా ఫోన్‌కాల్స్, మేసేజెస్, ఈమెయిల్స్ చేస్తూనే ఉన్నాను. నా ప్రయత్నం ఫలించింది. మొత్తంగా 2 లక్షల ఐదు వందల రూపాయల విరాళాలు సేకరించాను. ఐదుగురు చిన్నారుల ప్రాణం కాపాడాను. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేకపోతున్నాను'


- క్రిష్ చెంగప్ప

పదవినోదం

ఆధారాలకు సరైన ఆంగ్లపదాలను గడుల్లో రాయండి

1. మంచు			w
2. తక్కువ			w
3. విల్లు			w
4. ఆవు			w
5. వరుస			w

బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. సపంమీ ▸ ....
2. జబులు ▸ ....
3. వుకొలు ▸ ....


జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. CWRO ▸ ....
2. CERA ▸ ....
3. DWIN ▸ ....

- పత్తిపాక అంకిత, హైదరాబాద్

చుక్కలు కలపండి



దారి కనుక్కోండి



జవాబులు


చెప్పగలరా? : సమయం జంబ్లింగ్ వర్డ్స్ : 1.CROW 2.RACE 3.WIND
జంతర్‌మంతర్ : 1. సమీపం 2. జలుబు 3. కొలువు పదవినోదం : 1.dew 2.low 3.bow 4.cow 5.row 6.new

తిరుమల సమాచారం



వసతి గదులు: రూ.500 : అక్టోబర్ 2 నుంచి నవంబర్ 19 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబర్ 2 నుంచి నవంబర్ 19 వరకు ఉన్నాయి.
శ్రీనివాసమ్: అక్టోబర్ 2 నుంచి నవంబర్ 19 వరకు ఉన్నాయి.
రూ.300 దర్శనం : ఆగష్టు 8 నుంచి సెప్టెంబర్ 21 వరకు ఉన్నాయి.
రూ.50 దర్శనం : ఖాళీలు లేవు.
ఆర్జిత సేవలు : ఖాళీలు లేవు.

రైల్వే సమాచారం



రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం...	139
ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు	182
అనకాపల్లి ఆర్పీఎఫ్ పోస్ట్ ఫోన్...	08924-226965

ఆర్టీసీ సమాచారం



అనకాపల్లి ఎంక్వైరీ	77300 37027
నర్సీపట్నం ఎంక్వైరీ	94932 11969
పాడేరు ఎంక్వైరీ (డీఎం)	73829 14859

గట్టు పనుల జాప్యంలో

గుట్టు ఏమిటి?

- నత్తనడకన 'శారద' రక్షణ గట్టు నిర్మాణం
- రూ.కోటిన్నర పనులపై అలసత్వం
- వానా కాలం వచ్చినా ఇంకా సా...గుతున్న వైనం
- అధికారుల తీరుపై అనుమానాలు
- 'రైవాడ' నీరు విడుదల వస్తే ఇప్పటి వరకు ఖర్చుచేసే నిధులన్నీ గంగపాలే!


శారదా నదిపారే ప్రాంతం

చోడవరం : శారదా నది రక్షణ గట్టు నిర్మాణ పనులు అధికారుల అలసత్వం కారణంగా నత్తనడకన సాగుతున్నాయి. రూ.కోటీ 50లక్షల వ్యయంతో ఈ ఏడాది మార్చిలో పనులను ప్రారంభించారు. దాదాపు ఐదు నెలలు గడుస్తున్నా ఇంకా పూర్తికాలేదు. మరోవంక వానా కాలం ఆరంభం కావడంతో భారీ వర్షాలు కురిసి నదిలో ఏ మాత్రం ప్రవాహం పెరిగినా ఇప్పటి వరకు జరిగిన రక్షణ గోడ పనులు వరద ప్రవాహానికి కొట్టుకుపోయే ప్రమాదం కూడా పొంచివుంది. దీంతో ఈ పనులు జరుగుతున్న తీరు స్థానికుల్లో సందేహాలను రేకెత్తిస్తోంది.


గవరవరం వద్ద శారదా నదిపై నత్తనడకన సాగుతున్న రక్షణ గట్టు నిర్మాణ పనులు

రైవాడ నీరొస్తే కాజ్‌వే నిలబడేనా!

ఇదే సమయంలో గవరవరం వద్ద శాశ్వత వంతెన నిర్మాణం పనులు ప్రారంభించే పనుల్లో భాగంగా మరోసారి నదిలో కాజ్‌వే నిర్మాణం చేపట్టారు. ఈ పరిస్థితుల్లో భారీ వర్షాలు కురిసి రైవాడ రిజర్వాయర్ నుంచి భారీగా నీరు విడుదలైతే కాజ్‌వే ఏమాత్రం నిలబడే పరిస్థితి కనిపించడం లేదు. ఇదే కనుక జరిగితే ఇప్పటి వరకూ ఈ పనులపై ఖర్చుచేసిన లక్షలాది రూపాయలు గంగలో కలిసే ప్రమాదం ఉంది. గతంలో ఇదే గట్టు కోతకు గురైనప్పుడు కూడా రూ.12 లక్షలతో పోసిన గ్రావెల్ మట్టి ఆ తరువాత వచ్చిన ప్రవాహానికి కొట్టుకుని పోయిన విషయాన్ని గుర్తుచేస్తున్నారు.

త్వరలోనే పూర్తిచేస్తాం

- బి.పైడితల్లిబాబు, జేఈ,
జల వనరుల శాఖ,

గవరవరం రక్షణగోడ పనులు 70 శాతం పూర్తిచేశాం. మరో 30 శాతం పూర్తికావలసి ఉంది. త్వరలోనే పనులు పూర్తిచేసేందుకు ప్రయత్నిస్తున్నాం.

పనులు పూర్తయ్యేది ఎప్పుడో?

గవరవరం వద్ద కోతకు గురైన రక్షణ గట్టు పటిష్ఠం చేయడంతో పాటు, నది ఒడ్డన గ్రోయిన్ల నిర్మాణం ద్వారా ప్రవాహం గ్రామంవైపు రాకుండా చేసే లక్ష్యంతో జలవనరుల శాఖ అధికారులు నిర్మాణం పనులు చేపట్టారు. ఈ ఏడాది మార్చిలో ఈ పనులు ప్రారంభించారు. పనులు ప్రారంభించిన తొలినాళ్లలో వేగంగా పనులు జరిగినా, కొంతకాలంగా నత్తనడకన సాగుతున్నాయి. నది గట్టు వెంబడి కోతకు గురైన ప్రదేశంలో మట్టిని డంప్ చేసిన అధికారులు, పైన రాయి పేర్పు చేపట్టారు. ఈ పనులు ఎప్పటికి పూర్తవుతాయనేది ప్రశ్నార్థకంగా మారింది.

ఎమ్మెల్యే రాజు చొరవతో నిధులు మంజూరు



గవరవరం వద్ద భారీ వంతెన 2012లో వచ్చిన తుఫాన్‌కు కుంగిపోవడంతో నదిపై రాకపోకలకు వీలుగా కాజ్‌వే నిర్మించారు. అయితే 2013లో వచ్చిన భారీ వర్షాలకు కాజ్‌వే దెబ్బతినడంతో పాటు, నదీ ప్రవాహానికి కల్వర్టు పైపులు అడ్డంగా ఉండిపోవడంతో నదీ ప్రవాహం దిశ మారిపోయింది. ఈ ఉధృతికి గవరవరం వద్ద నదిగట్టు భారీగా కోతకు గురైంది. నది గట్టున ఆనుకుని ఉన్న హైస్కూల్‌కు చెందిన ఆటస్థలం, ఒడ్డున ఉన్న పశువుల పాకలు, చెట్లు కొట్టుకుపోయాయి. నదీ ప్రవాహం కూడా గ్రామం వైపుగా మారిపోయింది. ఈ పరిస్థితుల్లో ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు వినతి మేరకు ఈ నదిగట్టు పరిస్థితి పరిశీలించిన కలెక్టర్ గట్టు పటిష్టతకు గత ఏడాది కోటీ 50లక్షలు మంజూరు చేశారు.

మొక్కలున్న చోటు ముచ్చటగా ఉండు..

- 'వనం- మనం'లో వినూత్నంగా మొక్కల పెంపకం
- పశువుల బారి నుంచి రక్షణకు చర్యలు
- సత్ఫలితాలు దిశగా అటవీ శాఖ ఏర్పాట్లు


గూడ వద్ద రోడ్డుకిరువైపులా మొక్కల కోసం ఏర్పాటు చేసిన గార్డులు

పాడేరు : ఏటా వనం- మనం తదితర కార్యక్రమాల పేరిట అటవీ శాఖ మొక్కలు నాటడం, అవి కొన్నాళ్లకు మాయం కావడం పరిపాటిగా మారింది. దీంతో ఏజెన్సీలో కొన్ని ప్రాంతాల్లోనైనా వీటిని సంరక్షించేందుకు సదరు అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగా పాడేరు మండలం కొత్తపాడేరు నుంచి కె.కోడాపల్లి వరకు ఉన్న ఎనిమిది కిలో మీటర్లు, రాయిగెడ్డ ప్రాంతం నుంచి గొండెలి మీదుగా పదకొండు కిలో మీటర్లు, హుకుంపేట మండలం బర్మన్‌గూడ కూడలి నుంచి పాడేరు మండలం గుత్తులపుట్టు సంత వరకు పదిహేను కిలో మీటర్లు పొడవునా మొక్కలు నాటుతున్నారు. ప్రస్తుతం బర్మన్‌గూడ ప్రాంతంలో మొక్కలు నాటే ప్రక్రియ జరుగుతోంది. నాటిన మొక్కలకు సేంద్రియ ఎరువులను సైతం వేస్తున్నారు. పశువుల నుంచి రక్షణ కల్పించేందుకు ప్రత్యేకంగా వెదురు కర్రలతో ట్రీ గార్డులు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా మొక్కలు ఎండ బారిన పడకుండా గ్రీన్ కవర్‌తో చక్కగా సంరక్షణ కల్పించారు. దీంతో రోడ్డు కిరువైపులా ఉన్న ఆయా మొక్కలు ఆ ప్రాంతానికి కొత్త అందాన్ని తెచ్చాయి.


బర్మన్‌గూడ కూడలి నుంచి గూడ వెళ్లే మార్గంలో కనువిందు

'బ్రాండిక్స్' దేశానికే తలమానికం

లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ


ప్రొడక్టు తయారీ విధానం తెలుసుకుంటున్న దృశ్యం

అచ్యుతాపురం రూరల్ : బ్రాండిక్స్ ఆంధ్ర రాష్ట్రానికి తలమానికమని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ అన్నారు. అచ్యుతాపురం పరిధిలో గల ఈ సంస్థను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా బ్రాండిక్స్ ఇండియా పార్టనర్ దొరైస్వామి, సీఈవో రఘుపతిలు కంపెనీ పనిచేసే తీరు, ఇతర దేశాలకు ప్రొడక్టు ఎగుమతి చేసే విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇందులో భాగంగా ఆయన సంస్థలో తిరిగి ఉద్యోగినులతో మాట్లాడారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద పత్తి ఉత్పత్తి చేసే దేశం అయినప్పటికీ, కేవలం 18 మిలియన్ డాలర్ల పత్తిని మాత్రమే ఎగుమతి చేస్తోందన్నారు. చైనా 180 మిలియన్ డాలర్ల పత్తిని ఎగుమతి చేస్తూ ముందంజలో ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి బ్రాం డిక్స్ లాంటి మరిన్ని కంపెనీలను ప్రోత్సహించి ఉంటే ప్రజల జీవన విధానంలో మార్పు కలిగేదని అభిప్రాయపడ్డారు. ఇక్కడ నెలకొల్పిన ఈ కంపెనీలో 18వేల మంది మహిళా కార్మికులు ఉపాధి పొందుతూ ఆదాయ వనరులు పెంచుకోగలిగారని తెలిసి ఆశ్చర్యం కలిగించిందన్నారు. ప్రస్తుత సమాజంలో కులం, మతం, దేశం, రాష్ట్రం ఇలాంటి బేధాలుతో జీవిస్తున్నారని, ఎవరైతే ఉపాధి, ఆరోగ్యాన్ని అందిస్తున్నాడో వాడే మన వాడిగా గుర్తించిన రోజున దేశం బాగుపడుతుందని అభిప్రాయపడ్డారు.

వైద్యాధికారిగా మనోజ్ఞ బాధ్యతలు

గూడెంకొత్తవీధి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా మనోజ్ఞ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గత కొంత కాలంగా ఈ పోస్టు ఖాళీగా ఉండడంతో లోతుగెడ్డ వైద్యాధికారి రామ్‌నాయక్ ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహించారు. తాజా నియమకాల్లో మనోజ్ఞని కాంట్రాక్టు పద్ధతిన ఇక్కడ నియమించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం వైద్య శిబిరంలో పాల్గొని 140 మంది గిరిజనులకు సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ వైద్యాధికారి రామ్‌నాయక్ పాల్గొన్నారు.

ఆ గ్రామంలో 250 మంది జనాభా జీవిస్తున్నారు.. అనాదిగా తాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు.. కనీస నీటి వనరులు లేక కలుషిత ఊటగెడ్డలపైనే ఆధారపడుతున్నారు.. ఈ నీరు వినియోగిస్తూ ప్రతి ఏటా రోగాల బారిన పడుతున్నారు.. ఈ సమస్యకు ఎప్పుడు చెక్ పడుతుందానని వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.. అయితే, మూడేళ్ల క్రితం గ్రావిటీ పథకానికి ప్రభుత్వం రూ.9 లక్షలు మంజూరు చేయడం.. పనులు కూడా ప్రారంభించేయడంతో ఆ రోజు వచ్చేసిందని ఆనందపడిపోయారు.. కాని, అధికారుల బాధ్యతారాహిత్యం.. పాలకుల అలక్ష్యం.. కాంట్రాక్టరు ఇష్టారాజ్యం.. వెరసి ఆ ఆనందం ఆవిరైపోయింది. ఫలితం..! దేవుడి వరమిచ్చినా.. పూజారి కరుణించని చందంగా తయారైంది. ఇదీ చిట్టంపుట్టు గిరిజనుల దుస్థితి.


చిట్టంపుట్టులో నిర్లక్ష్యంగా వదిలేసిన ట్యాంకు

- మూడేళ్లు గడిచినా పూర్తికాని పథకం
- ట్యాంకు నిర్మించారు.. పైపులైన్ మరిచారు!
- రూ.9 లక్షలు వెచ్చించినా ఫలితం శూన్యం
- అధికారుల నిర్లక్ష్యం.. కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం
- చిట్టంపుట్టు గిరిజనులకు తాగునీటి కష్టాలు

గ్రావిటీ.. ఈ దుస్థితి ఏమిటి?

జి.మాడుగుల: మండలంలో లువ్వాసింగి పంచాయతీ చిట్టంపుట్టు గ్రామంలో 35 కుటుంబాల్లో సుమారు 250 మంది జనాభా జీవనం సాగిస్తున్నారు. వీరికి నీటి సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం మూడేళ్ల క్రితం రూ.9 లక్షలు మంజూరు చేసింది. దీంతో ఎన్నో దశాబ్దాలుగా పడుతున్న నీటి కష్టాలు తీరునట్టేనని గిరిజనులు అనుకున్నారు. కాని, అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడానికి తోడు పాలకులు పట్టించుకోకపోవడంతో కాంట్రాక్టరు ఇష్టారాజ్యంగా గ్రావిటీ ట్యాంకు నిర్మించారు. అలాగే గ్రామంలో కొన్ని చోట్ల కుళాయి పాయింట్లను సైతం అస్తవ్యస్తంగా ఏర్పాటు చేశారు. దీనికితోడు పైపులైన్లు బిగించకపోవడంతో తాగునీటి సరఫరా ప్రశ్నార్థకమైంది. కుళాయి పాయింట్లు అలంకార ప్రాయంగా మారాయి.


అలంకారప్రాయంగా ఉన్న కుళాయి పాయింట్

ఒక్కసారీ పర్యవేక్షించని అధికారులు

గ్రావిటీ పథకం పనులను సంబంధిత అధికారులు ఒక్కసారి కూడా పర్యవేక్షించిన దాఖాలాలు లేవని స్థానికులు చెబుతున్నారు. అందువల్లే కాంట్రాక్టరు ఇష్టారాజ్యంగా వ్యవహరించాలని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కనీసం పైపులైన్లను అమర్చలేదని, పథకం నిర్మాణం పూర్తి చేయకుండానే బిల్లులు మార్చుకున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

కలుషిత గెడ్డ నీటిపైనే ఆధారం

గ్రావిటీ పథకం పూర్తికాకపోవడంతో గత్యంతరం లేక గ్రామ సమీపంలో పొలాల గట్ల వద్ద ఉన్న కలుషిత ఊటగెడ్డల నీటిని సేకరించుకుని కాలం నెట్టుకొస్తున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నీటి తాగడం వల్ల రోగాల బారిన పడుతున్నామని, అయినప్పటికీ గత్యంతరం లేకపోతోందని వారు వాపోయారు. నీటి సమస్య పరిష్కారించాలని పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని గిరిజనులు మండిపడ్డారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రావిటీ పథకాన్ని పూర్తిచేసి తాగునీటి సదుపాయం కల్పించాలని వారు

మూడేళ్లుగా అసంపూర్తిగానే..



మా గ్రామానికి మంచినీటి పథకం మంజూరైందని ఎంతో ఆనందపడ్డాం. పనులు ప్రారంభం కాగానే తాగునీటి సమస్య పరిష్కారం అయిపోయినట్టేనని సంబరపడిపోయాం. మూడేళ్ల క్రితం ప్రారంభించిన దీని పనులు ఇప్పటికీ పూర్తి చేయకపోవడంతో నిరాశ చెందుతున్నాం. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ దుస్థితి దాపురించింది.

– **కొర్రా లక్ష్మణ్**, చిట్టంపుట్టు గ్రామం

పైపులైన్ అమర్చకుండా వదిలేశారు



మూడేళ్ల క్రితం గ్రావిటీ పథకం నిర్మాణానికి రూ.9 లక్షలు మంజూరు చేశారు. అయితే ట్యాంకు, వీధుల్లో కుళాయి పాయింట్లను ఏర్పాటు చేశారు. కానీ పైపులైన్ వేయడం వదిలేయడంతో నీటి సరఫరా జరగడం లేదు. దీంతో నిధులు వృధా తప్ప మాకు ప్రయోజనం లేదు. సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి పథకం పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలి.

– **జర్సింగి కాంతమ్మ**, చిట్టంపుట్టు గ్రామం

ప్రజా సమస్యలు గుర్తించండి

బీజేపీ మండల నేత సుబ్రహ్మణ్యం

కొయ్యూరు: గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను బూత్ కమిటీలు గుర్తించాలని బీజేపీ మండల అధ్యక్షుడు కె.సుబ్రహ్మణ్యం సూచించారు. మండల కేంద్రంలో సోమవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మండలంలో పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలను వివరించారు. గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించడంతో పాటు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. తద్వారా పార్టీ బలోపేతానికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వీరబాబు, నాయకులు శివ, మురుకుర్తి అప్పలరాజు, కూడా నూకరాజు, ఆవుగడ్డ లోవరాజు, శరభయ్య, పొడుగు నూకరాజు, దేముడు, లోవరాజు, కర్రయ్య, అర్జునుడు పాల్గొన్నారు.

పేరయ్య సేవలు మరువలేం

చింతపల్లి: విద్యార్థులు, ఇన్‌స్ట్రక్టర్లకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ సేవలు అందించిన పేరయ్యను మరువలేమని ప్రిన్సిపాల్ వి.పరమేశ్వరరావు అన్నారు. సోమవారం ఉద్యోగ విరమణ పొందిన పేరయ్యను విద్యార్థులు, ఇన్‌స్ట్రక్టర్లు సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఏ సమయంలో ఐటీఐకి వచ్చినా పేరయ్య కనించేవాడన్నారు. 1981లో విధుల్లో చేరిన ఆయన ఉపాధ్యాయులు, అధికారుల వద్ద మంచి పేరు తెచ్చుకున్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీవోలు రమణ, ప్రకాష్, డీటీవోలు శివకుమార్, దేవేంద్రనాథ్, ఏటీవోలు సతీష్, ఆనంద్, దొర, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

డిమాండ్లు నెరవేర్చకపోతే ఆందోళన ఉధృతం

చింతపల్లి: ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల డిమాండ్లు నెరవేరుస్తారని అధికారులు వచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఎస్‌ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సాగిన వీరన్నపడాల్ అన్నారు. సోమవారం ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థులు బంద్ పాటించారు. ముందుగా ర్యాలీ నిర్వహించి పాత బస్టాండ్‌లో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మాట్లాడుతూ, గతంలో విద్యార్థులకు సంబంధించి 22 సమస్యల పరిష్కారానికి సత్వరమే కృషి చేస్తామని పూర్వ డిప్యూటీ డైరెక్టర్ లిఖిత పూర్వకంగా హామీ ఇచ్చారని చెప్పారు. నెలలు గడుస్తున్నప్పటికీ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజై, మండల అధ్యక్షుడు సాగిన చిరంజీవి, నాయకుడు ఈశ్వరరావు పాల్గొన్నారు.



పాత బస్టాండ్‌లో మానవహారం చేస్తున్న గిరిజన విద్యార్థులు

విద్యార్థిని మృతిపై విచారణ చేపట్టాలి

ఏబీవీపీ రాష్ట్ర కో కన్వీనర్ సత్యనారాయణ

పాడేరు రూరల్: ఇంటర్ విద్యార్థిని మృతిపై సమగ్ర విచారణ నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని ఏబీవీపీ రాష్ట్ర గిరిజన విద్యార్థుల కో-కన్వీనర్ డి.సత్యనారాయణ డిమాండ్ చేశారు. పెదబయలు మండలం పర్రెడ పంచాయతీ వంచడిపుట్టు గ్రామానికి చెందిన జి.చినతల్లి ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నదని, కళాశాలకు వచ్చిన తర్వాత అనారోగ్యంతో బాధపడుతూ ఏరియా ఆస్పత్రిలో వైద్య సేవలు పొందిందని చెప్పారు. పరిస్థితి మెరుగుపడకపోవడంతో విశాఖ కేజీహెచ్‌కు తరలించారని, అక్కడ సోమవారం మృతి చెందిందని చెప్పారు. విద్యార్థిని మృతికి గల కారణాలపై సమగ్రంగా విచారించి బాధ్యులపై చర్యలు చేపట్టాలని ఐటీడీఏ పీవో, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌కు కోరామన్నారు. అలాగే మృతురాలు కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని విన్నవించారు.

ఆరోగ్యంపై గిరిజనుల్లో అవగాహన కృషి

కొయ్యూరు: ఆరోగ్యం పట్ల గిరిజనులకు సంపూర్ణ అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.సూరిబాబు అన్నారు. ఎం.మాకవరం పంచాయతీ శివారు నడింపాలెం గ్రామంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి జీవన్ సంతోష్‌కుమార్ సుమారు 200 మందికి రోగులకు సేవలు అందించారు. అవసరమైన మందులను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సదస్సులో గిరిజన సంఘం నేత మాట్లాడుతూ, ఆహార అలవాట్లు మార్చుకోవాలని, ఆరోగ్యకరమైన జీవనానికి వైద్యులు చెప్పే సూత్రాలు పాటించాలని కోరారు. ఎవరికైనా అనారోగ్యం వస్తే వెంటనే ఆస్పత్రికి వెళ్లాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు భోజన సదుపాయం కల్పించారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నేతలు కొర్రు బంగారయ్య, ఆంజనేయులు, కుమార్, రాజేశ్వరి, రాజేంద్రపాలెం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



గిరిజనులకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్యులు, సిబ్బంది

ప్రజా ప్రతినిధులను నోటీసులు

అప్రమత్తంగా ఉండాలని పోలీసుల సూచన

కొయ్యూరు: మావోయిస్టు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల నేపథ్యంలో ప్రజా ప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఆంధ్రా, ఒడిశా సరిహదుద ప్రాంతం మల్కానగిరిలో ముగ్గురు వ్యక్తులను మావోయిస్టులు అపహరించుకుపోయారన్న వార్తలు దావానంలా వ్యాపించడంతో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. ఈ మేరకు పలు పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులకు నోటీసులు జారీ చేశారు. ప్రధానంగా మావోయిస్టుల హిట్ లిస్టులో ఉన్న వారికి జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు కూడా జారీ చేశారు. అలాగే మరిన్ని బలగాలను దింపి అటవీ ప్రాంతంలో గాలింపులు ముమ్మరం చేశారు. వాహన తనిఖీలు చేయస్తూ అనుమానాస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకుని ల వివరాలపై ఆరా తీస్తున్నారు.

కోతకు గురవుతున్న పాత వాలాబు రోడ్డు



దేవరాపల్లి: మండలంలోని పాతవాలాబు నుంచి వాలాబు గ్రామానికి నిర్మించిన రోడ్డుకు ఇరువైపులా వేస్తున్న మట్టి వర్షాలకు కొట్టకు పోవడంతో రోడ్డు ఎక్కువ కాలం ఉండదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏడాది కాకముందే రోడ్డు కోతకు గురైంది. రోడుకు ఇరువైపులా ఇసుకగెడ్డ పూడికతీత పనుల మట్టిని వేస్తున్నారు. దీని వల్ల చిన్నచిన్న వర్షాలకు రోడ్డు కోతకు గురవుతోంది.

ప్రధానమంత్రి సడక్ యోజన కింద రూ.134.81లక్షల వ్యయంతో 2.70 కిలో మీటర్లు పొడవున రోడ్డు నిర్మించారు. నిర్మించారు. ఇందులో 10 కల్వర్టులు నిర్మించారు. కాగా రోడ్డు అభివృద్ధిలో నిబంధనలు పాటించలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

అందరి సహకారంతో పాఠశాల అభివృద్ధి

- వరహాపురం ఉన్నత పాఠశాల హెచ్ఎం రామిరెడ్డి
- బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘన సత్కారం

చీడికాడ: గ్రామ సర్పంచ్, గ్రామస్థుల సహకారంతో వరహాపురం ఉన్నత పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేశానని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఐవీ .రామిరెడ్డి అన్నారు. ఆయనతోపాటు పాటు మరో నలుగురు ఉపాధ్యాయులు సమర్పణరావు, ఈశ్వరబాబు, జ్యోతి, రఫీలు బదిలీ కావడంతో సోమవారం పాఠశాలలో సర్పంచ్ గొల్లవిల్లి రాజబాబు, హైస్కూల్ కమిటీ చైర్మన్ యలమంచిలి చిన్న, ఉపసర్పంచ్ దొడ్డి సత్తిబాబు, గ్రామ పెద్ద ధర్మిశెట్టి అప్పలనాయుడు, పలువురు గ్రామస్థులు వారిని ఘనంగా సత్కరించారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ తాను ఇక్కడ జాయిన్ అయ్యేసరికి పాఠశాలలో పలు వసతులు లేకపోవడాన్ని గమనించి సర్పంచ్ దృష్టికి తీసుకు వచ్చానని అన్నారు. పాఠశాల ఆవరణలో మట్టి వేయించి శుభ్రం చేయించగా, రూ.80వేలతో మరుగుదొడ్లు నిర్మాణం, రన్నింగ్ వాటర్ సదుపాయం, ప్రహరీ, గేట్లు, మంచినీటి సౌకర్యం, సైకిల్ షెడ్డు ఇలా అన్ని అభివృద్ధి పనులను చేయించామని, అందుకు సర్పంచ్ రాజబాబు కృషి అభినందనీయమని అన్నారు. ఉపాధ్యాయుల కృషి వల్ల మూడేళ్లుగా పది పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. బదిలీపై వెళ్లడం కొంత బాధకరమే అయినప్పటికీ ప్రతి ఒక్కరికీ బదిలీ సర్వసాధారణమేనన్నారు.

శ్రమదానంతో సాగునీటి కాలువలో పూడిక తీత

చీడికాడ: గ్రామస్థులంతా ముందుకొస్తే సాగునీటి కాలువల్లో పూడికను తొలగించవచ్చిని జైతవరం సర్పంచ్ కోడూరు బంగారమ్మ అన్నారు. మండలంలోని జైతవరం చలిబద్రం చెరువు నుంచి జి.కొత్తపల్లి ఛానెల్ వరకూ గల కాలువలో పేరుకుపోయిన తుప్పలను, పూడికను సోమవారం వందమందికిపైగా రైతులు శ్రమదానంతో తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోనాం జలాశయం నీరు విడుదల చేసిన తరుణంలో కాలువల్లో తుప్పలు పేరుకుపోయినా అధికారులు ఎవరూ పట్టించుకోలేదన్నారు. కాలువ ద్వారా నీరు రాకుంటే పంటలు ఎలా పండుతాయన్న తపనతో రైతులంతా పలుగు, పార పట్టుకొని



ముందుకు వచ్చారన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ పూడిక తొలగించారు. ఉపసర్పంచ్ కె.నారాయణమూర్తి, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ కురచా రామారావు, గ్రామ పెద్దలు కోడూరు రమేష్, రెడ్డి రామారావు తదితరులు పాల్గొన్నారు.

శిశు మరణాల నివారణకే ఎంఆర్ వ్యాక్సిన్

చీడికాడ పీహెచ్‌సీ వైద్యాధికారి అరుణ్‌కుమార్‌జా

చీడికాడ: పిల్లల్లో తట్టు, పొంగు వ్యాధుల నివారణకు మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ వేయనున్నామని చీడికాడ పీహెచ్‌సీ వైద్యాధికారి అరుణ్‌కుమార్‌జా అన్నారు. మండల కేంద్రం చీడికాడ ఆస్పత్రిలో ఆశవర్కర్లతో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రసాద్ మాట్లాడుతూ, తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఈ వ్యాక్సిన్ వేయనున్నామన్నారు. వైద్య సిబ్బందిని బృందాలుగా విభజించామని, ఒక్కో బృందంలో నలుగురు సిబ్బంది ఉంటారని అన్నారు. మంగళవారం ఉదయం 9గంటలకు చీడికాడ హైస్కూల్‌లో ఎంపీపీ కుచ్చు కళావతి వ్యాక్సినేషన్ ప్రారంభించనున్నారన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారులు

పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి

సిబ్బందికి పీహెచ్‌సీ వైద్యాధికారి సుష్మాకల్యాణి సూచన



దేవరాపల్లి: రూబెల్లా వ్యాక్సిన్ వల్ల రెండు ప్రాణాంతక వ్యాధుల నుంచి పిల్లలను కాపాడవచ్చునని పీహెచ్‌సీ వైద్యాధికారి ఎ.సుష్మాకల్యాణి తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో సోమవారం ఆశ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పదిహేనేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా రూబెల్లా వ్యాక్సిన్ వేయించాలని అన్నారు. అలాగే గ్రామాల్లో ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని, నీటి నిల్వలు లేకుండా చూడాలని అన్నారు. ప్రతి శుక్రవరమూ డ్రైడేగా పాటించేలా చూడాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఇంటిలో పిల్లలు ఉన్నది లేనిది తెలుసుకుని నివేదిక తయారు చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో రూబెల్లా వ్యాక్సిన్ వేసే కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ప్రతిపాఠశాలలో ప్రశాంతమైన వాతావరణంలో టీకాలు వేయాలని తెలిపారు. సీహెచ్‌వో రామారావు, ఎస్‌హెచ్‌లు రామలక్ష్మి, ఎరుకునాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీవో గుణలక్ష్మి సేవలు నిరుపమానం

సన్మాన సభలో వక్తల ప్రశంస

దేవరాపల్లి: ఉద్యోగ విరమణ చేసిన ఎంపీడీవో డి.గుణలక్ష్మిని సోమవారం సాయంత్రం ఘనంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు మాట్లాడుతూ, తల్లిదండ్రులు పెట్టిన పేరుకు సార్థకత కల్పించిన ఘనత గుణలక్ష్మికే దక్కుతుందన్నారు. మరుగుదొడ్లు నిర్మాణంలో జిల్లాలోనే దేవరాపల్లి మండలానికి ద్వితీయ స్థానం రావడానికి ఆమె చేసిన కృషి మరువరానిదన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు అనే బేధం లేకుండా అభివృద్ధికి దోహదపడ్డారన్నారు.

జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి మాట్లాడుతూ ప్రజల్లో భాగస్వామ్యంతో పని చేసే ఉద్యోగం ఎంపీడీవో ఉద్యోగమని, నీతి, నిజాయితీతో ఎటువంటి మచ్చా లేకుండా 36ఏళ్లపాటు సేవలు అందించిన ఘనత గుణలక్ష్మిదేనని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసిననాడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.



గుణలక్ష్మి దంపతులను సన్మానిస్తున్న మండల అధికారులు, ప్రజాప్రతినిధులు

మండల ప్రత్యేకాధికారి మహలక్ష్మి మాట్లాడుతూ, వివాదాస్పదం కాకుండా గ్రామాల్లో అందరితో ఐక్యంగా మెలిగిన ఘనత గుణలక్ష్మికే దక్కుతుందని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి సీహెచ్.రవీంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ చంద్రశేఖర్, వైద్యాధికారి సుష్మాకల్యాణి, గృహనిర్మాణశాఖ ఏఈ సీహెచ్.దేముడు, వ్యవసాయ అధికారి అప్పారావు తదితరులు గుణలక్ష్మి సేవలను కొనియాడారు. అనంతరం గుణలక్ష్మి, విజయబాబు దంపతులను మండల పరిషత్ సిబ్బంది వినోద్, సూపరింటెండెంట్ నరసింగరావు, ఐసీడీఎస్ పీవో ఉమాదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి నీలిమ, మండల స్థాయి అధికారులు, విద్యాశాఖ సిబ్బంది, మండల ఇంజినీరింగ్ అధికారి రామలక్ష్మి తదితరులు ఘనంగా సత్కరించారు.

చోడవరం ఫోన్ నెంబర్లు

పోలీస్‌స్టేషన్	08934-245033
ఎంపీడీఓ	9959550097
తహసీల్దార్	8500632088

సినిమా గైడ్

సాయిసిరీమేక్స్	వాసుకి
శ్రీసాయిలక్ష్మి	గౌతమ్‌నంద
సాయిలక్ష్మి(ఏసీ)	ఫిదా
పూర్ణ	దండుపాళ్యం-2

ఎన్నాళ్లయినా బిల్లులు చెల్లించరేం?

- ఐఎస్ఎల్ నిర్మాణాలపై అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు
- గ్రామాల్లో తిరగలేకపోతున్నామని సర్పంచ్‌ల ఆవేదన



సమావేశంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

బుచ్చెయ్యపేట : 'గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించమన్నారు. అందుకు ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. ఆ మేరకు 2015 నుంచి ఇప్పటి వరకూ మండలంలోని పలు గ్రామాల్లో రెండువేల వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మింపజేశాం. రెండేళ్లయినా లబ్ధిదారులకు బిల్లులు చెల్లించక పోవడానికి కారణమేమిటి' అంటూ పలువురు ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీశారు. గ్రామాల్లో తిరగలేక పోతున్నామని, లబ్ధిదారులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోతున్నామని పలువురు సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు.

మండలంలో ఐఎస్ఎల్ నిర్మాణాల ప్రగతిపై స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో ఎన్ని వ్యక్గిగత మరుగుదొడ్లు నిర్మాణమయ్యాయి, ఇంకా ఎన్ని పూర్తి కావాల్సి ఉంది తదితర అంశాలపై చర్చ జరుగుతుండగా ఇప్పటి వరకూ నిర్మించిన మరుగుదొడ్లుకు బిల్లుల చెల్లింపులో ఎందుకు జాప్యం జరిగిందంటూ వైస్ ఎంపీపీ దాడి సూర్యనాగేశ్వరరావు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, సర్పంచ్‌లు తమరాన దాసు, డి.కిశోర్, కె.సత్యనారాయణ, ఎన్.సత్య నారాయణ, ఎంపీటీసీ సభ్యుడు జి. శ్రీనివాస రావు, మరిసా సతీష్ తదితరులు ఎంపీడీవో టి.కొండలరావును, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను నిలదీశారు. అధికారుల ఒత్తిడి మేరకు ఐఎస్ఎల్‌పై ప్రజలను చైతన్య పరిచి 2015లో మండలంలో 2 వేల వరకూ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు చేయించామన్నారు. బిల్లుల చెల్లింపులో అదిగో ఇదిగో అంటూ రెండేళ్లు తాత్సరం చేయడంతో తాము నిర్మాణదారుల ఆగ్రహనికి గురి కావాల్సి వస్తోందన్నారు. గ్రామాల్లో తిరగలేక పోతున్నామన్నారు.

చోడవరం సబ్ డివిజన్ డీఈఈ ఎన్.భారతి మాట్లాడుతూ స్వచ్ఛ దూత్‌లు రికార్డు చేసి ఇస్తే తాము బిల్లులు మంజూరు చేయగలమన్నారు. వివిధ శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగానే బిల్లుల చెల్లింపులో జాప్యం చోటుచేసుకుందని వైస్ ఎంపీపీ సూర్యనాగేశ్వరరావు ఆరోపించారు. ఆగస్టు నెలాఖరులోగా బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టకపోతే తాము ఆందోళనకు దిగాల్సి వస్తుందని సర్పంచ్‌లు హెచ్చరించారు.

ఈ సందర్భంగా జరిగిన ఐఎస్ఎల్ నిర్మాణాలకి చెక్ మెజర్‌మెంట్ అధికారులుగా మండల ఇంజనీర్ జగన్నాథం, హౌసింగ్ ఏఈఈ శ్రీపాణి, ఉపాధి పథకం ఈసీ సురేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ సుబ్బలక్ష్మిలను ఎంపీడీవో టి.కొండలరావు నియమించారు. సత్వరంగా బిల్లులు అందజేస్తామని, అర్హులైన వారిచే ఐఎస్ఎల్ నిర్మాణాల కోసం దరఖాస్తులు చేయించాలని ఎంపీడీవో కొండలరావు సర్పంచ్‌లను కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఐఎస్ఎల్ కనసల్టెంట్ సత్యనారాయణ, మండల స్వచ్ఛదూత్ మరియమ్మ, ఉపాధి పథకం ఏపీవో అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

అపరిచితుల సమాచారం ఇవ్వండి

లాడ్జిల యజమానులకు పోలీసుల ఆదేశం



లాడ్జి యజమానులతో మాట్లాడుతన్న ఎస్ఐ మల్లేశ్వరరావు

చోడవరం: లాడ్జిలలో దిగే ప్రతి ఒక్కరి వివరాలనూ లాడ్జి యజమానులు కచ్చితంగా సేకరించాలని, లాడ్జిలలో దిగే అపరిచిత వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని ఎస్ఐ. కె. మల్లేశ్వరరావు లాడ్జి యజమానులకు సూచించారు. సోమవారం స్థానిక లాడ్జి యజమానులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంజాయి, ఇతర అక్రమ వ్యాపారాలు చేసే వ్యక్తులు లాడ్జిలలో దిగుతున్నారని, ఈ ప్రాంతంలో సంచరిస్తున్నారన్న సమాచారం ఉందని, అందువల్ల అటువంటి వ్యక్తులు ఎవరైనా లాడ్జిలలో దిగితే ఆ సమాచారం పోలీసులకు వెంటనే చేరవేయాలని సూచించారు. అలాగే రికార్డు సక్రమంగా నిర్వహించాలని కోరారు. సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం పట్టణంలో వాహనాలను తనిఖీ చేశారు.

రూ.55 వేలతో ఫాగింగ్ యంత్రం కొనుగోలు

రోలుగుంట : మండల కేంద్రమైన రోలుగుంటలో దోమల నివారణకు సర్పంచ్ లక్ష్మి రమణమ్మ రూ.55 వేలతో ఫాగింగ్ యంత్రం కొనుగోలు చేశారు. దీన్ని సోమవారం ఆమె ప్రారంభించారు. ప్రతి శనివారమూ గ్రామంలో ఫాగింగ్ చేస్తామన్నారు. ఉపసర్పంచ్ మడ్డు తాతబాబు, పోతల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ఫాగింగ్ యంత్రాన్ని ప్రారంభించిన దృశ్యం

ఘనంగా మాజీ ఎమ్మెల్యే ధర్మశ్రీ జన్మదినం



ధర్మశ్రీకి కేక్ తినిపిస్తున్న మాజీ మంత్రి బలిరెడ్డి సత్యారావు

చోడవరం: నియోజకవర్గంలో ప్రధాన సమస్యల పరిష్కారంపై రాజీలేని పోరాటం సాగిస్తామని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ చోడవరం నియోజకవర్గం ఇన్‌చార్జి కరణం ధర్మశ్రీ అన్నారు. సోమవారం పట్టణంలోని కొత్తూరు జంక్షన్ సమీపంలో ఆయన జన్మదిన వేడుకలను అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ కేక్ కట్ చేశారు. మాజీ మంత్రి బలిరెడ్డి సత్యారావు, మాజీ ఎమ్మెల్యే మిలట్రీనాయుడు, వైసీపీ నాయకులు ఏడువాక సత్యారావు, లింగబాబు తదితరులు పాల్గొన్నారు. ధర్మశ్రీ జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు రక్తదాన శిబిరం నిర్వహించారు.

రోలుగుంటలో....

రోలుగుంట : మండల కేంద్రంలో వైసీపీ చోడవరం నియోజకవర్గం ఇన్‌చార్జి కరణం ధర్మశ్రీ వేడుకలను ఆ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు పోతల శ్రీనివాసరావు ఆధ్యర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

వడ్డాదిలో....

బుచ్చెయ్యపేట : వైసీపీ చోడవరం నియోజకవర్గం ఇన్‌చార్జి కరణం ధర్మశ్రీ పుట్టిన రోజు వేడుకలను సోమవారం వడ్డాదిలో ఆ పార్టీ నాయకులు ఉత్సహంగా జరపుకున్నారు. దొండా శ్రీరామ్మూర్తి కేక్ కట్ చేశారు. దొండా నారాయణమూర్తి, బి.వరలక్ష్మి, కె.రమణ, పి.కృష్ణ, పి.కాశీ, వి.సురేష్, బి.అప్పారావు, శిరిగిరిశెట్టి నానాజీ పాల్గొన్నారు.

కట్నాపల్లిని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలి

గిరిజన సాధన కమిటీ డిమాండ్

రావికమతం: మండలంలోని గిరిజన గ్రామమైన కొట్నాపల్లిని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని గిరిజన సాధన కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం గదబపాలెం మోదమ్మగుడి వద్ద శివారు గిరిజన గ్రామాల నాయకులు సమావేశమయ్యారు. గిరిజన సాధన కమిటీ నాయకుడు గుణముల రాములు మాట్లాడుతూ మండలంలోని టి.అర్జాపురం పంచాయతీ శివారు కె.కొట్నాపల్లి, పి.కొట్నాపల్లి, గదబపాలెం, డోలవానిపాలెం గిరిజన గ్రామాలు ఉన్నాయన్నారు.

ఈ గ్రామాలు పంచాయతీ కేంద్రం అర్జాపురానికి నాలుగైదు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని, 1300 గిరిజన జనాభా ఉందని అన్నారు. ఏ చిన్న పనికైనా పంచాయతీ కేంద్రానికి రాకపోకలు కష్టంగా ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రాతిపదికన మంజూరైన నిధులను గిరిజన గ్రామాల్లో కాకుండా అర్జాపురంలోనే వెచ్చిస్తున్నారన్నారు. ఈ నాలుగు గిరిజన గ్రామాలను కలిపి కొట్నాపల్లి కేంద్రంగా ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 3న విశాఖ వస్తున్న ఎస్సీ శాసనసభాపక్ష కమిటీకి ఈ ప్రతిపాదనను అందించాలని తీర్మానించారు.

నూతన సాగు పద్ధతులపై రైతులకు అవగాహన

చోడవరం: రైతులకు నూతన సాగు పద్ధతులు, తెగుళ్ల నివారణ తదితర అంశాలపై మరింత అవగాహన పెంచేందుకు కృషి చేస్తామని అనకాపల్లి ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ కె. మోష తెలిపారు. మండలంలోని రాయపురాజుపేటలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్న శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో కళాశాల విద్యార్థులు గుర్తించిన అంశాలు, రైతులతో పంచుకున్న అనుభవాలను తెలుసుకున్నారు. రైతులు కూడా శాస్త్రవేత్తల సలహాలను అనుసరించి వ్యవసాయం చేయాలని సూచించారు. రైతులకు క్యాలెండర్, వ్యవసాయ విజ్ఞాన పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త బి. ప్రదీప్‌కుమార్, స్థానిక సర్పంచ్ బొడ్డేడ నూకరత్నం తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘన సత్కారం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

చోడవరం: మండలంలోని గౌరీపట్నం మండల పరిషత్ ప్రామికోన్నత పాఠశాలలో సోమవారం బదిలీ అయిన ఉపాధ్యాయులను స్థానికులు, విద్యార్థుల తల్లి దండ్రులు సత్కరించారు. ఉపాధ్యాయులు ఎంవీ రాఘవులు, ఎం.జీవీ, సూర్యనారాయణ, జి.శ్రీరామమూర్తి, ఎం.మహలక్ష్మినాయుడు, వి.శ్రీనివాసరావు, బి.చంద్రయ్య, సీహెచ్ సునీత, ఎస్‌వీఎస్‌ఎన్ మూర్తిలను ఘనంగా సన్మానించారు.

కొత్తకోటలో...

రావికమతం: మండలంలోని కొత్తకోట హైస్కూల్‌లో పనిచేస్తూ బదిలీ అయిన 18మంది ఉపాధ్యాయులకు సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు. హెచ్‌ఎం కేవీ మాధవి ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యాయులు బదిలీ అయిన ఎస్‌ఎస్‌ఎన్.మూర్తి, సీహెచ్.స్వామి, కె.అప్పలనర్సయ్య, బి.సత్యారావు, బి.రమణాజీ, బీజీవీఎం.రావు, బి.రవికిరణ్, వీకేబీడీ వర్మ, వి.శిరీషారాణి, జి.శ్యామలాదేవి, జి.సతీష్‌కుమార్, జీపీఎస్.నాయుడు, కేటీఎస్.నాయుడు, ఎల్.కరుణ, ఎం.శిరీష, జి.గౌరీశంకరరావు, ఐ.తిరుమలకు ఘనంగా వీడ్కోలు పలికారు.

ఎంపీడీవోల ఫోన్ నంబర్లు

నర్సీపట్నం	9849900151
గొలుగొండ	9000013921
నాతవరం	9000013925
మాకవరపాలెం	9000013920

సినిమా

శ్రీకన్య -పటేల్ సార్
కన్య -డర్టీగేమ్
కన్యమినీ -మూడొందల 34 గో కథ
సాయిశ్రీకన్య - దువ్వాడ జగన్నాథం
రాజమూవీమ్యాక్స్ - శమంతకమణి
బంగార్రాజు -నినుకోరి

ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన అవసరం

నర్సీపట్నం టౌన్: మీజిల్స్-రూబిల్లా (ఎంఆర్) వ్యాక్సిన్‌పై ప్రతి ఒక్కరూ అవగాహనతో ఉండాలని నర్సీపట్నం టీబీ ఆస్పత్రి వైద్యాధికారి స్వాతికుమార్ అన్నారు. మంగళవారం ప్రారంభమయ్యే ఎంఆర్ వ్యాక్సిన్‌కు సంబంధించి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పది లక్షల మందికి ఈ వ్యాక్సిన్ వేయాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. మంగళవారం నుంచి ప్రతి పాఠశాలలోనూ, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద, ఆర్టీసీ కాంప్లెక్స్ లోనూ, ప్రభుత్వ ఆస్పత్రులు, పీహెచ్‌సీల వద్ద ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందన్నారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు, గర్భిణులకు వ్యాక్సిన్ అందించేలా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సూచించామన్నారు. సెప్టెంబర్ 8 వరకు ఈ వ్యాక్సిన్ పంపిణీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వి కె.త్రివేణి, నారాయణమ్మ, ఏఎన్ఎంలు ఎస్‌పీసన్యాసమ్మ, ఎన్.స్వాతి, ఆర్.రత్నకుమారి, ఎన్.జ్యోతి, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆస్పత్రి వద్ద ర్యాలీ నిర్వహిస్తున్న ఏఎన్ఎంలు, అంగన్‌వాడీలు

వీఆర్ఏల దీక్షలు

సమస్యలు పరిష్కరించాలని ఆర్డీవో కార్యాలయం ఎదుట 36 గంటల నిరసన


ఆర్డీవో కార్యాలయం ఎదుట దీక్ష చేస్తున్న వీఆర్ఏలు

నర్సీపట్నం రూరల్: గ్రామ రెవెన్యూ సహాయకులకు కనీస వేతనాలు అమలు, తదితర సమస్యలను పరిష్కరించాలంటూ సోమవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట వీఆర్ఏలు 36గంటల పాటు దీక్షలను ప్రారంభించారు. ఈ దీక్షలను గ్రామ రెవెన్యూ సహాయక గౌరవాధ్యక్షుడు డి.సత్తిబాబు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పక్క రాష్ట్రాలైన తెలంగాణ కేరళ, తమిళనాడు, తదితర రాష్ట్రాల్లో వీఆర్ఏలకు అమలు చేస్తున్న వేతనాలను ఇవ్వాలన్నారు. వీఆర్ఏల జిల్లా అధ్యక్షుడు కె.నాగేశ్వరరావు మాట్లాడుతూ వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, తెలంగాణలో మాదిరిగా నెలకు 10,500 జీతం ఇవ్వాలని, 010 పద్దుపై జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ వీఆర్ఏ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈరెల్లి సాంబశివరావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి.సముద్రం, పలు మండలాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

పల్లె వెలుగు బస్సుల రద్దు తగదు

ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.దామోదరరావు

నర్సీపట్నం రూరల్: నష్టాల బాటలో ఉన్నాయనే నెపంతో పల్లెవెలుగు బస్సులను రద్దుచేయడం అన్యాయమని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.దామోదరరావు అన్నారు. సోమవారం ఎన్జీవో హోంలో జరిగిన ఎంప్లాయీస్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,500 మంది కార్మికులను తొలగించడానికి సన్నాహాలు చేస్తున్నారని, ఇది సరికాదన్నారు.

రాష్ట్రం మొత్తం మీద 700 మంది కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఈనెల 28 నుంచి అన్ని డిపోలను సందర్శించి, ఆయా డిపోల పరిధిలోగల సమస్యలను గుర్తించడం జరుగుతుందన్నారు. అనంతరం స్థానిక యూనియన్ నాయకులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ సెక్రటరీ పి.భానుమూర్తి, రీజనల్ సెక్రటరీ ఎ.సురేష్‌నాయుడు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు షేక్ రజాక్, డిపో సెక్రటరీ వీవీ రావు, అధ్యక్షులు దేముడు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.దామోదరరావు

మీకోసంకు విశేష స్పందన


మీకోసంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీవో సూర్యారావు

నర్సీపట్నం రూరల్: మీకోసంలో వచ్చే దరఖాస్తులపై సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీవో సూర్యారావు అన్నారు. సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసంలో అర్జీదారుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. మున్సిపాలిటీ పరిధిలోని కొత్తంపూడికి చెందిన సుర్ల విజయలక్ష్మి తాను తీసుకున్న అప్పు బకాయి తీర్చలేదనే నెపంతో నీలంపేటకు చెందిన నిరంజన్, ధనలక్ష్మిలు దాడి చేశారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. అలాగే గొలుగొండ మండలం కసిమిలో శ్రీసీతారామ శ్రమశక్తి సంఘం భవనాన్ని తొలగించాలని పలువురు గ్రామస్థులు దరఖాస్తు చేశారు. అలాగే మర్రిపాలెంలో అన్నదమ్ముల భూసమస్యను పరిష్కరించాలంటూ వినతిపత్రాలు అందాయి. అలాగే పెన్షన్లు, రేషన్‌కార్డులు తదితర సమస్యలపై పలువురు వినతిపత్రాలు సమర్పించారు.

హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి

నర్సీపట్నం: నర్సీపట్నంలోని వసతిగృహాల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు సోమవారం ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారి ప్రకాశరావుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.నాగరమణ, ఎ.రాజ్‌కుమార్ మాట్లాడుతూ వసతిగృహాలలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మినరల్ వాటర్ సదుపాయం కల్పించాలని, బీసీ బాలికల ప్రీ మెట్రిక్ హాస్టల్‌లో రన్నింగ్ వాటర్ సదుపాయం కల్పించాలన్నారు. వసతిగృహ విద్యార్థులందరికీ దోమ తెరలు ఇవ్వాలని, ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించాలని, హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించి ఇవ్వడంతోపాటు మెస్‌చార్జీలు పెంచాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

నేడు పింఛన్‌దారుల సమావేశం

మాకవరపాలెం: మండలంలోని తామరం గ్రామంలో పింఛన్‌దారుల సమావేశం నిర్వహిస్తున్నట్టు పింఛన్‌దారుల సంఘం మండల అధ్యక్షుడు కె.రామారావు తెలిపారు. గ్రామంలో రంగరాజు ఇంటి వద్ద వైద్య శిబిరాన్ని కూడా నిర్వహిస్తున్నామన్నారు. పింఛన్‌దారులు అందరూ హాజరుకావాలని కోరారు.

శిథిలావస్థలో అంగన్‌వాడీ కేంద్రం


అమ్మపేటలో శిథిలస్థితికి చేరిన భవనంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రం

గొలుగొండ: అంగన్‌వాడీ భవన నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. ఇప్పటికే నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల భవనాలు శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు కూలుతుందోనని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో అమ్మపేట అంగన్‌వాడీ కేంద్రానికి భవనం లేకపోవడంతో ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్నారు. దీంతో రెండేళ్లగా ఆభవనం శిథిలావస్థకు చేరడంతో నూతనంగా అంగన్‌వాడీ భవన నిర్మాణానికి రూ.ఆరు లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో భవన నిర్మాణ పనులు రెండేళ్లగా సాగుతూనే ఉన్నాయి. కానీ పనులు పూర్తి కాలేదు. సంబంధితాధికారులు, పాలకులు భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

పాడి రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి

ఎంపీపీ సన్యాసిదేముడు

నాతవరం: రైతులు పాడి పరిశ్రమను అభివృద్ధిచేసి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఎంపీపీ సింగంపల్లి సన్యాసిదేముడు కోరారు. సోమవారం ఇక్కడ ఊరూరా పశుగ్రాసక్షేత్రాలపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం పొలాల్లో పశుగ్రాసం పెంచడానికి వెలుగు అధికారులు స్త్రీనిధి నుంచి ఒక్కొక్కరికి పదివేలు రుణం ఇస్తున్నట్టు చెప్పారు. ఎకరా పొలంలో గడ్డిపెంచేందుకు ప్రభుత్వం రూ.40వేలు ఇస్తుందన్నారు. మండలంలో 22 మంది రైతులను ఎంపిక చేసి 32 ఎకరాలలో గడ్డి పెంచడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. జడ్పీటీసీ సభ్యుడు కరక సత్యనారాయణ మాట్లాడుతూ పశుసంవర్ధకశాఖ అధికారులు, డీఆర్‌డీఏ అధికారులు సమన్వయంతో పనిచేసి గడ్డి పెంపకానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ వైద్యాధికారిణి కె.పుష్ప, వెలుగు ఏపీఎం మంగ తెలిపారు.


రైతులకు చెక్కులు అందిస్తున్న ఎంపీపీ సన్యాసినాయుడు

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శిగా ఎల్‌వీ రమణ



నర్సీపట్నం: ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శిగా నర్సీపట్నంకు చెందిన ఎల్‌వీ రమణ నియామకం అయ్యారు. ఆదివారం విశాఖపట్నం పోర్టు లేబర్ యూనియన్ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా సమితి సభ్యులుగా రొంగలి రామలక్ష్మి, చింతల భ్రమరాంబ, రెడ్డి రాజుబాబు, డి.సహదేముడులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఎల్‌వీ రమణ మాట్లాడుతూ అసంఘటిత కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేసి సంఘాన్ని బలోపేతం చేస్తామన్నారు.

బంజరు భూముల సాగుదారులకు పట్టాలివ్వాలి

రావికమతం: మండలంలోని డిడ్డి, బాదనపాడు, పొన్నవోలు, జి.చీడిపల్లి రెవెన్యూ పరిధిలో ఏళ్ల తరబడి బంజరు భూములను సాగుచేసుకొంటున్న నిరుపేదలకు పట్టాలివ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం నాయకులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అంతకు ముందు తహసీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ జరిపారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శివలంక కొండలరావు మాట్లాడుతూ, డిడ్డి, బాదనపాడు రెవెన్యూ పరిధిలో 40 మంది రైతులు ఎన్నో ఏళ్లగా భూములను సాగుచేసుకొంటున్నా నేటికీ వారికి పట్టాలు ఇవ్వలేదన్నారు.

ఆంధ్రజ్యోతి
పాయకరావుపేట
4
విశాఖపట్నం। మంగళవారం, 1 ఆగస్టు 2017
పాయకరావుపేట । నక్కపల్లి । కోటవురట్ల । ఎస్.రాయవరం

పాయకరావుపేట మండలం ఫోన్ నెంబర్లు

పాయకరావుపేట పోలీస్ స్టేషన్	: 08854 254044
ఎంపీడీవో కార్యాలయం	: 9441953611
తహసీల్దార్ కార్యాలయం	: 9441836336
వెలుగు ఏపీఎం	: 9866074067

సినిమా గైడ్

గౌతమ్ : నిన్ను కోరి
సూర్యమహల్ : వాసుకి
సాయిమహల్ : గౌతమ్‌నంద
లక్ష్మి (ఏసి) : ఫిదా


మాట్లాడుతున్న రాఘవేంద్రరావు


మహాజన సభకు హాజరైన సభ్యులు

2020 నాటికి రూ.6 వేల కోట్ల వ్యాపార లక్ష్యం

విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రాఘవేంద్రరావు

పాయకరావుపేట : విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ 2020 నాటికి 6 వేల కోట్ల రూపాయల వ్యాపార లక్ష్యం సాధించేలా కృషి చేస్తున్నామని బ్యాంక్ చైర్మన్ చలసాని రాఘవేంద్రావు తెలిపారు. సోమవారం తుని రైల్వే కల్యాణమండపంలో జరిగిన తుని శాఖ సభ్యుల మహాజన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంక్ 45 శాఖల ద్వారా ఖాతాదారులకు సేవలు అందిస్తూ రూ.4,260 కోట్ల వ్యాపార లావాదేవీలతో దినదినాభివృద్ధి చెందుతుంద న్నారు. 2020 నాటికి రూ.3,500 కోట్ల డిపాజిట్లు సేకరించి, రూ.2,500 కోట్ల రుణాలు ఇచ్చి స్థాయికి చేరుకునేలా కృషి చేస్తున్నామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న 45 బ్యాంకు శాఖలకు మరో ఐదు శాఖలు పెంచేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఏటా బ్యాంకు షేరు హోల్డర్లకు డివిడెండ్లు ఇవ్వడంతోపాటు, వారి సంక్షేమానికి పలు కార్యక్రమాలు చేపడుతు న్నామన్నారు. చదువులో ప్రతిభ కనబరు స్తున్న షేరు హోల్డర్ల పిల్లల్లో పలువురికి ఏటా బ్యాంకు తరపున నగదు ప్రోత్సాహకాన్ని అందజేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నామని చెప్పారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రావు వెంకట జగ్గారావు, నామన కామరాజు, స్థానిక బీఎం ఎల్.శ్రీనివాసరావు, షేరు హోల్డర్లు పాల్గొన్నారు.

1.5 లక్షల టన్నుల చెరకు క్రషింగ్ లక్ష్యం

- 34 లక్షల ఒంటికన్ను మొక్కలు పంపిణీ
- తాండవ షుగర్స్ ఎండీ వి.ఎస్.నాయుడు



పాయకరావుపేట : తాండవ చక్కెర కర్మాగారంలో ఈ ఏడాది 1.5 లక్షల టన్నుల చెరకు క్రషింగ్ లక్ష్యంగా నిర్ణయించామని తాండవ షుగర్స్ ఎండీ వి.సన్యాసినాయుడు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ మేరకు మొక్కతోటకు 34 లక్షల ఒంటి కన్ను మొక్కలు పంపిణీ చేసినట్టు చెప్పారు. ఈ ఏడాది తాండవ ఫ్యాక్టరీ పరిధిలో 1.4 లక్షల టన్నుల చెరకు సరఫరాకు రైతులతో అగ్రిమెంట్ చేసుకోగా ఇప్పటి వరకు 2 వేల ఎకరాల్లో మొక్కతోట, 3,500 ఎకరాల్లో కార్శితోట సాగవుతోందన్నారు. తుంపాల ఫ్యాక్టరీ పరిధిలోని వెంకటపాలెం, అనకాపల్లి గేటు, కూడ్రం, నర్సింగపల్లి, తాళ్లపాలెం గ్రామాల నుంచి మరో 15 వేల టన్నుల చెరకు సరఫరాకు ఆయా గ్రామాల రైతులతో అగ్రిమెంట్ చేసు కున్నామన్నారు. ఈ ఏడాది వాతా వరణం అను కూలించి రైతులు అధిక దిగుబడి సాధిస్తే ఆ మేరకు ఎక్కువ చెరకు క్రషింగ్ చేసేందుకు ఫ్యాక్టరీ సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ ఏడాది అధిక దిగుబడి నిచ్చే విత్తనంతో ఒంటి కన్ను విధానం ద్వారా అభివృద్ధి చేసిన 34 లక్షల మొక్కలను రైతులకు సరఫరా చేశామన్నారు. ఫ్యాక్టరీలో రూ.6.50 కోట్లతో ఏర్పాటుచేసిన ఆటోమేషన్ సిస్టమ్ ఈ ఏడాది క్రషింగ్ సీజన్‌లో పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చే అవకాశమున్నందున చెరకు ఉత్పత్తిలో వృథా గణనీయంగా తగ్గి మరింత మెరుగైన రికవరీ సాధించే అవకాశముందని అన్నారు. మార్కెట్‌లో పంచదార ధరకూడా ఆశాజనకంగా ఉన్నందున ఫాక్టరీ నష్టాల నుంచి గట్టెక్కే అవకాశం కూడా ఉందని ఎండీ వి.ఎస్.నాయుడు తెలిపారు.

మంత్రి లోకేష్ దృష్టికి నియోజకవర్గ సమస్యలు


మంత్రి లోకేష్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిత

పాయకరావుపేట : రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ దృష్టికి పాయకరావుపేట నియోజకవర్గంలోని పలు సమస్యలను తీసుకు వెళ్లినట్టు ఎమ్మెల్యే వంగలపూడి అనిత తెలిపారు. సోమవారం అమరావతిలో మంత్రి లోకేష్‌ని కలిసి సమస్యలు పరిష్క రించాలని కోరారు. ఉద్దండపురం పైలెట్ ప్రాజెక్టు పనులు మరింత వేగ వంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, కాలువలు నిర్మాణానికి మరిన్ని నిధుల మంజూరుతోపాటు నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల్లో వందశాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరినట్టు చెప్పారు. వీటిపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే అనిత తెలిపారు.

పారదర్శకంగా మరుగుదొడ్ల మంజూరు


మాట్లాడుతున్న ఎంపీడీఓ సుబ్బలక్ష్మి

కోటవురట్ల: స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్ల మంజూరు పారదర్శకంగా జరుగుతుందని ఎంపీడీవో సుబ్బలక్ష్మి తెలిపారు. సోమవారం స్థానిక మండల ప రిషత్ సమావేశమందిరంలో సర్పంచ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎన్ని కుటుంబాలకు మరుగుదొడ్లు ఉన్నాయి? ఇంకా ఎన్ని కుటుంబాలకు అవసరం ఉన్నాయో క్షేత్ర స్థాయిలో పరిశీలించాలన్నారు. అర్హులంద రికీ మరుగుదొడ్లు మంజూరు చేయాలని చెప్పారు. అర్హుల ఎంపికలో అధికారులకు సహకరించాలని ఆమె కోరారు. డీఆర్‌పీ అనంతలక్ష్మి మాట్లాడుతూ ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా బిల్లులు మంజూరవుతాయని తెలిపారు. మండలంలో ఆక్రాహెబ్‌పేట, చినబొడ్డేపల్లి గ్రామాల మినహా మిగతా అన్ని గ్రామాల్లో మరుగుదొడ్ల పర్యవేక్షణ బాధ్యత ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులదే అని చెప్పారు. ఏఈ వంశీప్రియ మాట్లాడుతూ పాత మరుగుదొడ్లు చూపిస్తే పేమెంట్లు ఇవ్వడం జరగదని ఆమె తెలిపారు. ఆన్‌లైన్‌లో పేరు న మోదయిన వారికే మాత్రమే బిల్లులు మంజూరు చేస్తా మని చెప్పారు. సమావేశంలో ఈవోపీఆర్‌డీ ప్రభాకర్, ఉపాధి హామీ పథకం ఏపీవో నాగరాజు పాల్గొన్నారు.

సంపూర్ణ అక్షరాస్యత సాధనకు కృషి

కోటవురట్ల: మారుమూల గ్రామాల్లో సంపూర్ణ అక్షరా స్యత సాధనకు గ్రామ కో-ఆర్డినేటర్లు కృషి చేయాలని ఎంపీడీవో సుబ్బలక్ష్మి పిలుపునిచ్చారు. సోమవారం జరి గిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాత్రి సమయంలో ఉపాధి కూలీలకు చదువు చెప్పి వారిని సంపూర్ణ అక్షరా స్యులుగా చేయాలని సూచించారు. డ్వాక్రా సంఘ సభ్యు లకు ఇప్పటికీ సంతకాలు రాని వారు చాలామంది ఉన్నార ని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ కో-ఆర్డినేటర్లు కేవలం జీతాలకే పరిమితం కాకుండా చిత్తశుద్ధితో బోధిం చాలన్నారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్‌డీ ప్రభాకర్, మండల కో-ఆర్డినేటరు ఎరుకునాయుడు పాల్గొన్నారు.

మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలి

పాయకరావుపేట : తరతరాలుగా సముద్రంలో వేటే జీవనాధారం చేసుకుని తీర ప్రాంతంలో ఉంటూ కనీస అభివృద్ధికి నోచుకోని మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని పలువురు మత్స్యకార నాయకులు డిమాండ్ చేశారు. అఖిల భారత కాసాహెబ్ మహ ఆంధ్రప్రదేశ్ మత్స్యకార సంఘం ఢిల్లీలోని ఆగస్టు 2,3 తేదీల్లో చేపట్టనున్న ఆందోళనలో పాల్గొనేందుకు పాయకరావుపేట, తుని నియోజకవర్గాల నుంచి 70 మంది మత్స్యకార నాయకులు సోమవారం తుని రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక మత్స్యకార నాయకులు చోడిపల్లి శ్రీనివాసరావు, బొంది కాశీవిశ్వనాథం తదితరులు మాట్లాడుతూ దేశంలో పలు రాష్ట్రాల్లో అమలవుతున్నట్టుగా ఇక్కడ కూడా మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. 50 ఏళ్లు నిండిన మత్స్యకారుడికి వృద్ధాప్య పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఢిల్లీకి వెళ్లినవారిలో మత్స్యకార నాయకులు యజ్జల రాజు, గరికిన జగన్నాథం, రమణ, గుర్రయ్య, కొండలరావు, తదితరులున్నారు.

బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు సన్మానం


సన్మాన గ్రహీతలు

నక్కపల్లి : మండలంలోని నక్కపల్లి, వేంపాడు, జానకయ్యపేట హైస్కూళ్లలో పని చేస్తూ వేరే ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన హె చ్ఎంలు, పలువురు ఉపాధ్యాయులను విద్యా ర్థులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సోమవారం ఘనంగా సత్కరించారు. నక్కప ల్లి హైస్కూల్‌లో హెచ్ఎంగా పనిచేసి బదిలీ పై వెళ్లిన వీవీ కృష్ణారావును తెలుగు పండిట్ ఎన్‌వీఎస్ ఆచార్యులు, ఉపాధ్యాయులు లక్ష్మీ నారాయణ, ఎల్‌జీ నాయుడు, భవానీ, ఈశ్వరరావు, సత్తిబాబు తదితరులు దుశ్శాలు వలతో సత్కరించి జ్ఞాపికలను బహూకరిం చారు. వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో గత 8 ఏళ్లుగా పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను హెచ్ఎం రాచకొండ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెదలు చినపేర్రాజు, క్షత్రియ యూత్ అధ్యక్షుడు టీఎస్ఎన్‌రాజు తదితరులు పాల్గొన్నారు. జానకయ్యపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల హెచ్ఎం వేమగిరి నూకరాజు, టీచర్ వి.పద్మావతికి బదిలీ కావడంతో వారిని ఎంఈవో డీవీడీ ప్రసాద్ ఘనంగా సత్కరిం చారు. ఆ పాఠశాల ఉపాధ్యాయులు మాట్లా డుతూ హెచ్ఎం వేమగిరి , టీచర్ పద్మావతి అందించిన సహకారం, టెన్త్‌లో ఉత్తమ ఫలి తాలు సాధించడంలో చేసిన కృషిని కొనియా డారు.

ఏడు డంపింగ్ యార్డుల అభివృద్ధి

ఎంపీడీఓ సాంబశివరావు


మాట్లాడుతున్న ఎంపీడీఓ

పాయకరావుపేట : మండలంలో ఏడు డంపింగ్ యార్డుల అభివృద్ధి చేసి వినియో గంలోని తీసుకురానున్నట్టు ఎంపీడీఓ ఎ.వి.సాంబశివరావు తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో ఈఓపీఆర్డీ పి.వెంకటనారాయణ, సాలిడ్ వేస్ట్ మేనేజ మెంట్ ప్రాజెక్టు డీటీఎం చిన్నారావు తదితరులతో సమావేశమై మండలంలో డంపింగ్ యార్డుల నిర్మాణాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పాయకరావుపేట మండలంలోని 24 పంచాయతీల్లో 16 గ్రామాల్లో డంపింగ్ యార్డుల ఏర్పాటుకు రెవెన్యూశాఖ స్థలాలు కేటాయించిందన్నారు. వీటిలో పాయకరావుపేట, మంగవరం, మాసాహెబ్ పేట, పి.ఎల్.పురం, రాజవరం, కేశవరం, పాల్మన్‌పేట పంచాయతీల్లో స్థలాలు అనుకూలంగా ఉన్నందున వాటిలో డంపింగ్ యార్డుల ఏర్పాటు చేయడం జరుగుతోం దన్నారు. పాయకరావుపేట పట్టణంలో ఏర్పాటు చేస్తున్న సాలిడ్ వేస్ట్ మేనేజిమెంట్ ప్రాజెక్ట్‌లో పాక నిర్మించినట్లు చెప్పారు. పాకలో తడి చెత్త, పొడి చెత్తను నిల్వ చేసేందుకు కుండీలు ఏర్పాటు చేయడం తోపాటు పరిసరాల్లో ఉన్న తొలగించి చుట్టూ ప్రహరీ నిర్మాణానికి అంచనాలు తయారు చేస్తున్నామన్నారు. త్వరలో పనులు చేపట్టి త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మిగిలిన ఆరు పంచాయతీల్లో స్థలాలను లెవిలింగ్ పనులు జరుగుతున్నాయని, త్వరలో షెడ్లు, కుండీలు ఏర్పాటు చేయడంతోపాటు యార్డు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమావేశంలో పాయకరావుపేట పంచాయతీ ఈఓ ఎం.వి.ఎస్.లవరాజు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ఎలమంచిలి
4
విశాఖపట్నం । మంగళవారం, 1 ఆగస్టు 2017
ఎలమంచిలి । అచ్యుతాపురం। మునగపాక । రాంబిల్లి

సినిమా గైడ్

సీతాచిత్రమందిర్ - దండుపాళ్యం-2
తులసీ చిత్రమందిర్ - నిన్నుకోరి
పరమేశ్వరి - పటేల్...ఎస్ఐఆర్

ఇక రేషన్ కార్డే ఆదాయ ధ్రువపత్రం

ఎలమంచిలి: రెవెన్యూ పాలనా విధానంలో ప్రభుత్వం సమూల మార్పులు తీసుకు వస్తోంది. ఇందులో భాగంగా రెవెన్యూ ధ్రువ పత్రాల జారీ విధానాన్ని ప్రక్షాళన చేస్తోంది. నిరుపేద వర్గాల ప్రజలకు రేషన్‌కార్డును ఆదాయ ధ్రువ పత్రంగా ఖరారు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో అన్ని వర్గాల ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉపకార వేతనాలు, రాయితీలు పొందేందుకు ఆదాయ ధ్రువ పత్రమే కొలమానంగా ఉండేది. ఇది ఆసరాగా చేసుకుని గతంలో కొంతమంది రెవెన్యూ సిబ్బంది పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేసే తీరును ప్రభుత్వం గుర్తించింది. దీంతో సులభంగా ఉండేలా రేషన్ కార్డునే ఆదాయ ధ్రువపత్రంగా గుర్తిస్తూ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏటా విద్యాలయాలు ప్రారంభం నుంచి విద్యార్థులు రెవెన్యూ కార్యాలయాలు, మీ సేవ కేంద్రాలు చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వచ్చేది. ఆదాయ ధ్రువపత్రం కోసం రేషన్ కార్డును జతచేయాల్సి వచ్చేది. ఈ ధ్రువపత్రం పొందాలంటే తొలుత వీఆర్వో, ఆర్ఐ, అనంతరం తహసీల్దార్ సంతకాలు చేయించుకుని కంప్యూటరీకరణ ముగించుకుని మీసేవ కేంద్రాలకు వచ్చేది. ఆ తరువాత వారు లబ్ధిదారుడికి జారీ చేసేవారు. ఈతతంగం అంతా పూర్తయ్యేసరికి నాలుగు రోజుల నుంచి పక్షం రోజులు గడువు పట్టేది. ఒకవేళ అధికారులు అందుబాటులో లేకపోతే మరింత సమయం పట్టేది. అన్ని అవసరాలకు పేదలకు ఆదాయ ధ్రువ పత్రమే కొలమానం కావడంతో దానిని సంపాదించడానికి లబ్ధిదారులు నానా హైరానా పడాల్సి వచ్చేది. ఇప్పుడా పరిస్థితులకు స్వస్తి పలుకుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో అన్ని వర్గాల ప్రజల్లో ముఖ్యంగా విద్యార్థుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.



రేషన్ కార్డు

రేషన్ కార్డు ఉంటే చాలు

వై.అప్పలరాజు, తహసీల్దార్



ఆదాయ ధ్రువపత్రం అవసరం ఉన్న వారు రేషన్ కార్డును వినియోగిస్తే సరిపోతుంది. ఆదాయ ధ్రువపత్రానికి బదులుగా రేషన్‌కార్డును కొలమానంగా గుర్తిస్తూ ప్రభుత్వం ఇటీవల ఆదేశాలిచ్చింది.

ఆక్రమిత పాఠశాల స్థలాన్ని పరిశీలించిన ఎంఈవో



ప్రైవేటు వ్యక్తులు చదును చేసిన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో పద్మావతి

మునగపాక: మునగపాక శ్రీరామనగర్ కాలనీలో మెయిన్‌రోడ్డు పక్కన ఉన్న ప్రభుత్వ పాఠశాల స్థలం ఆక్రమణకు గురికావడంతో ఆ స్థలాన్ని ఎంఈవో ఎస్ఎస్ పద్మావతి సోమవారం పరిశీలించారు. ప్రైవేట్ వ్యక్తులు చదును చేసిన స్థలాన్ని పరిశీలించి అనంతరం పాఠశాల భవనాలను కూడా పరిశీలించారు. స్థానిక యువకులు ఈసందర్భంగా ఆమెతో మాట్లాడుతూ పూర్వం పాఠశాల ఏర్పాటు కోసం కొంతమంది పెద్దలు లిఖితపూర్వకంగా ఈ స్థలాన్ని పాఠశాలకు కేటాయిస్తూ రాసిన దస్తావేజులను ఆమెకు చూపించారు. పాఠశాల తరలించే ముందు లక్షా 50వేల రూపాయలతో నిర్మించిన బాత్‌రూమును కూడా ఆమె పరిశీలించారు. ఆక్రమితదారుడిగా చెబుతున్న వ్యక్తి వద్ద భూమికి సంబంధించిన పత్రాలున్నాయని చెప్పారని వాటిని పరిశీలించిన తరువాత రెవెన్యూ సిబ్బందితో సమీక్షించి తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

నిరుపేద కుటుంబాలను ఆదుకుంటున్న చంద్రన్న బీమా



బీమాను అందజేస్తున్న సర్పంచ్ కనకలప్పారావు

మునగపాక: నిరుపేద కుటుంబాలను ఆదుకోవడానికి చంద్రన్న బీమా ఉపయోగపడుతుందని సర్పంచ్ సుందరపు వెంకట కనకలప్పారావు అన్నారు. ఇటీవల సుందరపు నీలకంఠస్వామి మృతి చెందడంతో చంద్రన్న బీమా పథకం కింద తక్షణ సహాయం కింద వచ్చిన ఆర్థిక సహాయాన్ని సుందరపు నీలవేణికి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ యజమాని మృతి చెందినప్పుడు అతని కుటుంబం వీధిన పడకుండా ఈ బీమా ఉపయోగపడుతుందన్నారు. సుందరపు తాతాజీ పాల్గొన్నారు.

సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిని ఏర్పాటుచేయాలని వినతి

అచ్యుతాపురం: అచ్యుతాపురంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ఏర్పాటుచేయాలని రీజనల్ జాయింట్ డైరెక్టర్‌కి సీటీయూ నాయకులు సోమవారం వినతి పత్రాన్ని ఇచ్చారు.ప్రస్తుతం అచ్యుతా పురంలో ఇఎస్ఐ ఆస్పత్రి ఉన్నప్పటికీ సరైన సదుపాయాలు లేవు. వారానికి మూడు రోజులు మాత్రమే వైద్యులు అందుబాటులో ఉంటున్నారు. రక్త పరీక్షలు నిర్వహించడంలేదు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న అచ్యుతాపురంలో కార్మికుల సంఖ్య పెరిగినందున ఇక్కడ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ఏర్పాటుచేయాలని వీరు వినతి పత్రంలో పేర్కొన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జి. కోటేశ్వరరావు, కార్యదర్శి రొంగలి రాము, గనిశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

యాంత్రీకరణతో వరి సాగు లాభదాయకం

రాంబిల్లి: యాంత్రీకరణతో వరిసాగు లాభదాయకమని బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం చైర్మన్ బి.శ్రీరామమూర్తి అన్నారు. సోమవారం నారాయణపురంలో బీసీటీ కేవీకే ఆధ్వర్యంలో నిర్వహించిన యంత్రంతో వరినాటే విధానాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయంలో శ్రమ,ఖర్చు తగ్గించుకునేందుకు యాంత్రీకరణ తప్పనిసరిగా పాటించాలన్నారు. పెరుగుతున్న కూలీల కొరత, ఖర్చు,శ్రమను తగ్గించుకునేందుకు యంత్రాల వాడకం తప్పనిసరన్నారు. బీసీటీ కేవీకే ఆధ్వర్యంలో నారాయణపురం, మామిడివాడ, దిమిలి, కట్టుబోలు, కుమ్మరాపల్లి, మురకాడ గ్రామాల్లోని సుమారు 120 ఎకరాల్లో వరి ఉడుపు యంత్రంతో రైతుల భాగస్వామ్యంతో నాటు వేయనున్నట్టు ఆయన తెలిపారు. సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శైలజా కుర్రా మాట్లాడుతూ ఉడుపు యంత్రానికి తగ్గట్టుగా వరి విత్తనాన్ని చావనారు వేసే పద్ధతిలో ఇప్పటికే నారుమళ్ల సిద్ధమయ్యాయన్నారు. నారుమడి చేయడానికి, వరినాట్లు వేయడానికి ఎకరాకు రూ.3,300 నుంచి రూ.3,500 వరకు ఖర్చవుతుందన్నారు. ఆరు గ్రామాల్లోని 24 మంది రైతులకు చెందిన 120 ఎకరాల్లో బీసీటీ కేవీకే ద్వారా యంత్రంతో వరి ఉడుపులు చేస్తున్నామన్నారు.యాంత్రీకరణ శాస్త్రవేత్త శ్రీకాంత గౌడ మాట్లాడుతూ ఈయంత్రంతో నాట్లు వేయడం ద్వారా మొక్కల మధ్య దూరం,నాటే లోతు నేలను బట్టి మార్చుకునే వీలుంటుందన్నారు. సస్యరక్షణ శాస్త్రవేత్త బి.నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ రైతులు ఈపద్ధతిలో నాట్లు వేసుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారన్నారు.బి.సత్యన్నారాయణ, పి.గణేష్ పొలంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయ వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీపీ పదవికి లక్ష్మీనాగరత్నం రాజీనామా

ఇన్‌చార్జి ఎంపీపీగా వైస్ ఎంపీపీ అనిత

రాంబిల్లి: రాంబిల్లి మండల ఎంపీపీగా మూడేళ్లపాటు బాధ్యతలు నిర్వహించిన వి.లక్ష్మీనాగరత్నం సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని విశాఖలోని జడ్పీ సీఈవోకు, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబుకు అందజేశారు. ఇన్‌చార్జి ఎంపీపీగా వైస్ ఎంపీపీ కె.అనిత బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీవో నిర్మల మాట్లాడుతూ రాంబిల్లి మండలాన్ని మూడేళ్ల కాలంలో ఎంపీపీ దంపతులు లక్ష్మీనాగరత్నం, దినబాబులు ఊహించని విధంగా అభివృద్ధి చేశారన్నారు. వీరు అభివృద్ధికి చిరునామాగా నిలుస్తూ పాలకులు, అధికారులు, ప్రజల అభిమానాలను మెండుగా సంపాదించుకున్నారన్నారు. తాజా మాజీ ఎంపీపీ లక్ష్మీనాగరత్నం మాట్లాడుతూ మూడేళ్లపాటు మండలంలోని అన్ని పంచాయతీల్లో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అనంతరం ఇన్‌చార్జి ఎంపీపీ దంపతులు అనిత, తిరుపతిరావు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి లాలం తాతబాబు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎంపీపీ దంపతులు లక్ష్మీనాగరత్నం, దినబాబులను సత్కరించారు. ఎంపీపీ దంపతులు అధికారులను మెమెంటోలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు వి.దినబాబు, టీడీపీ మండల నాయకులు కె.తిరుపతిరావు,లాలం తాతబాబు, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఎంపీపీ దంపతులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు,అధికారులు

ఆదర్శ పౌరులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయుడే

ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు

మునగపాక: ఆదర్శ పౌరులను తీర్చిదిద్దే గొప్ప సేవకుడు ఉపాధ్యాయుడేనని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు. మండలంలోని వాడ్రాపల్లి ప్రాథమిక పాఠశాలలో పదవీ విరమణ పొందిన మొల్లేటి సత్యనారాయణ దంపతులను సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు. జన్మభూమి కమిటీ సభ్యుడు మళ్ల వరహా నరసింగరావు, మాజీ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమానికి ఎంపీపీ ఆడారి మంజు సభాధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రమేష్‌బాబు మాట్లాడుతూ కొంతమందికి ఏరంగంలో ఉన్నా సేవాభావం కొనసాగుతుందన్నారు. అలాగే సత్యనారాయణ తన సేవను ఉపాధ్యాయ వృత్తిలో కూడా కొనసాగించారన్నారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మాట్లాడుతూ అన్ని ఉద్యోగాల్లోకి అవినీతి లేని ఏకైక ఉద్యోగం ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయుడికి తన వద్ద చదువుకున్న విద్యార్థి ఉన్నతులైనప్పుడు ఆఉపాధ్యాయుడికి కలిగే ఆనందం వర్ణించలేనిదన్నారు. అనంతరం సత్యనారాయణ దంపతులను వివిధ మండలాలు, గ్రామాల నుంచి వచ్చిన వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు భీమరశెట్టి శ్రీనివాసరావు, పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు మద్దాల వీరునాయుడు, కొయిలాడ రాంబాబు, మాజీ ఎంపీపీ కొయిలాడ వెంకట్, కొయిలాడ దశావతారం, మళ్ల శేషుబాబు, దొక్కా నాగభూషణం, కె.వీరరాజశేఖర్, కాండ్రేగుల నాయుడు, కె.రామనాగేశ్వరరావు, మారిశెట్టి వెంకటరమణ, ఉల్లింగల గోవింద పాల్గొన్నారు.



పదవీ విరమణ చేసిన సత్యనారాయణ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

టీడీపీ జిల్లా అధికార ప్రతినిధిగా 'మొల్లేటి'

మునగపాక: తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా మొల్లేటి సత్యనారాయణను ఎంపిక చేసినట్టు టీడీపీ విశాఖ రూరల్‌జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు తెలిపారు. సోమవారం మండలానికి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటివరకు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి పదవీ విరమణచేసిన మొల్లేటి సత్యనారాయణ సేవలను తెలుగుదేశంపార్టీ ఉపయోగించుకోవాలని నిర్ణయించినట్టు తెలిపారు. గతంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా, తెలుగునాడు టీచర్స్ యూనియన్ ప్రతినిధిగా సత్యనారాయణ చేసిన సేవలను గుర్తించి ఈ పదవి అప్పగిస్తున్నట్టు ఆయన తెలిపారు.

రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం

అచ్యుతాపురం రూరల్: మండలంలోని పెదపాడు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా చేసి పదవీ విరమణ పొందిన ఆడారి దక్షిణామూర్తిని ఎంపీపీ చేకూరి శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఇవ్వడానికి పునాది వేసేది ఉపాధ్యాయులేనన్నారు. దక్షిణామూర్తి దంపతులకు జ్ఞాపికను ఇచ్చి సన్మానించారు.జడ్పీటీసీ సభ్యుడు జనపరెడ్డి శ్రీనివాసరావు, ఎంపీడీవో బలరాం, ఎంఈవో దేవరాయల్, రిటైర్డ్ ఉపాధ్యాయులు రమణ మాస్టారు పాల్గొన్నారు.

మీ-కోసంలో మూడు అర్జీలు

కశింకోట : ఇక్కడి తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీ- కోసం కార్యక్రమంలో మూడు అర్జీలు అందినట్టు ఇన్‌చార్జి తహసీల్దార్ కేవీఎస్ఎస్ ప్రసాద్ తెలిపారు. వీటిలో పింఛన్ కోరుతూ ఒకటి, హౌసింగ్‌కు సంబంధించి ఒకటి, బయ్యవరంలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని కోరుతూ ఒక ఫిర్యాదు అందిందన్నారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర- నిన్నుకోరి
శ్రీసత్య - దిగ్బంధన
రాజా - వాసుకి
షిర్డీసాయి - దువ్వాడ జగన్నాథం (డీజే)
పర్తిసాయి- ఫిదా
రామచంద్ర : గౌతమ్‌నంద
శ్రీసత్యనారాయణ స్క్రీన్ 2 : గౌతమ్‌నంద

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

రూరల్ సీఐ రామచంద్రరావు


పాఠశాలలో మొక్కలు నాటుతున్న పోలీసులు

కశింకోట : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అనకాపల్లి రూరల్ సీఐ రామచంద్రరావు కోరారు. కశింకోట రెండో నంబరు ప్రాథమిక పాఠశాలలో సోమవారం యాభై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ఆవరణ ఆహ్లాదకరంగా ఉంటే విద్యార్థులు చదువుకోవడానికి వీలుంటుందన్నారు. సొంత ఖర్చుతో మొక్కలు అందించిన ఎస్ఐ మధుసూదనరావును అభినందించారు. ఎస్ఐ మధుసూదనరావు మాట్లాడుతూ కశింకోట పోలీసు స్టేషన్ ఆధ్వర్యంలో వివిధ చోట్ల 500 మొక్కలు నాటనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వరలక్ష్మి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి రూరల్ : మారేడుపూడిలో సోమవారం వనం- మనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పంచాయతీ ఆవరణలో సుమారు 70 వివిధ రకాల మొక్కలను సర్పంచ్ ఈగల నూకరత్నం తదితరులు నాటారు. గ్రామ పెద్దలు ఈగల కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి ప్రసాదరావు, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


మారేడుపూడి పంచాయతీ ఆవరణలో..

విద్యార్థులకు యూనిఫారం పంపిణీ



అనకాపల్లి రూరల్ : గొలగాం పంచాయతీ కొత్తతలారివానిపాలెం మండల పరిషత్ పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు సోమవారం యూనిఫారం అందజేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకురాలు తానాపతి సరస్వతి తన సొంత నిధులు వెచ్చించి యూనిఫాంతో పాటు బెల్టులు, ఐడీ కార్డులు, టైలు సమకూర్చారు. సర్పంచ్ చీకటి రాంబాబు, హెచ్ఎం రెడ్డి నారాయణరావు, తలారి కాశినాయుడు, తానాపతి అప్పారావు, మింది శివకుమార్ పాల్గొన్నారు.

కిడ్నీ బాధిత గ్రామాలకు శుద్ధి జలాలు అందించాలి

అనకాపల్లి టౌన్ : మండలంలోని మొండిపాలెం, మామిడిపాలెం, రొంగలివానిపాలెం గ్రామాల్లో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న గ్రామస్థులను తక్షణమే ఆదుకోవాలని ప్రజా రాజకీయ వేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్‌బాబు కోరారు. ఈ మేరకు ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారి సత్యనారాయణకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఒక్క మొండిపాలెంలోనే గత ఐదేళ్లలో 18 మంది వరకు కిడ్నీ వ్యాధి లక్షణాలతో మృతి చెందారన్నారు. ఈ వ్యాధితో మరికొంతమంది బాధపడుతున్నట్టు పేర్కొన్నారు. ఈ తరుణంలో ఆయా గ్రామాలకు శుద్ధి చేసిన జలాలను అందించాలని, ప్రతి రోజూ 104 వాహనాలతో పాటు మొబైల్ డయాలసిస్ యూనిట్‌తో వైద్య సహాయం అందించాలని కోరారు. అలాగే ఈ వ్యాధి లక్షణాలతో మృతిచెందిన కుటుంబాలకు ఐదు లక్షలుచొప్పున ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోరుబిల్లి శంకరరావు, బొట్టా చిన్నియాదవ్ తదితరులు పాల్గొన్నారు.


ఏవోకు వినతిపత్రం అందిస్తున్న సురేష్‌బాబు

మీజిల్స్ రుబెల్లాపై అవగాహన ర్యాలీ


పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

తుమ్మపాల : చిన్నపిల్లలకు మీజిల్స్ రుబెల్లా సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇక్కడి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వైద్యాధికారిణి ఎన్.సుజాత మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల పిల్లలకు మేజల్స్ రూబెల్లా వ్యాధులు ప్రబలే అవకాశాలున్నాయన్నారు. ఈ వ్యాధి సోకకుండా ముందుజాగ్రత్త చర్యగా పిల్లలకు మంగళవారం నుంచి వ్యాక్సిన్ వేయనున్నట్టు చెప్పారు. ఈ ర్యాలీలో ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

పందులను నియంత్రించాలని వినతి

అనకాపల్లి టౌన్ : పిసినికాడ పంచాయతీ బీఆర్టీ కాలనీలో పందులను నియంత్రించాలని కాలనీ కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. పందుల స్వైర విహారంతో కాలనీవాసులు అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా చిన్నపిల్లలు భయభ్రాంతులు చెందుతున్నారని ఎంపీటీసీ సభ్యురాలు మళ్ల సాయిలక్ష్మి, సరిసా భాస్కర్ తదితరులు వివరించారు.

రోడ్డు మరమ్మతు కోరుతూ ఆమ్ ఆద్మీ ధర్నా

అనకాపల్లి టౌన్ : దుర్భరంగా మారిన లక్ష్మీదేవిపేట రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు సోమవారం ఆ ప్రాంతంలో ధర్నా నిర్వహించారు. ఆర్అండ్‌బీ అధికారులు రూ.20 లక్షలు వెచ్చించి రోడ్డు వేసినప్పటికీ 45 రోజుల్లోనే అస్తవ్యస్తంగా మారిందని ఆ పార్టీ అనకాపల్లి కన్వీనర్ కొణతాల హరనాథబాబు ఆరోపించారు. నాణ్యత లోపం కారణంగానే ఈ సమస్య తలెత్తిందన్నారు. లక్ష్మీదేవిపేట కనకదుర్గ ఆలయం నుంచి సాయిబాబా గుడి వరకు దెబ్బతిన్న రోడ్డును మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో మావూరి రవికుమార్, కాండ్రేగుల రామకృష్ణ, అప్పికొండ సాయి సంజీవ్, బలిరెడ్డి రమణ, కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు పరిశీలన

అనకాపల్లి రూరల్/ కశింకోట : మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను ఐసీడీఎస్ కశింకోట ప్రాజెక్టు సీడీపీవో రమణికుమారి సోమవారం పరిశీలించారు. సత్యనారాయణపురం, రామాపురం, పిసినికాడ గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి కేంద్రానికి అందుతున్న గుడ్లను, సరుకులను పరిశీలించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు లావణ్య, మేరీ, బి.రత్నప్రభ పాల్గొన్నారు. అలాగే కశింకోట, తాళ్లపాలెం అంగన్‌వాడీ కేంద్రాల్లో కోడిగుడ్ల నాణ్యతను ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఉమాజానకి, జయలక్ష్మిలు పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్త నిబంధనల ప్రకారం అంగన్‌వాడీ కేంద్రాల్లో గుడ్డును ఉడకబెట్టి నేరుగా విద్యార్థికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త తనూజ పాల్గొన్నారు.

'డీవీఎన్' విద్యార్థినికి బంగారు పతకం


పతకాన్ని అందుకుంటున్న రంజిత

అనకాపల్లి టౌన్ : ఆంధ్రా యూనివర్సిటీ స్నాతకోత్సవంలో దాడి వీరునాయుడు డిగ్రీ కళాశాలలో బీఎస్సీ చదివిన డి.రంజిత పట్నాయక్‌కు బంగారు పతకాన్ని ప్రదానం చేశారు. 2014-15లో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను ఆమెకు ఈ గుర్తింపు లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ కోరుబిల్లి రమేష్ తెలిపారు. ఇటువంటి అవార్డులు విద్యార్థుల్లో మరింత పట్టుదలను పెంపొందిస్తాయని కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్ పేర్కొన్నారు.

తపాలా ఏజెంట్లుగా పనిచేసేందుకు దరఖాస్తుల ఆహ్వానం

అనకాపల్లి టౌన్ : తపాలా శాఖ ద్వారా అందిస్తున్న పథకాలను ప్రజలకు చేరవేసేందుకు కమీషన్ ప్రాతిపదికన ఏజెంట్లను నియమించనున్నట్లు అనకాపల్లి పోస్టల్ సూపరింటెండెంట్ కేఎల్ నాయుడు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు 08924-222188, 232318 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

'సిట్' దరఖాస్తులపై త్వరితగతిన విచారణ

తహసీల్దార్ సత్యనారాయణ

అనకాపల్లి టౌన్ : భూములకు సంబంధించి సిట్ నుంచి అందిన దరఖాస్తులపై విచారణను త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్ బి.సత్యనారాయణ వీఆర్వోలను ఆదేశించారు. సోమవారం తన కార్యాలయంలో వీఆర్వోలతో ఏర్పాటైన సమావేశంలో మాట్లాడారు. సిట్ బృందం నుంచి 39 దరఖాసులు అందగా, ఇప్పటికే 15 దరఖాస్తులపై విచారణ పూర్తిచేసి తిరిగి నివేదించామన్నారు. మిగిలిన వాటిపై త్వరితగతిన విచారణ జరపాలని సూచించారు. నీటి తీరువా పన్ను బకాయిలను త్వరగా వసూలు చేయాలన్నారు. ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో హెచ్‌డీటీ వై.శ్రీరామమూర్తి, ఆర్ఐలు అచ్చిబాబు, నవీన్, వీఆర్వోలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సత్యనారాయణ

రోడ్డు పేరిట ఇళ్లముందు తవ్వకాలపై నిరసన

పనిముట్ల తరలింపును అడ్డుకున్న మహిళలు

సూపర్‌వైజర్ హామీ ఇవ్వడంతో విరమణ

అనకాపల్లి టౌన్ : లక్ష్మీదేవిపేటలో రోడ్డు నిర్మాణం పేరిట ఇళ్ల ముందు తవ్వకాలు చేపట్టిన కాంట్రాక్టర్ ఆ తర్వాత రోడ్డు పనులు చేపడతామని చెప్పి పనిముట్లు తరలించుకుపోయేందుకు చేసిన ప్రయత్నాన్ని స్థానిక మహిళలు సోమవారం అడ్డుకున్నారు. ఇళ్ల ముందు తవ్వేసిన ప్రాంతాన్ని సరిచేసి వెళ్లాలని దేవకి, లత, లక్ష్మి, సీనమ్మ తదితర మహిళలు పట్టుబట్టారు. లక్ష్మీదేవిపేటలో మూడు బిట్లుగా జీవీఎంసీ జోనల్ అధికారులు సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. అటు రామాలయానికి, ఇటు ప్రాథమిక పాఠశాలకు మధ్యలో ఉన్న బిట్టును కాంట్రాక్టర్ రూ.16 లక్షలతో ప్రారంభించి పూర్తి చేశారు. అయితే ముందు, వెనుక బిట్ల రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించకుండానే ఇళ్ల ముందు తవ్వకాలు చేయించడంతో రోడ్డు వేస్తారని భావించిన మహిళలు తొలుత ఎటువంటి అభ్యంతరం చెప్పలేదు. అయితే సోమవారం సదరు కాంట్రాక్టర్ సిబ్బంది పనిముట్లను తీసుకువెళ్లేందుకు చేసిన ప్రయత్నాన్ని మహిళలు అడుకున్నారు. దీంతో సూపర్‌వైజర్ వచ్చి త్వరలోనే రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇవ్వడంతో వారంతా శాంతించారు.


పనిముట్లు ఉన్న ట్రాక్టర్‌ను అడ్డుకుంటున్న మహిళలు

కూరగాయల మార్కెట్‌లో తప్పిన ప్రమాదం

వ్యాను అదుపు తప్పడంతో నాలుగు వాహనాలు నుజ్జు



అనకాపల్లి టౌన్ : ఇక్కడి కూరగాయల మార్కెట్‌లో సోమవారం ఉదయం పెద్ద ప్రమాదం తప్పింది. వెల్లుల్లిపాయల లోడుతో వస్తున్న వ్యాను దుకాణాల పక్క నుంచి ద్విచక్ర వాహనాలపైకి దూసుకుపోవడంతో వాహనాలు దెబ్బతిన్నాయి. మార్కెట్‌లోకి ఈ వాహనం ప్రవేశించేందుకు అడ్డుగా ఉన్న ద్విచక్ర వాహనాలను పక్కకు జరిపేందుకు డ్రైవర్ కిందకు దిగగా, అదే సమయంలో క్లీనర్ వ్యానును నడపడానికి ప్రయత్నించడంతో అదుపుతప్పి దుకాణాల ముందుకు దూసుకుపోయింది. ఈ సంఘటనలో దుకాణానికి చెందిన ప్లాస్టిక్ గుడారం ఒరిగిపోవడంతో పాటు నాలుగు ద్విచక్ర వాహనాలు దెబ్బతిన్నాయి. అయితే ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లైంది. ఈ వాహనాల మరమ్మతుకు వ్యాను డ్రైవర్ అంగీకరించడంతో పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు అందలేదు.

ప్రజారోగ్యంపై దృష్టిసారించండి

కార్యదర్శులకు ఎంపీడీవో సూచన



కార్యదర్శులతో మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రేమాకరరావు

పాడేరు రూరల్: పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ఆరోగ్యరక్షణకు కృషి చేయాలని ఎంపీడీవో ఎస్.ప్రేమాకరరావు ఆదేశించారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎపిడిమిక్ సీజన్‌లో కార్యదర్శులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటు ఉండాలన్నారు. ఎవరైనా ఆనారోగ్యానికి గురైతే వారికి తక్షనమే వైద్యసేవలు అందేలా చూడాలన్నారు. గ్రామంలో ఎక్కువ మంది రోగాల బారిన పడినట్లయితే వెంటనే సమాచారం అందించాలని, అటువంటి గ్రామాల్లో ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేస్తామని అన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టిసారించాలని, తాగునీటి కుండీలు, ఊటగెడ్డల వద్ద క్లోరినేషన్ చేయించాలని అన్నారు.

ముమ్మరంగా పోలీసు తనిఖీలు

జి.మాడుగుల: మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో మండల కేంద్రంలో స్థానిక ఎస్ఐ శ్రీను ఆధ్వర్యంలో వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. సోమవారం మూడు రోడ్ల నుర్మతి జంక్షన్ వద్ద మారుమూల బొయితిలి, కిల్లంకోట, నుర్మతి, లువ్వాసింగి ప్రాంతాలతోపాటు చింతపల్లి నుంచి వచ్చే వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారుల బ్యాగులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానితులను విచారించారు. వాహనదారుల బ్యాగులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీను మాట్లాడుతూ, సంఘ విద్రోహక శక్తులకు దూరంగా ఉండాలని, ప్రభుత్వం నుంచి అందిస్తున్న సదుపాయాలను అంది పుచ్చుకోవాలని సూచించారు. మావోయిస్టుల వారోత్సవాల సందర్భంగా మండలంలో గట్టి నిఘా ఏర్పాటు చేశామని ఎస్ఐ శ్రీను అన్నారు.

కేటీవీఎస్ మూర్తికి ఘన సన్మానం



మూర్తిని సత్కరిస్తున్న అధ్యాపకులు

జి.మాడుగుల: విద్యార్థులు అన్ని రంగాల్లో ఎదిగేందుకు ఎనలేని కృషి చేసిన ఘనత గురుకుల కళాశాల తెలుగు అధ్యాపకుడు కేటీవీఎస్ మూర్తికి దక్కుతుందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ రామేశ్వరం అన్నారు. సోమవారం మూర్తి పదవీ విరమణ చేసిన సందర్భంగా ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామేశ్వరం మాట్లాడుతూ మూర్తి సేవలు ఆదర్శనీయన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సింహాచలంనాయుడు, కళాశాల అధ్యాపకులు పోతురాజు, ప్రసాద్, చిరంజీవి, వెంకటేశ్వర్లు, భాస్కర్, నాయుడు, విశేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పీజీ కోర్సు

2017-18 విద్యా సంవత్సరం నుంచి అమలు

ఎంఏ(తెలుగు)లో 40 సీట్ల కేటాయింపు



పాడేరు రూరల్: మన్యం విద్యార్థుల కల ఫలించింది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పీజీ కోర్సు అందుబాటులోకి వచ్చింది. దశాబ్దాల కాలంగా వారి పోరాటానికి సార్థకత లభించింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పీజీ కోర్సు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వుల జారీ చేయడంతో వారి ఆనందాలకు అవధుల్లేకుండా పోతోంది.

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పీజీ (ఎంఏ తెలుగు) కోర్సు మంజూరైంది. 2017-18 సంత్సరం నుంచి ప్రారంభం కానున్న ఈ కోర్సులో 40 సీట్లు కేటాయించారు. అలాగే యూజీలో బీకాం(కంప్యూటర్ అప్లికేషన్)ఒకేషనల్ డిగ్రీ కోర్సు మంజూరైంది. ఈ కోర్సుకు 50 సీట్లు కేటాయించారు. ఈ రెండు కోర్సుల్లో చేరదలచిన అభ్యర్థులకు ప్రవేశాలు కల్పించే ప్రక్రియను కళాశాల సిబ్బంది ప్రారంభించారు. మంగళవారం నుంచి కళాశాలలోనే దరఖాస్తులను అందుబాటులో ఉంచారు.

ఎంఏ(తెలుగు) బోధనకు ఫేకల్టీ అవసరం

-వి.అప్పారావు, ప్రిన్సిపాల్, డిగ్రీ కళాశాల



డిగ్రీ కళాశాలలో నూతనంగా ప్రారంభం కానున్న ఎంఏ(తెలుగు) బోధనకు గెస్టు ఫేకల్టీ అవసరం ఉంది. అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలి. ఎంఏ(తెలుగు)తో పాటు నెట్, సెట్, ఎంఫిల్, పీహెచ్‌డీ అర్హతలు ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుంది. ఎంఏ (తెలుగు)కు సంబంధించిన వివరాలకు 8333024670, బీకాంకు సంబంధించిన వివరాలకు 7382272126 నంబర్లకు సంప్రదించాలన్నారు. బయోడేటాను ప్రిన్సిపాల్ కార్యాలయంలో అందజేయాలి.

ఆదివాసీలకు నిత్యావసర సరుకులు ఉచితంగా అందించాలి

చింతపల్లి: ఆదివాసీలకు మూడు నెలల నిత్యావసర సరుకులు ఉచితంగా పంపిణీ చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ నాయకులు తహసీల్దార్ ఉమామహేశ్వరరావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ, ఏజెన్సీలో వ్యాధుల కారణంగా ఆదివాసీలు పనులు చేసుకోలేక గృహాలకే పరిమితమయ్యారన్నారు. ప్రస్తుతం తినటానికి కూడా తిండి గింజలు లేక చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. ఆదివాసీల సమస్యను గుర్తించి మూడు నెలల సరుకులను చౌకధరల ద్వారా ఉచితంగా పంపిణీ చేయాలని ఆయన కోరారు. దీనికి తహసీల్దార్ స్పంధింస్తూ, కలెక్టర్‌కి నివేదిక పంపిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకుడు రహమన్ పాల్గొన్నారు.

సీలేరు రోడ్డులో వాహనం ఢీకొని రెండు ఆవు దూడలు మృతి

సీలేరు: సీలేరు రహదారిలో రెండు ఆవు దూడలు గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాయి. జీకే వీధి మండలం సీలేరు రామాయలం సెంటర్ వద్ద సోమవారం రోడ్డుపై పడుకున్న ఉన్న రెండు ఆవు దూడలను ఒడిసా నుంచి వచ్చిన ఒక గుర్తు తెలియని లారీ తొక్కించుకుని వెళ్లిపోయింది. దీంతో రెండు ఆవు దూడలు అక్కడే మృతి చెందాయి. తెల్లవారు జామున ఈ సంఘటన చోటు చేసుకోవడం.. రోడ్డుపై స్థానికులు ఎవరూ లేకపోవడంతో ఆ వాహనం డ్రైవర్ ఆపకుండా వెళ్ళిపోయారు.

మలేరియా బాధితులకు మెరుగైన వైద్య సేవలు అసవరం

గూడెంకొత్తవీధి: ఏజెన్సీలో మలేరియా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుంకరి విస్ణుమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ నాయకులు మండల కేంద్రంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. అనంతరం స్థానిక తహసీల్దార్ అంబేద్కర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యుడు మాట్లాడుతూ, ఏజెన్సీలో ఆదివాసీలు మలేరియాతో బాధపడుతున్నప్పటికీ సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందడం లేదన్నారు. గ్రామాల్లో జ్వర బాధితులకి ప్రత్యేక వైద్య బృందాలతో మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. అలాగే జ్వర బాధితులకి మూడు నెలల పాటు నిత్యావసర సరుకులు ఉచితంగా అందజేయాలని డిమాండ్ చేశారు. గిరిజనుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ఎం.రాజుబాబు, పార్టీ కార్యదర్శి సత్తిబాబు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ మిషన్‌లో మరుగుదొడ్ల నిర్మాణం

చింతపల్లి: స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టనున్నట్టు ఎంపీడీవో కె.భాగ్యారావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం కార్యదర్శులు, సాక్షరభారత్ సిబ్బందితో పాడేరు డివిజన్ కోఆర్డినేటర్ నాయుడు ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, ఇప్పటివరకూ ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు. ఇకపై స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా కూడా నిర్మాణం ప్రారంభించనున్నామన్నారు. ఏ పథకంలోనూ లబ్ధి పొందని అర్హులైన కుటుంబ యజమానుల వివరాలను కార్యదర్శులు, సాక్షర భారత్ కోఆర్డినేటర్లు గ్రామ స్థాయిలో ఎంపిక చేయాలని ఆయన సూచించారు. ఎంపికైన లబ్ధిదారులతో మరుగుదొడ్డి నిర్మించేలా కార్యాదర్శులు, సాక్షర భారత్ కోఆర్డినేటర్లు కృషి చేయాలని సూచించారు. ఈ పథకం ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు మరుగుదొడ్డి నిర్మాణానికి అవసరమైన నిధులను ప్రభుత్వమే అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సాక్షరభారత్ రిసోర్స్ కోఆర్డినేటర్ రాణి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో భాగ్యారావు



గోల్డ్ మెడల్ అందుకుంటున్న గిరిజన విద్యార్థిని లావణ్య

గిరి విద్యార్థినికి బంగారు పతకం

ఎంఏ ఇంగ్లీషులో ఫస్ట్ ర్యాంకు సాధించిన లావణ్య

పాడేరు రూరల్: ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలో ఎంఏ ఇంగ్లీష్‌లో ఫస్ట్ ర్యాంకు సాధించిన గిరిజన విద్యార్థినికి బంగారు పతకం లభించింది. పాడేరు మండలంలోని చింతలవీధి పంచాయతీ తలారిసింగి గ్రామానికి చెందిన కొమ్ము లావణ్య కాకినాడ ఎంఎస్ఎన్ పీజీ కళాశాలలో ఎంఏ ఇంగ్లీష్‌ను అభ్యసించింది. ఎంఏ ఇంగ్లీషులో ఫస్ట్ ర్యాంకు సాధించిన లావణ్యకు జూలై 29న ఆంధ్రా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ నాగేశ్వరరావు బంగారు పతకాన్ని అందించారు. ఈ పతకాన్ని గవర్నర్ చేతులు మీదుగా అందిస్తామన్నారని, అయితే గవర్నర్ అందుబాటుబాటులో లేకపోవడంతో వీసీ నాగేశ్వరరావు ప్రదానం చేశారని ఈ సందర్భంగా లావణ్య విలేఖరులకు తెలిపారు. కాగా, బంగారు పతకాన్ని అందించడంతో పాటు తతను ఘనంగా సత్కరించారని ఆమె పేర్కొంది.

పీహెచ్‌సీల్లో గిరిజన సంఘం భోజనాలు

అరకు రూరల్: మండలంలోని గన్నెల పీహెచ్‌సీలో రోగులకు 12వ రోజు గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు పొద్దు బాలదేవ్ ఆధ్వర్యంలో భోజన సౌకర్యం కల్పించారు. సోమవారం గన్నెల పీహెచ్‌సీకి వచ్చిన రోగులకు ఉచిత భోజన సౌకర్యం గిరిజన సంఘం నాయకులు బాలదేవ్, కె.రామారావులు, డి.సద్దు అందించారు. ఈ సందర్భంగా పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల నుంచి వైద్యం పొందేందుకు వచ్చిన రోగులకు భోజన సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భోజన నిర్వహకురాలు డి.పద్మ, బలబద్దర్ తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ పీహెచ్‌సీలో...

డుంబ్రిగుడ: మండలంలోని స్థానిక పీహెచ్‌సీలో గిరిజన సంఘం నాయకులు అచ్యుత్, సత్యారావు ఆధ్వర్యంలో రోగులకు భోజన సౌకర్యం కల్పించారు. పీహెచ్‌సీకి వచ్చిన రోగులకు భోజనాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గిరిజన ప్రాంతంలో సుదూరం నుంచి రోగులు వస్తున్నారని వారికి భోజన సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ తక్షణమే స్పందించి గిరిజనులకు భోజనాలతో పాటు రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు డొంబు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ టీచర్లు సేవలో భాగస్వాములు కావాలి

జీఎస్ఎన్ ట్రస్ట్ చైర్మన్ సన్యాసినాయుడు

కె.కోటపాడు: పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని జీఎస్ఎన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గవిరెడ్డి సన్యాసి నాయుడు అన్నారు. సోమవారం మండలంలోని కింతాడ శివారు గొంపవానిపాలెం ప్రాథమిక పాఠశాలలో పదవీ విరమణ చేసిన ప్రధానోపాధ్యాయులు గొర్ల అప్పలనాయు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పదవీ విరమణ ఉండదన్నారు. ఉపాధ్యాయ వృత్తికి ఉన్న గౌరవం మరో వృత్తిలో లేవన్నారు.ప్రధానోపాధ్యాయులుగా అప్పలనాయుడు పాఠశాల అభివృద్ధికి అందించిన సహాయ సహకారాలు, సేవలు మరువలేనివన్నారు. ఎంపీపీ సబ్బవరపు పుష్పవతి మాట్లాడుతూ అప్పలనాయుడు మాష్టారును ఆదర్శంగా తీసుకుని మిగిలిన ఉపాధ్యాయులు పాఠశాలల్లో విద్యార్థులకు విద్యాబోధన, సేవా కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు గొర్ల అప్పలనాయుడు మాట్లా డుతూ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులు తమ వంతు సహకారాలందించాలని కోరారు. ఎంపీడీవో ఆర్.పూర్ణిమాదేవి, ఎంఈవో టి.మధుమూర్తి, సత్యసాయి భజన మండలి జోన్-3 కన్వీనర్ కశిరెడ్డి అప్పలనాయుడు, ఆర్.వై.అగ్రహారం సర్పంచ్ చల్లా సత్యనారాయణమూర్తి, కన్నూరు అప్పల నాయుడు, సూరెడ్డి శ్రీను, బండారు రామసత్యం పాల్గొన్నారు.


అప్పలనాయుడు దంపతులను సన్మానిస్తున్న ట్రస్ట్ చైర్మన్ సన్యాసినాయుడు, తదితరులు

మంచాల మోడల్ స్కూల్ కాలేజీ హాస్టల్ ప్రారంభం వాయిదా

నిరాశ చెందిన ఉపాధ్యాయులు

చీడికాడ: ఈనెల 1వ తేదీన మంచాల మోడల్ స్కూల్ కాలేజీ హాస్టల్ ప్రారంభించ డానికి రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు రానున్నారని విద్యాశాఖ అధికారుల నుంచి సోమవారం ఉదయం ప్రిన్సిపాల్‌కి సమా చారం ఇచ్చారు. దీంతో పాఠశాల చైర్మన్ సిరికి అచ్యుతరావుతో కలిసి ఉపాధ్యాయులు సమావేశాన్ని నిర్వహించుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దీంతో విద్యార్థులు సైతం ఆనందం వ్యక్తం చేశారు. సాయంత్రం మళ్లీ హాస్టల్ ప్రారంభం వాయిదా వేశామని సమాచారం రావడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు నిరాశకు లోనయ్యారు.

కాంగ్రెస్ చీడికాడ మండల అధ్యక్షుడిగా బొడ్డు శ్రీనివాస్

నాలుగోసారి నియామకం


డీసీసీ అధ్యక్షుడి నుంచి ఉత్తర్వులు అందుకుంటున్న శ్రీనివాస్

చీడికాడ: కాంగ్రెస్ చీడికాడ మండల అధ్యక్షుడిగా బొడ్డు శ్రీనివాసరావుని నియ మించారు. ఈమేరకు డీసీసీ అధ్యక్షుడు పసు పులేటి బాలరాజు నుంచి నియామక ఉత్త ర్వులను అందుకున్న శ్రీనివాస్ మాట్లాడుతూ నాలుగోసారి అధ్యక్షుడిగా ఎన్నుకున్నార న్నారు. తన నియామకానికి కృషి చేసిన డీసీ సీ మాజీ అధ్యక్షుడు పి.సతీష్‌వర్మకి కృతజ్ఞత లు తెలియజేస్తున్నానన్నారు.

రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్‌గా 'బొమ్మిశెట్టి'

మాడుగుల: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బొమ్మిశెట్టి శ్రీనుకి రెండు మండలాలకు కన్వీనర్‌గా డీసీసీ అధ్యక్షుడు పసుపులేటి బాలరాజు నియ మించారు. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన బొమ్మిశెట్టి శ్రీనుకి రావికమతం, రోలుగుంట మండలాల్లో పార్టీ అభివృద్ధిని చక్కదిద్దే దుకు కన్వీనర్‌గా నియమించారు. దీంతో తనను నమ్మి రెండు మండలాలకు కన్వీన ర్‌గా నియమించిన బలరాజుకి ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం

కె.కోటపాడు: మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని కె.కోటపాడు ఎస్ఐ డి.రాము అన్నారు. సోమవారం వనం-మనం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల వద్ద మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు బాధ్యతగా అందరూ మొక్కలను నాటాలన్నారు. మొక్కలు మానవాళి మనుగడకు ప్రాణవాయువులన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. ప్రజలు ఇంటి ముందు ఒక్కో మొక్క చొప్పున నాటుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులు ప్రజలను చైతన్య పరిచి మొక్కలను నాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐశేఖర్, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


మొక్కను నాటుతున్న ఎస్ఐ రాము

ఆశ కార్యకర్తలు సక్రమంగా వైద్యసేవలందించాలి


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ యు.రమేష్

కె.కోటపాడు: ఆశ కార్యకర్తలు సక్రమంగా వైద్యసేవ లందించాలని చౌడువాడ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ యు.రమేష్ అన్నారు. సోమవారం పీహెచ్‌సీలో ఆశ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై గర్భిణీ, బాలింతలను అప్రమత్తం చేయాలన్నారు. ఆస్పత్రి ప్రసవాలు పెంచేందుకు కృషిచేయాలన్నారు. అనంతరం బాలింతలకు రక్త హీనత రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారం, ఎంఆర్ వ్యాక్సిన్‌పై ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో కె.వి.రాజశేఖర్, హెల్త్ అసిస్టెంట్ డి.ఎస్.ఎన్.రాజు, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం, పరిశుభ్రత పాటించండి


ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు

దేవరాపల్లి: వనం-మనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఎ.కొత్తపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమం చేప ట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎం.గంగాధరం మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత పాటించాలన్నారు. అలాచేసినప్పుడే గ్రామంలో ప్రజలు రో గాలబారిన పడకుండా కాపాడుకోవచ్చునని అన్నారు. కొబ్బరి మొక్కలతో పాటు తురాయి, కాగు, వేప, తదితర మొక్కలను విద్యార్థులచే నాటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్దాడ వెంకటరమణ, సంధ్యారాణి, మహేశ్వరి, నరేష్, నాగేశ్వరరావు, ఈశ్వరరావు, నారాయణ రావు, రమణ పాల్గొన్నారు

ప్రజావాణిలో ఆరు దరఖాస్తులు


ప్రజావాణిలో వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

దేవరాపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ఆరు దరఖా స్తులు వచ్చాయని ఎంపీడీవో డి.గుణలక్ష్మి తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటి పరిష్కారం కోసం కృషిచేస్తామని అన్నారు. మండల స్థాయిలో పరి ష్కారం కాని సమస్యలు జిల్లా అధికారుల దృష్టికి తీసు కువెళతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సీహెచ్.రవీంద్రబాబు, వ్యవసాయ అధికారి డి.అప్పా రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నీరజ, ఏపీవో తిరుపతిరావు, ఈవోపీఆర్‌డీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జేబీపురం గ్రామాభివృద్ధికి కృషి


కాలువ నుంచి పూడిక తీయిస్తున్న సర్పంచ్ రాజబాబు

చీడికాడ: జెబి.పురం గ్రామం అభివృద్ధికి కృషి చేస్తు న్నామని సర్పంచ్ గొల్లవిల్లి రాజబాబు తెలిపారు. సోమ వారం గ్రామంలో గల కాలువలో పేరుకుపోయిన మురు గు నిల్వలు, చెత్తచెదారాన్ని ఎక్స్‌కవేటర్‌తో తీయించే ప నులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ కాలువలను ఆక్రమించుకున్న గృహ యజమానులు సహకరిస్తే గ్రామంలో ఉన్న చెత్తచె దారాన్ని తొలగించి పరిసరాలు పరిశుభ్రతకు కృషి చేస్తా మన్నారు. గ్రామస్థులు తమ ఇంటి నుంచి వచ్చే చెత్తను కాలువల్లో వేయకుండా చూడాలని కోరారు. రెండు ట్రాక్ట ర్లతో కాలువల్లో తీసిన పూడికను తొలగిస్తున్నారు.

స్వచ్ఛంద సంస్థల సహకారంతో మహిళలు ఆర్థికంగా ఎదుగుదల

సర్పంచ్ దంగేటి సూర్యారావు

మాడుగుల: మహిళలు ఆర్థికంగా ఎదుగుదలకు స్వచ్ఛంద సంస్థలు సహకరిస్తున్నాయని ఆ సేవలను విని యోగించుకొని ఆర్థికంగా ఎదగాలని స్థానిక సర్పంచ్ దంగేటి సూర్యారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గల మానస మహాలక్ష్మి మహిళా పరస్పర స్వచ్ఛంద సంస్థ 17వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని సీఈవో వి. పరమేష్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సూర్యారావు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదుగుదలకు గాను పలు ప్రైవేట్ స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తున్న నేపథ్యంలో ఆ అవకాశా లను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి హాజ రైన బీజేపీ సీనియర్ నాయకులు పుట్టా గంగయ్య, వద్దాది వరలక్ష్మి, మాజీ ఎంపీపీ పుప్పాల సరోజిని తదితరులు పాల్గొని ప్రసంగించా రు. ఈ కార్యక్రమానికి పొదుపు మహిళలు అధిక సంఖ్యలో హాజర య్యారు.


సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ దంగేటి సూర్యారావు

ఇక్కడ అన్నీ సమస్యలే

- ఏ వీధిలో చూసినా మురుగునీటి ప్రవాహం
- నిర్మాణాలకు నోచని సచివాలయం, అంగన్‌వాడీ భవనాలు
- అలంకారప్రాయంగా సామాజిక భవనాలు
- స్థానిక నాయకుల అభ్యంరాలే కారణమన్న ఆరోపణలు
- అర్హులకు అందని పింఛన్‌లు
- ఆర్.శివరామపురంలో మౌలిక సదుపాయాల లేమి

బుచ్చెయ్యపేట : మౌళిక సదుపాయాల లేమితో ఆర్.శివరామపురం ప్రజలు అల్లాడు తున్నారు. గ్రామంలో కాలువలు లేకపోవడంతో నీరంతా రోడ్డుపైనే చేరుతోంది. దీనికి తోడు వర్షం పడితే బురదమయంగా మారుతున్నాయి. మరోవైపు పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో అంటురోగాలు ప్రబలే ప్రమాదం ఉందంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిధులు మంజూరైనా గ్రామ సచివాలయం, అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణాలు శిలాఫలకాలే పరిమితమయ్యాయి. సామాజిక భవన నిర్మాణం అర్ధంతరంగా నిలిచిపోయింది. పంచాయతీకి సొంత భవనం లేకపోవడంతో మరో సామాజిక భవనంలో నెట్టుకొస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు.

సచివాలయం, అంగన్వాడీ కేంద్ర భవనాలను 2016లో అధికారులు మంజూరు చేశారు. ఇందు కోసం రూ.10 లక్షలు, రూ.7 లక్షలు వంతున మంజూరయ్యాయి. వీటి నిర్మాణానికి గత ఏడాది అక్టోబర్‌లో చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు శంకుస్థాపన చేశారు. అయితే వీటి నిర్మాణాలకు స్థానిక నాయకులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఇంత వరకూ పనులు ప్రారంభం కాలేదు. దీనిపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని స్థానికులు కోరతున్నారు.

వివక్ష కారణంగా 50 మంది అర్హులకు పింఛన్‌లు మంజూరు కాలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే రాజు స్పందించి ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆర్.శివరాంపురం సర్పంచ్ నమ్మి నీరజ కోరుతున్నారు.


బురద, మురుగునీటితో రహదారులు


పాఠశాల పక్కన బురదగా మారిన రోడ్డు


అర్ధంతరంగా నిలిచిపోయిన కమ్యూనిటీ హాలు నిర్మాణం

మీజిల్స్ రూబెల్లా వ్యాక్సినేషన్‌పై అవగాహన


సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి విజయలక్ష్మి

రోలుగుంట : మండలంలోని అన్ని పాఠశాలల్లో మంగళవారం నుంచి దశలవారీగా మీజిల్స్ రూబెల్లా వ్యాక్సినేషన్ నిర్వహించనున్నట్లు వైద్యాధికారులు పి.విజయకుమారి, మౌనిక తెలిపారు. ఈ టీకాలు వేసే విధానంపై సోమవారం రోలుగుంట, బుచ్చెంపేట ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించారు. ఏయే ఎంతమందికి వ్యాక్సిన్ ఎన్ని బృందాలు వ్యాక్సిన్ వేయాలో చర్చించారు. మంగళవారం నుంచి సెప్టెంబర్ 8 వరకూ ఈ కార్యక్రమం జరుగుతుందని వైద్యాధికారి తెలిపారు. రోలుగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల 29 పాఠశాలల్లో 15 ఏళ్ల లోపు 5891 మంది పిల్లలకు టీకాలు వేయాలన్నది లక్ష్యమని చెప్పారు. అలాగే బడి బయట ఉన్న 609 మంది పిల్లలకు కూడా టీకాలు వేస్తామన్నారు.

బుచ్చెంపేట పీహెచ్‌సీ పరిధిలోని 22 పాఠశాలల్లో చదువుతున్న 1893 మంది పిల్లలకు, బడి బయట ఉన్న 1686 మంది పిల్లలకు టీకాలు వేస్తామని వైద్యాధికారి మౌనిక తెలిపారు..

గ్రామాల వారీగా పూర్తి డేటా సేకరించాలి : ఎంపీడీవో

రోలుగుంట : మండలంలో ఐఎస్ఎల్ నిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పూర్తిస్థాయిలో సేకరించాలని స్వచ్ఛదూత్‌లు, సాక్షరభారత్ కో ఆర్డినేటర్‌లకు ఎంపీడీవో కె.శచీదేవి సూచించారు.

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై స్థానిక మండల సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల వారీగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి వివరాలను సేకరించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో అందిన దరఖాస్తులకు, గ్రామాల వారీగా అందిన వివరాలకు పొంతన లేనందున వాటి వివరాలను సమగ్రంగా తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కరుణ, ఈఓపిఆర్డీ రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో ఐదు పాడి గేదెలకు గాయాలు


గేదెకు ఇంజక్షన్ చేస్తున్న వైద్యుడు

రావికమతం: మండలంలో కన్నంపేటలో కుక్కల దాడిలో ఐదు పాడిగేదెలకు గాయాల య్యాయి. గ్రామానికి చెందిన దంట్ల శ్రీరామ్మూర్తి, గొల్లవిల్లి బాబూరావు, కేదారి, బి.వెంకటరమణ, దేముళ్లకు చెందిన పాడిగే దెలను పాకల వద్ద కట్టి ఉంచారు. వాటిపై కుక్కల గుంపు దాడి చేయడంతో అవి తీవ్రంగా గాయపడ్డాయి. కొత్తకోట వైద్య సిబ్బంది పాడిగేదెలకు చికిత్స చేశారు.

7న మండల సమావేశం

రోలుగుంట: రోలుగుంట మండల ప రిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 7న నిర్వహించనున్నామని ఎంపీడీవో కె.శచీదేవి తెలిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో జరగనున్న సమావేశానికి జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

బదిలీ అయిన టీచర్లకు ఘన సన్మానం


ఉపాధ్యాయుడిని సత్కరిస్తున్న దృశ్యం

చోడవరం: ఉపాధ్యాయుల పనితీరే వారికి సమాజంలో గుర్తింపు తెచ్చిపెడుతుందని ఎంఈవో పి.అచ్యుతరావు అన్నారు. పట్టణంలోని కె.కాలనీ పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయినులు సరస్వతీదేవి, లక్ష్మీదేవిలను సోమవారం పాఠశాలలో ఇతర ఉపాధ్యా యులు, మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులు ఘనంగా సత్కరిం చారు. ఈ సత్కార సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో అచ్యుతరావు మాట్లాడుతూ బదిలీలు సాధారణమని, ఎక్కడ పనిచేసినా విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పాటు ఇవ్వడంతో పాటు, సమాజం అభివృ ద్ధిలో భాగస్వాములు అయినపుడే ఉపాధ్యాయులకు మరింత గుర్తింపు లభిస్తుందన్నారు. పాఠశాల హెచ్‌ఎం జుంజూరు అప్పారావు తదిత రులు పాల్గొన్నారు.

అంభేరుపురంలో...

మండలంలోని అంభేరుపురం పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన పాఠశాల హెచ్‌ఎం టీవీ శేషగిరిరావును, దుడ్డుపాలెం పాఠశాలలో ఉపాధ్యాయులు జగదాంబ, విశ్వనాథంలను ఆయా పాఠశాలల్లో సోమ వారం ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామస్థులు ఘనంగా సత్కరిం చారు.

బంజరు భూముల సాగదారులకు పట్టాలివ్వాలి

వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

రావికమతం: మండలంలోని దిడ్డి, బాదనపాడు, పొన్నవోలు, జి.చీడిపల్లి రెవెన్యూ పరిధిలో ఏళ్ల తరబడి బంజరు భూములను సాగుచేసుకొంటున్న నిరుపేదలకు పట్టాలివ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం నాయకులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అంతకు ముందు తహసీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ జరిపారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శివలంక కొండలరావు మాట్లాడుతూ, దిడ్డి, బాదనపాడు రెవెన్యూ పరిధి 40 సర్వే నంబరులో 40 మంది నిరుపేద రైతులు ఎన్నో ఏళ్లుగా భూములను సాగుచేసుకొంటున్నప్పటికీ ప్రభుత్వం నేటికీ వారికి పట్టాలు ఇవ్వలేదన్నారు.

అలాగే పి.పొన్నవోలు, జి.చీడిపల్లి రెవెన్యూ పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు చెందిన పలువురు రైతులు 120 ఎకరాల బంజరు భూమిని ఆరేళ్లుగా సాగుచేస్తున్నప్పటికీ వారికి సాగుహక్కు కల్పించకపోవడం శోచనీయమన్నారు. జెడ్.బెన్నవరం రెవెన్యూ పరిధిలో 70 ఎకరాల్లో సాగుచేసు కొంటున్న ఎస్సీ, ఎస్టీ నిరుపేదలకు నేటికీ పట్టా లివ్వలేదన్నారు. ఆయా భూముల సాగులో ఉన్న నిరుపేద రైతులకు తక్షణమే పట్టాలివ్వాలని ఆయన డిమాండ్ చే శారు. అనంతరం తహసీల్దార్ సిద్ధయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఉపాధి కూలీలకు రెండు నెలల కూలి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ వీరు ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. సీపీఐ మం డల కార్యదర్శి జి.జోగిరాజు, జిల్లా సహాయ కార్యదర్శి బాలే పల్లి వెంకటరమణ, గోగం లక్ష్మణదొర తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న నాయకులు

నేటి నుంచిఎంఆర్ వ్యాక్సినేషన్

రావికమతం: 15ఏళ్లలోపు పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ అందేలా వైద్య సిబ్బందితో పాటు అంగన్‌వాడీలు, ఆశలు కృషి చేయాలని వైద్యాధికారి పి.వాసవి కోరారు. సోమ వారం ఈ వ్యాక్సిన్ పంపిణీపై ఆమె వారికి అవగాహన కల్పించారు. మంగళవారం నుంచి పీహెచ్‌సీ పరిధిలో 9862 మంది పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ అందించాల్సి ఉందన్నారు. మండలంలోని ప్రతి పాఠశాలకూ వెళ్లి ఈ వ్యాక్సిన్ పిల్లలకు వేయాలన్నారు. పిల్లల్లో మిజిల్స్, రూబెల్లా వ్యాధులను అరికట్టేందుకు ముందుగా ప్రభుత్వం ఈ వ్యాక్సిన్ అందించిందన్నారు. దీన్ని నూరుశాతం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ వ్యాక్సిన్ వేసే విధా నంపై సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా వంటషెడ్లు



నర్సీపట్నం జడ్పీహైస్కూల్ (మెయిన్)లో అసంపూర్తిగా ఉన్న వంటషెడ్డు

నర్సీపట్నం రూరల్: పట్టణంలోని పలు ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్నభోజన పథకం కోసం నిర్మించిన షెడ్లు అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం వండేందుకు అన్ని పాఠశాలలకు ప్రభుత్వం షెడ్లను మంజూరు చేసింది. తొలుత రూ.80 వేలు నిధులు మంజూరుచేసింది. అయితే నిర్మాణానికి నిధులు సరిపడక పోవడంతో కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. దీంతో మరో రూ.20 వేలు విడుదల చేసినప్పటికీ చాలా పాఠశాలల్లో భవనాలు ఇంకా అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. దీంతో మధ్యాహ్న భోజనం నిర్వాహకులు పడుతున్న కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. ఈ వర్షాకాలంలో పాఠశాలల్లో వంటలు చేయడం మరింత కష్టంగా ఉంటుందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంటషెడ్లను వినియోగంలోకి తేవాలని కోరుతున్నారు.

అంగన్‌వాడీల్లో 50 గ్రాముల గుడ్డు చిన్నారులకు పెట్టాలి

నర్సీపట్నం సీడీపీవో శ్రీకళ



గొలుగొండ: సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీవో శ్రీకళ

గొలుగొండ: అంగన్‌వాడీ కేంద్రాల్లో 50 గ్రాములు ఉన్న గుడ్డును చిన్నారులకు అందించాలని నర్సీపట్నం సీడీపీవో శ్రీకళ అన్నారు. సోమవారం జోగంపేట అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన సెక్టారు సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న గుడ్డు 50 గ్రాముల పైబడి బరువు ఉన్న గుడ్డును చిన్నారులకు అందించాలన్నారు. అలాగే సెప్టెంబర్ 1వ తేదీ నుంచి బాలామృతం ఏడు నెలల పిల్లల నుంచి మూడేళ్ల మధ్య గల చిన్నారులకు అమలు చేస్తున్నామన్నారు. అలాగే వయస్సుకు తగ్గ బరువు లేని బలహీనమైన చిన్నారులను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టారు సూపర్‌వైజర్ ఐ.సత్యవతి, బ్లాక్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ గాధం ప్రసాద్, ఏసీడీపీవో జీవీ. రమణి పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యంపైప్రత్యేక దృష్టిసారించాలి

కృష్ణాదేవిపేట: చిన్నారులు అనారోగ్యం బారిన పడకుండా అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టిసారించాలని నర్సీపట్నం ఐసీడీఎస్ పీవో ఎం. శ్రీకళ అన్నారు. సోమవారం ఏఎల్‌పురంలో సెంటర్ సెక్టార్ పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తలకు నిర్వహించిన ఐఎల్‌ఏ శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. ప్రతి నెల బాలింతలు, గర్భిణులు తీసుకోవలసిన పౌష్టికాహారం గురించి తల్లిదండ్రులకు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు పీవో రమణి, సెక్టార్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు మంగతాయారు, కుశిరెడ్డి విజయకుమార్, భవాని, రాజకుమారి, రాజేశ్వరి, తదితర్లు పాల్గొన్నారు.

కేడీపేటలో పోలీసుల విస్తృత తనిఖీలు



కేడీపేటలో వాహనదారులను ప్రశ్నిస్తున్న పోలీసులు

కృష్ణాదేవిపేట: మావోయిస్టు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు ఆగస్టు మూడో తేదీ వరకు జరుగుతుండడంతో సోమవారం కేడీపేటలో వాహనాల తనిఖీలను పోలీసులు నిర్వహించారు. కేడీపేట ఎస్ఐ రమేష్ తమ సిబ్బందితో అనుమానితులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ మావోయిస్టు అమరవీరుల వారోత్సవాల్లో ప్రభుత్వ ఆస్తులకు ఎటువంటి నష్టం జరగకుండా ఉండేందుకే ఈతనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో అనుమానితులు సంచరిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ తనిఖీల్లో ఎస్ఐలు రమణ, రాజారావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వీఆర్‌పీపై చర్యలు తీసుకోవాలి

అమ్మపేట సర్పంచ్ ఉమ

గొలుగొండ: ఉపాధి పనులను వీఆర్‌పీ సక్రమంగా చేయించడం లేదని ఎంపీడీవోకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని అమ్మపేట సర్పంచ్ గొర్లి ఉమ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో అమ్మపేటలో ఆమె విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో రైతులకు అవసరమయ్యే పంట కాలువల్లో పూడిక తొలగించాలని ఆరు నెలల క్రితం వీఆర్‌పీ ద్వారా ఉపాధి కార్యాలయానికి నివేదిక అందించామన్నారు. అయితే రైతులకు అవసరమైన చోట కాకుండా, అవసరం లేని చోట పనులు చేపడుతున్నాడని సర్పంచ్‌తోపాటు రైతులు చెప్పారు. మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసి ఆరు నెలలు గడుస్తున్నా వీఆర్‌పీ జాప్యంతో బిల్లులు నిలిచిపోయాయన్నారు. దీనిపై మంత్రి అయ్యన్నపాత్రుడుకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

స్వచ్ఛంద సంస్థలకు పెండింగ్ నిధులు విడుదల చేయాలి

మాకవరపాలెం: స్వచ్ఛంద సంస్థలకు ప్రభుత్వం ఇవ్వవలసిన నిధులను విడుదల చేయాలని ఆయా మండలాల స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కోరారు. మాకవరపాలెం ఆర్‌వైడీవో స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి సూరిబాబు మాట్లాడుతూ ఇంత వరకు పెండింగులో ఉన్న రూ.96 లక్షలను విడుదల చేయాలని కోరారు. 2010 నుంచి 2011లో రాజీవ్ విద్యామిషన్ ఆదేశం మేరకు విద్యాహక్కు చట్టం కింద లక్ష మంది వలస కార్మికుల పిల్లలను సర్వేచేసినట్టు చెప్పారు. జిల్లాలో 31 హాస్టళ్లలో సర్వే చేసినట్టు చెప్పారు. ఇందులో భాగంగానే 2011లో జిల్లా కలెక్టరు అధ్యక్షతన గ్రాంట్ ఇన్ కమిటీలో నిధులను మంజూరు చేశారన్నారు. అనంతరం మాకవరపాలెం, నర్సీపట్నం, రోలుగుంట, కోటవురట్ల, గొలుగొండ, నాతవరం మండలాల్లో వర్కుసైట్ స్కూల్‌ను ప్రారంభించినట్టు తెలిపారు.

అప్పటి నుంచి ఇప్పటివరకు స్కూల్ బకాయిలు రూ.96 లక్షలు ఉన్నట్టు వారు తెలిపారు. అలాగే మాకవరపాలెం ఆర్‌వైడీవో స్వచ్ఛంద సంస్థలో ఉన్న 20 మంది వృద్ధులకు ఇప్పుడు ఉన్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వృద్ధులకు ఇంటి వద్ద నుంచి వంట చేసి భోజనాలు పెడుతున్నట్టు చెప్పారు. ప్రభుత్వం స్పందించి నిధుల బకాయిలను విడుదల చేయాలన్నారు.

గురందొరపాలెంలో తాగునీటి పథకం



తాగునీటి పథకం పనులు చేస్తున్న దృశ్యం

నర్సీపట్నం టౌన్: మండలంలోని గురందొరపాలెం పంచాయతీలో రూ.3 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో ఐదు వేల లీటర్ల సామర్థ్యం గల మంచినీటి పథకం మంజూరైందని ఎంపీటీసీ సభ్యురాలు రాయి శివలక్ష్మికుమారి, స్వచ్ఛధూత్ రాయి పెదబాబు తెలిపారు. గ్రామంలో నీటి ఎద్దడి అధికంగా ఉండడంతో రాష్ట్ర ఆర్అండ్‌బీ మంత్రి అయ్యన్నపాత్రుడు స్పందించి రూ.3 లక్షలు మంజూరు చేశారన్నారు. ప్రస్తుతం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణం కూడా దాదాపు పూర్తయిందన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



పాఠశాలలో విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేస్తున్న సర్పంచ్ పద్మ, తదితరులు

కృష్ణాదేవిపేట: ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప దుస్తులను ఏఎల్‌పురం సర్పంచ్ లగుడు పద్మ సోమవారం పంపిణీ చేశారు. ఏఎల్‌పురం ఎంపీపీ పాఠశాలలో 250 మంది విద్యార్థులకు వీటిని అందజేశారు. ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల చొప్పున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ పద్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అనేక సౌకర్యాలను కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం ఎం.వీరమాంబ, ఛైర్మన్ శివ, ఉపాధ్యాయులు పల్లి సత్యనారాయణ, నాగేశ్వరావు, కల్యాణి, నాయుడు పాల్గొన్నారు.

ఉపాధి కూలి విడుదల చేయాలి

జడ్పీటీసీ సభ్యుడు తారకవేణుగోపాల్



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు తారకవేణుగోపాల్

గొలుగొండ: ఉపాధి కూలీల వేతనాలను తక్షణమే మంజూరు చేయాలని జడ్పీటీసీ సభ్యుడు తారక వేణుగోపాల్ అన్నారు. మండలపరిషత్ కార్యాలయలంలో సోమవారం ఉపాధిసిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో ఉపాధి కూలీలకు ఏడు నెల వేతనం రావలసి ఉందన్నారు. తక్షణం ఈ సమస్య పరిష్కారానికి ఉపాధి సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. సమస్య పరిష్కారానికి మంత్రి అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంవీ సువర్ణరాజు, ఈవోపీఆర్‌డీ త్రిమూర్తులు, ఉపాధి ఏపీవో సుప్రియ, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

సర్పానదిలో ఆక్రమణలు తొలగించండి



తమ భూములకు దారి చూపించాలని కోరుతూ వినతిపత్రం అందజేస్తున్న ఎరకన్నపాలెంవాసులు

మాకవరపాలెం: మండలంలోని సర్పానదిలో ఆక్రమణలను అరికట్టాలని సోమవారం తహసీల్దార్ రమామణికి ఫిర్యాదు అందింది. సర్పానదిలో రెండు ఎకరాల భూమిని బయ్యవరం గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమించారని, చర్యలు తీసుకోవాలని బోళెం బైరాగి ఫిర్యాదు చేశారు. ఎరకన్నపాలెం భూములోకి వెళ్లకుండా దారులు మూసివేశారని, అదే గ్రామానికి చెందిన యాదల అప్పారావుతోపాటు 20 మంది దళితులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉదయశ్రీ, డీటీ కె.ప్రసాదరావు, ఇన్‌చార్జి ఎంఈవో సాయి శైలజ పాల్గొన్నారు.

లింగాపురంలో క్షీణిస్తున్న పారిశుధ్యం

- దుర్గంధంతో ప్రజల అవస్థలు
- దోమల బెడద
- వ్యాధులు విజృంభిస్తాయని ఆందోళన


కాలువలో నిలిచిన మురుగునీరు


నివాసాల మధ్య పేరుకుపోయిన చెత్త

కోటవురట్ల: మండలంలోని సుమారు 2,214 జనాభా గల లింగాపురం గ్రామాన్ని గత ప్రభుత్వం ఆదర్శ గ్రామంగా ఎంపిక చేసింది. అయినా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. సమస్యలతో ఆ గ్రామస్థులు సతమతమవుతున్నారు. ప్రధానంగా పారిశుధ్యం క్షీణిస్తుందని ఆ గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. లింగాపురం గ్రామంలో టీడీపీ ప్రభుత్వం సీసీ రహదారులు నిర్మించింది. అయితే కాలువలు లేకపోవడంతో మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచిపోతుంది. సీసీ రహదారులతోపాటు కాలువలు ఏర్పాటు చేస్తే మురుగునీరు పారుదలకు వీలు కలుగుతుందని గ్రామస్థులు అన్నారు. ప్రస్తుతం కాలువలు లేక మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచిపోతుంది. కాలువల నుంచి దుర్గంధం వెదజల్లడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దోమలకు ఆవాస కేంద్రాలుగా మురుగునీరు తయారైంది. దోమల బెడదతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. దోమల వల్ల వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఎస్సీ కాలనీలో పూర్తి స్థాయిలో సిమెంట్ రోడ్లు వేశారు. కానీ కాలువలు నిర్మించలేదు. ఏ మాత్రం వర్షం పడినా సీసీ రోడ్డు పక్కన బురదమయంగా తయారవుతుంది. ఇళ్లకు సమీపంలో చెత్త వేయడంతో డంపింగ్ యార్డుగా మారింది. గ్రామ ప్రవేశం వద్ద ఉన్న గెడ్డపై వంతెన లేదు. వర్షాకాలంలో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా తమ గ్రామంలో పారిశుధ్య సమస్యతోపాటు ఇతర సమస్యలు కూడా పరిష్కరించాలని ఆ గ్రామస్థులు కోరుతున్నారు.

పంచాయతీ తీర్మానం లేకుండా పనులు

- వర్షాకాలంలో చెరువు పనులకు అధికారుల ప్రయత్నాలు
- న్యాయంపూడి సర్పంచ్ గోవిందరావు ఆరోపణ



నక్కపల్లి : పంచాయతీ తీర్మానం లేకుండా, పాలకవర్గం ప్రమేయం లేకుండా, వర్షాకాలంలో చెరువు పనులు చేపట్టడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారని గ్రామ సర్పంచ్ ఆకేటి గోవిందరావు ఆరోపించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో పెద ఊర చెరువు పొర్లు మదుం మరమ్మతులకు 2014లో ఉపాధి నిధులు మంజూరయ్యాయని, ఆ పనులను అర్ధాంతరంగా నిలిచిపోయాయని చెప్పారు. ఆ పనులను తన సొంత నిధులతో పూర్తి చేశానని చెప్పారు. అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేయాలని పాయకరావుపేట ఎమ్మెల్యే అనిత, అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేశానని, నీరు-చెట్టు పథకం కింద నిధులు మంజూరు చేశారని చెప్పారు. అప్పటి నుంచి పనులు చేపట్టాలని కోరినా అధికారులు పట్టించుకోలేదన్నారు. గత నెలలో జరిగిన మండల సమావేశంలో కూడా అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోయిందన్నారు. వర్షాలు పడతాయని జులైలో పనులు చేపట్టేందుకు కుదరదని చెప్పిన ఇరిగేషన్ ఏఈ దొర ఆగస్టులో పనులు చేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఇప్పటికే ఇసుక, మెటల్ అక్కడ వేశారని చెప్పారు. చెరువు గట్టుకు ఆనుకుని సీహెచ్‌బీ అగ్రహారం గ్రామంతోపాటు స్థానిక బీసీ కాలనీలున్నాయని చెప్పారు. చెరువు పనుల నిర్మాణానికి గట్టును తీస్తే చెరువులో నీరు ఆ కాలనీలను ముంచెత్తుతుందన్నారు. దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ప్రశ్నించారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు, ఇరిగేషన్‌శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానన్నారు.

అగ్నిబాధితులను ఆదుకోండి


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బాధితులు

నక్కపల్లి : మండలంలోని చినతీనార్ల మత్స్యకార గ్రామానికి చెందిన మత్స్యకారులను ఆదుకోవాలని తహసీల్దార్ రాణీ అమ్మాజీని ఆ గ్రామ సర్పంచ్ ఎరుపిల్లి శ్రీనివాసరావు, బాధితులు కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ 2016 మే 15న జరిగిన అగ్ని ప్రమాదంలో రెండిళ్లు కాలిపోతే ఇప్పటి వరకూ ఎటువంటి సహాయం అందజేయలేదని చెప్పారు. ఈ మేరకు అగ్నిబాధితులు కందాల గంటాలమ్మ, కందాల రాజులమ్మలతో కలిపి తహసీల్దార్ రాణీ అమ్మాజీకి వినతి పత్రం అందజేశారు. ఏడాది గడచినా తక్షణ సాయం రూ.8వేలు కూడా ఇప్పటి వరకూ ఇవ్వలేదన్నారు. ఈ విషయాన్ని తాను పరిశీలించి న్యాయం చేస్తానని తహసీల్దార్ అమ్మాజీ హామీ ఇచ్చారు.

అర్హులందరికీ మరుగుదొడ్లు మంజూరు

- అన్ని గ్రామాలకు వర్తింపు
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఏర్పాటు
- ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ రజాక్


మాట్లాడుతున్న డీఈ రజాక్

నక్కపల్లి : అన్ని గ్రామాల్లోనూ అర్హులందరికీ వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ రజాక్ తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలపై ప్రజాప్రతినిధులు, అధికారులకు అవగాహన కల్పించారు. ఎంపీపీ లావణ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీఈ రజాక్ మాట్లాడుతూ ఇందు కోసం ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిందని చెప్పారు. ఎంపీడీవో పిడుగు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ 2012లో ఐకేపీ సిబ్బంది వ్యక్తిగత మరుగుదొడ్లపై బేస్‌లైన్ సర్వే నిర్వహించారన్నారు. దానిని ప్రామాణికంగా తీసుకుని ఇప్పటి వరకూ వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరయ్యాయన్నారు. ఇటీవల ఓడీఎఫ్‌గా నిర్ణయించిన గ్రామాలకే వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి అనుమతులుండేవన్నారు. ప్రస్తుతం అన్ని గ్రామాల్లోనూ సమగ్ర సర్వే జరిపి అర్హులైన వారికి మంజూరు చేస్తామని చెప్పారు. బేస్ లైన్ సర్వేలో తప్పులను సరిదిద్దేందుకు కొత్తగా గ్రామాల్లో సర్వే జరుగుతుందని చెప్పారు. సమావేశంలో మండల పరిషత్ చీఫ్ అడ్వయిజర్ కళ్లేపల్లి బాబ్జీరాజు, జడ్పీటీసీ సభ్యుడు రాగిని వెంకట రమణ, వైస్ ఎంపీపీ వైబోయిన రమణ, ఈవోపీఆర్‌డీ పీఎస్ కుమార్, మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ, టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు కురందాసు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం


ఉపాధ్యాయులకు సన్మానిస్తున్న దృశ్యం

పాయకరావుపేట : స్థానిక బృందావనం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దడంలో కృషి చేసిన ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ తోట నగేష్ అన్నారు. సోమవారం పాఠశాలలో బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులు ఎస్.ఎ.ఎన్.రాజు, ఆర్.కె.ఎం.ప్రసాద్, బి.జి.పద్మలతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ సభ్యులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిక్కాల శ్రీనివాసరావు, సీనియర్ సిటిజన్ ఇనుగంటి చంద్రరావు, విశ్రాంత హెచ్ఎం సీహెచ్.సత్యనారాయణ, గొల్లపల్లి నాగు, డేగల కన్నబాబు, ఉపాధ్యాయులు వి.ఆర్.కె.నూకరాజు, ఎ.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

భూ రిజిస్ట్రేషన్ల సందడి

- సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం కిటకిట
- నక్కపల్లిలో 40 రిజిస్ట్రేషన్లు

నక్కపల్లి : భూముల రిజిస్ట్రేషన్ ఫీజు ఆగస్టు ఒకటో తేదీ నుంచి పెరగనున్న దృష్ట్యా రిజిస్ట్రేషన్లు చేయించుకోవడానికి అధిక సంఖ్యలో క్రయవిక్రయదారులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరుకున్నారు. సోమవారం రిజిస్ట్రేషన్లు చేయించుకుంటే తక్కువ ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్న ఉద్దేశంతో రిజిస్ట్రేషన్ల కోసం అధిక సంఖ్యలో క్రయవిక్రయదారులు ఆసక్తి కనబరిచారు. భూముల అమ్మినవారు, కొనుగోలు చేసిన వారు, గతంలో అడ్వాన్సులు చెల్లించిన వారు సోమవారం రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకున్నారు. దీంతో నక్కపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఉదయం నుంచి సాయంత్రం వరకూ కిటకిటలాడింది. రిజిస్ట్రేషన్ కార్యాలయం ఉన్న వీధిలో వాహనాల రద్దీ కూడా అధికంగా కనిపించింది. ఆన్‌లైన్‌లో ఎక్కడి నుంచైనా ఏ ప్రాంతం వారైనా రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులబాటు ఉండడంతో నక్కపల్లిలో సోమవారం 40 రిజిస్ట్రేషన్లు జరిగాయి. దస్తావేజు లేఖర్లు, స్టాంప్‌వెండర్స్ తదితరులు క్షణం తీరిక లేకుండా కనిపించారు. ఈ వారంలో 350కి పైగా రిజిస్ట్రేషన్లు జరిగినట్టు తెలిసింది.


సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రద్దీ

రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం : ఎంపీపీ

ఎస్.రాయవరం(నక్కపల్లి) : రైతు సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎస్.రాయవరం ఎంపీపీ ఏజర్ల వినోద్‌రాజు చెప్పారు. సోమవారం వెలుగు కార్యాలయంలో పశుగ్రాస క్షేత్ర అభివృద్ధిపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పశువుల పెంపకాన్ని ప్రోత్సహించి తద్వారా రైతులను ఆర్థికంగా ఆదుకోవాలన్నదే సీఎం ధ్యేయమన్నారు. ఎకరా భూమిని పశుగ్రాసం పెంపకం కోసం పశుసంవర్ధకశాఖకు ఇచ్చిన రైతులకు రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. ఇటువంటి అవకాశాలను రైతులు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పది మంది రైతులకు తొలివిడత ప్రోత్సాహకాలను రూ.10 వేలు చొప్పున ఆయన అందజేశారు. సదస్సులో ఏపీఎం శ్రీనివాస్, సర్పంచ్‌లు నల్లపురాజు వెంకట్రాజు, అమలకంటి పాపారావు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే మున్సిపాలిటీ అభివృద్ధి

- చైర్‌పర్సన్ రమాకుమారి
- మొక్కల సంరక్షణలో అధికారులు ముందుండాలి
- గృహ నిర్మాణ పథకంలో అర్హులను గుర్తించండి: కౌన్సిలర్
- మున్సిపల్ కౌన్సిల్ సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రమాకుమారి,పాల్గొన్న కౌన్సిలర్లు, అధికారులు

ఎలమంచిలి: మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథాన నిలిచేందుకు అధికారులతో పాటు పాలకవర్గ సభ్యులంతా ముందుండాలని చైర్‌పర్సన్ రమాకుమారి అన్నారు. సోమవారం తులసీనగర్‌లోని మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన మున్సిపల్ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా అజెండాలో పొందుపరిచిన అభివృద్ధి పనులను సమావేశంలో సభ్యులకు వివరించి పాలకవర్గ సభ్యుల ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ రమాకుమారి మాట్లాడుతూ వార్డుల్లోని బర్రెల మైదానాల్లో చేపట్టే అభివృద్ధి పనుల్లో స్థానిక కౌన్సిలర్లకు వివరించి చేపడితే సమస్యలు పునరావృతం కాకుండా ఉంటాయని అధికారులకు తెలిపారు. మున్సిపాలిటీని ఆహ్లాదంగా తీర్చిదిద్దేందుకు పర్యావరణ పరిరక్షణకు నాటిన మొక్కల సంరక్షణలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం లేదని, ఇకనైనా వాటి సంరక్షణపై జాగ్రత్తలు వహించాలని అధికారులను ఆదేశం చారు

.ఒకే ఇంటికి రెండు ఇంటి పన్నులు(డబుల్ అసె స్మెంట్లు)రాకుండా వాటిని సరిదిద్దాలన్నారు. ఇప్పటికే 71 అసెస్మెంట్లకు చెందిన డిమాండ్లను తొలగించేందుకు తీర్మానంలో పొందుపరిచామని అన్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించే తాగునీటి పథకాలకు అభివృద్ధి పనులతో పాటు రహదారుల నిర్మాణం తదితర పనులను చురుకుగా జరిపించాలని అన్నారు. పట్టణ సుందరీకరణలో భాగంగా రైల్వేస్టేషన్ రోడ్డులో ట్రీగార్డ్ ప్లాంటేషన్ పనులతో పాటు వైఎస్ఆర్ విగ్రహం వద్ద సుందరీకరణ పనులు చేపడుతున్నట్టు తెలిపారు. మున్సిపాలిటీలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలులో అర్హులకే ప్రాధాన్యతను కల్పిస్తూ ఎంపిక చేస్తారని చైర్‌పర్సన్ అన్నారు. వార్డుల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల పట్ల కౌన్సిలర్లంతా తోడ్పాటు నందించాలని అన్నారు. ప్రభుత్వం తరపు నిర్వహించే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని అన్నారు. మున్సిపాలిటీలో ప్రభుత్వం మంజూరు చేసే గృహనిర్మాణ పథకం మంజూరులో అర్హులను గుర్తించాలని కౌన్సిలర్ పద్మ చైర్‌పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు. అర్హులను ఎంపిక చేసే క్రమంలో ప్రజాప్రతినిధులు అందుబాటులో లేకుండా ఉంటే ఎలాగని కౌన్సిలర్‌కు వివరించారు. అర్హులకు మాత్రమే ప్రాధాన్యతా క్రమంలో గుర్తించారని చైర్‌పర్సన్ అన్నారు.

పింఛన్లు మంజూరు నుంచి గృహ నిర్మాణ పథకం, సంక్షేమ పథకాల ఎంపికలో అర్హులకు మాత్రమే చేయూతనివ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేగి సత్యన్నారాయణ, టీపీవో గౌరు, మేనేజర్ సన్యాసిరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొఠారు సాంబ, కౌన్సిలర్లు పిట్టా శ్రీను, దొడ్డి అరుణ, పడాల సూరిబాబు, బొద్దపు నాగేశ్వరరావు, పండూరి శ్రీను, గోపి, మళ్ల శైలజ, అధికారులు పాల్గొన్నారు.

పూడిమడకకు బస్సుల సంఖ్యను పెంచాలి

బస్సుల ముందు ఆందోళన చేసిన విద్యార్థులు


పూడిమడకలో బస్సుల ముందు ఆందోళన చేస్తున్న విద్యార్థులు

అచ్యుతాపురం: పూడిమడకకు వచ్చే బస్సుల సంఖ్యను పెంచాలని విద్యార్థులు సోమవారం ఆందోళన చేశారు. పూడిమడక-అనకాపల్లి మధ్య కేవలం రెండు బస్సులు మాత్రమే తిరుగుతున్నాయి. ఇవికూడా ఏసమయంలో వస్తాయో ఎవరికీ తెలియదు, దీనికి తోడు బస్సులు పూడిమడక గ్రామంలోకి రాకుండా సుమారు కిలోమీటరు దూరంలో ఉన్న పూడిమడక ఉన్నత పాఠశాల నుంచి వెనక్కి వెళ్లిపోతున్నాయి. దీంతో ప్రయాణికులతో పాటు విద్యార్థులు తీవ్ర ఇబ్బందుకు గురవుతున్నారు. పూడిమడకవాసులు బస్సు ఎక్కాంటే కిలోమీటరు దూరం నడిచి వెళ్లాల్సివస్తోంది. దీంతో గ్రామస్థులు ఆటోలను ఆశ్రయించాల్సి వస్తోంది. విద్యార్థులు తప్పనిసరిగా బస్సు కోసం వేచిఉండాల్సి వస్తోంది. బస్‌పాసులకు డబ్బులు కట్టించుకుని బస్సును మాత్రం పూడిమడక గ్రామంలోకి రాకుండా కిలోమీటరు దూరంలో ఆపేస్తున్నారు. దీంతో విద్యార్థులు సోమవారం ఉదయం పూడిమడక బస్టాండ్‌లో బస్సుల ముందు బైఠాయించి ఆందోళన చేశారు.

చినుకు పడితే అవస్థలే


మామిడి ఆపార్ట్‌మెంట్ రోడ్డులో చేరిన నీరు

ఎలమంచిలి: పట్టణంలోని మామిడి ఆపార్ట్‌మెంట్ రోడ్డులో చినుకు పడితే చాలు చెరువును తలపించేలా రోడ్డు తయారవుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఈ వీధిలో ప్రైవేటు స్కూల్‌తో పాటు నివాస గృహలు ఉండడంతో రోడ్డుపై రాకపోకలు సాగించాలంటే తీవ్ర అసహనానికి గురి కావాల్సి వస్తోంది. రోజుల తరబడి వరదనీరు పోయేందుకు మార్గం లేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.

అక్షరాస్యతా శాతాన్ని పెంచాలి

అచ్యుతాపురం:గ్రామాల్లో గల వయోజనుల్లో అక్షరాస్యత శాతాన్ని పెంచాలని ఎంపీడీవో బలరాముడు అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యలయంలో జరిగిన సాక్షరభారతి సమన్వయకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం అన్ని ఆర్థిక లావాదేవీలు ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నందున ప్రతి ఒక్కరు అక్షరాస్యులు కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ప్రసాద్, సాక్షర భారతి మండల సమన్వయ కర్త బీలా అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో పశు వైద్య కేంద్రం


శిథిలావస్థకు చేరుకున్న పశువైద్య కేంద్రం

రాంబిల్లి: మండలంలోని పెదకలవలాపల్లి గ్రామంలోని పశువైద్యకేంద్రం శిథిలావస్థలో ఉంది. ఈ పశువైద్య కేంద్రం పైకప్పును పెంకులతో నిర్మించారు. ఈ పెంకులు పగిలిపోయి వర్షాలు సమయంలో నీరు గదిలోకి వచ్చేస్తోంది. దీంతో విలువైన మందులు పాడైపోతున్నాయని సిబ్బంది తెలిపారు. ఈ పశువైద్య కేంద్రానికి విద్యుత్ సదుపాయం సదుపాయంలేకపోవడంతో వ్యాక్సిన్‌లను భద్రపరిచే అవకాశం లేకుండాపోయింది. పెదకలవలాపల్లి, వైలోవ గ్రామాలకు చెందిన పాడిరైతులు ఈ పశువైద్యకేంద్రాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. సంబందిత శాఖ అధికారులు స్పందించి పశువైద్య కేంద్రం నిర్వహణకు నూతన భవనం నిర్మించాలని, అప్పటివరకు ప్రస్తుత భవనానికి మరమ్మతులు చేపట్టి విద్యుత్ సదుపాయం కల్పించాలని పలువురు పాడి రైతులు కోరుతున్నారు.

'రక్తహీనతతోనే మాతాశిశు మరణాలు'


సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి భీమారావు

అచ్యుతాపురం: రక్తహీనతతోనే మాతాశిశు మరణాలు సంభవిస్తాయని స్థానిక వైద్యాధికారి డి.భీమారావు అన్నారు. సోమవారం స్థానిక పీహెచ్‌సీలో జరిగిన ఆశా వర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రక్తంలో లోహఖనిజ (హిమోగ్లోబిన్) శాతం తక్కువగా ఉండటాన్నే రక్తహీనతగా వ్యవహరిస్తారన్నారు. ఈరక్తహీనత వద్ద మాతా, శిశుమరణాలు సంభవించవచ్చన్నారు. ప్రతిరోజు ఆకుకూరలు, వేరుశనగపలుకులు, ఎండిన ఖర్జూరం, ఎండిన పప్పులు ఆహారంలో ఉండేలా చూడాలన్నారు. ప్రధానంగా గర్భిణులలో ఈరక్తహీనత అధికంగా ఉంటుందన్నారు. గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి రక్తహీనవచ్చే అవకాశాలు, నష్టాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల కోసం వివరించాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి సాంభమూర్తి,ఆరోగ్య పర్యవేక్షకులు బొడ్డు ముత్యాల నాయుడు, లండా అప్పలకొండ, సరోజిని, కళావతి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో సమస్యలపై అధికారుల బృందం విచారణ


విద్యార్థినులతో మాట్లాడుతున్న అధికారుల బృందం

రాంబిల్లి: మండల కేంద్రం రాంబిల్లిలోని కస్తూర్బా పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలపై సోమవారం ఉన్నతాధికారుల బృందం విచారణ నిర్వహించింది. ఈ పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని, నాణ్యమైన భోజనం పెట్టడంలేదని, అన్నం, కూరల్లో పురుగులు ఉంటున్నాయని, ఆదివారం పాడైన మాంసం తెచ్చారని తెలుసుకున్న సమాచారంతో ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్ శివాజీ ఆదివారం పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడుతుండగా పోలీసులు శివాజీని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో విద్యార్థినులు వరండాలో నిరసనకు దిగారు.దీంతో శివాజీని పోలీసులు విడుదల చేశారు. ఈఘటనపై పత్రికల్లో కథనాలు వెలువడడంతో ఎస్ఎస్ఏ పీవో టి.శివరామ్‌ప్రసాద్, ఎఫ్ఏవో డి.సురేష్, జీసీడీవో స్వప్నప్రియ,ఏఎంవో పీఎస్ఎన్ మూర్తి,ఎంఐఎస్ పి.వి. రమణలు విచారణ జరిపారు.ఎస్ఎంసీ చైర్మన్‌ను, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు, వంట చేసే సిబ్బందితో విడివిడిగా విచారణ నిర్వహించారు. పాఠశాలలో మెనూ ప్రకారం ఏమీ జరగడంలేదని ఈ విషయాన్ని పలుమార్లు ఎస్‌వో ఉమాదేవికి తెలిపినా ఆమె పట్టించుకోలేదని ఎస్ఎంసీ చైర్మన్ చినమ్మలు అధికారులకు తెలిపారు. సమస్యలను ఎస్‌వోకు చెప్పడమే తప్ప అవి పరిష్కారానికి నోచుకోవడంలేదన్నారు. వంట సిబ్బంది కూడా విద్యార్థులను బెదిరిస్తున్నారని, ఇదే పరిస్థితి ఇలాగే కొనసాగితే విద్యార్థినులు ఇబ్బందులు పడతారని అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఎస్ఎస్ఏ పివో శివరామ్ ప్రసాద్ మాట్లాడుతూ తమకు అందిన సమాచారం మేకు విచారణ నిర్వహించడం జరిగిందన్నారు. విచారణ జరిపిన నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని, కలెక్టర్ ఆదేశాలు మేరకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

ప్రయాణంలో పా(ఫ్రీ)ట్లు!

విజయరామరాజుపేట అండర్ బ్రిడ్జి కింద భారీగా నిలుస్తున్న నీరు

- తొలగింపునకు అధికారుల మీనమేషాలు
- లక్ష్మీదేవిపేట రోడ్డులో చెరువును తలపిస్తున్న గోతులు
- రైల్వే గేటు పడిందో రాకపోకలకు తీవ్ర అవస్థలు



లక్ష్మీదేవిపేటరోడ్డులో దుర్గమ్మగుడి వద్ద అధ్వానంగా రోడ్డు

పట్టణంలోని చోడవరం మార్గంలో రాకపోకలు కష్టంగా మారాయి. అనకాపల్లి నుంచి చోడవరం వైపు వెళ్లాలన్నా, రావాలన్నా ప్రధాన రహదారి విజయరామరాజుపేట అండర్ బ్రిడ్జి, లక్ష్మీదేవిపేట రోడ్డు ప్రధాన మార్గాలు. వర్షాలు కురిస్తే అండర్‌బ్రిడ్జి కింద ఎప్పుడూ ముడుకులోతు నీరు నిలిచిపోతోంది. లక్ష్మీదేవిపేట రోడ్డు మీదుగా రాకపోకలు సాగించాలంటే రహదారులు పూర్తిగా దెబ్బతినడం, వర్షపునీరు గోతుల్లో నిలిచిపోతుండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి. అధికారులు ఇప్పటికైనా స్పందించి బ్రిడ్జి కింద నిలిచిపోయిన నీటిని తొలగించడమే కాకుండా దెబ్బతిన్న లక్ష్మీదేవిపేట రహదారికి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. - **అనకాపల్లి టౌన్**



నీటి తొలగింపును విస్మరిస్తున్న జోనల్ సిబ్బంది

వర్షం కురిసినప్పుడు అండర్ బ్రిడ్జి కింద నీటిని తొలగించే బాధ్యతను జీవీఎంసీ జోనల్ అధికారులకు ఎమ్మెల్యే పీలా గోవింద సత్యానారాయణ అప్పగించారు. ఒక షెడ్డు ఏర్పాటు చేసి మోటారు ద్వారా బ్రిడ్జి కింద నిలిచిపోయిన నీటిని తొలగించాల్సిన బాధ్యత అధికారులకు ఉంది. గత రెండు రోజుల నుంచి వర్షాలు పడుతుండడంతో నిలిచిపోయిన నీరు తొలగింపులో అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఫలితంగా ప్రయాణమంతా నాయుళ్లవీధి, లక్ష్మీదేవిపేట రైల్వేగేటు, లక్ష్మీదేవిపేట మీదుగా గుండాలకు సాగాల్సి వస్తోంది.



రోడ్డు అంచు నుంచి ప్రమాదకరంగా ప్రయాణం

గేటు పడిందో.. ప్రయాణాలు లేటే!

లక్ష్మీదేవిపేట రోడ్డు బాగుందా అని అనుకుంటే అదీ లేదాయే. అన్నపూర్ణ బ్యాంకుకు వెళ్లే మార్గం జంక్షన్‌లో భారీ గొయ్యి ఏర్పడింది. వర్షం కురిసినప్పుడల్లా ఇందులో నీరు చేరుతుండడంతో చెరువును తలపిస్తోంది. అంతేకాకుండా కనకదుర్గమ్మ ఆలయానికి ఆనుకొని ఉన్న రహదారి కూడా అధ్వానంగా మారింది. గుండాల జంక్షన్‌కు వెళ్లే వరకు రహదారి దెబ్బతినడంతో వాహనచోదకులు అతి జాగ్రత్తగా వాహనాలు నడపాల్సి వస్తోంది. దీనికితోడు ఈ మార్గంలో వందలాది క్వారీ లారీలు, ఆర్టీసీ బస్సులు వర్షాలు పడినప్పుడే కాకుండా సాధారణ రోజుల్లో కూడా రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ మార్గంలో ఉన్న రైల్వేగేటు రైళ్ల రాకపోకల సమయంలో వేస్తే అది తీసే వరకు నిరీక్షించక తప్పదు. గేటు తీసిన తర్వాత కూడా ఇరువైపులా నిలిచిపోయిన వాహనాలు కదలడానికి చాలా సమయం పడుతోంది. వర్షాలు పడినప్పుడు ఈ మార్గంలో ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతోంది. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు కనీసం ట్రాఫిక్ పోలీసును కూడా ఇక్కడ ఏర్పాటు చేయకపోవడంతో వాహనచోదకుల అవస్థలు అన్నీఇన్నీ కావు.



గేటు వేయడంతో భారీగా నిలిచిన వాహనాలు

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడేవారి సమాచారం ఇవ్వండి

అవగాహన సదస్సులో అనకాపల్లి మహిళా పోలీసు స్టేషన్ సీఐ ప్రసాదరావు

అనకాపల్లి టౌన్ : విద్యార్థులు ఏకాగ్రతతో విద్యనభ్యసించి ఉన్నత స్థితికి చేరాలని అనకాపల్లి మహిళా పోలీసు స్టేషన్ విభాగం సీఐ బీవీజీ ప్రసాదరావు సూచించారు. డీఏవీ పబ్లిక్ స్కూల్‌లో సోమవారం సాయంత్రం ఈవ్‌టీజింగ్‌పై నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. పాఠశాలకు వచ్చి వెళ్లేటప్పుడు ఎక్కడైనా యువకులు ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే వెంటనే తమ కార్యాలయానికి ఫోన్ చేయాలన్నారు. అలాగే విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని కోరారు. ఎస్ఐ



సదస్సులో మాట్లాడుతున్న సీఐ ప్రసాదరావు

కామేశ్వరరావు, స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏఎంఏఎల్ కళాశాల అభివృద్ధికి చర్యలు : ఎమ్మెల్యే పీలా

కొత్తూరు : ఏఎంఏఎల్ కళాశాల అభివృద్ధికి ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. కళాశాల వెనుక మైదానంలో ఔట్‌డోర్ స్టేడియం నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఎన్నోఏళ్ల చరిత్ర ఉన్న ఈ కళాశాల అభివృద్ధికి అనకాపల్లి వర్తక సంఘం చేస్తున్న కృషి అమోఘమన్నారు. యూజీసీ గ్రాంట్‌తో 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్, గ్యాలరీలతో కూడిన ఔట్‌డోర్ స్టేడియం నిర్మించతలపెట్టడం అభినందనీయమన్నారు. అనంతరం ఎమ్మెల్యేను వర్తక సంఘం సభ్యులు, కళాశాల యాజమాన్యం సభ్యులు సత్కరించారు. తొలుత విద్యార్థులకు యాజమాన్యం అందించే హ్యాండ్ పుస్తకాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కోరుకొండ వెంకట శరత్‌కుమార్, కొణతాల లక్ష్మీనారాయణ, కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు శరగడం నాగేశ్వరరావు, పూసర్ల సునీల్, ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ ఈశ్వరరావు, సూపరింటెండ్ అనురాధ, టీడీపీ నాయకులు బీఎస్ఎంకే జోగినాయుడు, గొంతిన శ్రీనివాసరావు,



ఔట్‌డోర్ స్టేడియం పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే, తదితరులు

కళాశాల గవర్నింగ్‌బాడీ సభ్యులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లల వైద్యనిపుణురాలు విజయలక్ష్మి బదిలీ

అనకాపల్లి టౌన్ : ఎన్టీఆర్ వైద్యాలయంలో పిల్లల వైద్యనిపుణురాలిగా పనిచేస్తున్న విజయలక్ష్మికి బదిలీ అయ్యింది. కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రికి ఈమెను ఉన్నతాధికారులు బదిలీ చేయడంతో సోమవారం రిలీవ్ అయ్యారు. ఇప్పటి వరకు ఈ విభాగంలో ఈమె ఒక్కరే వైద్య నిపుణురాలు ఉండేవారు. దీంతో ప్రస్తుతం వైద్యాలయంలో కొరత ఏర్పడింది. ప్రభుత్వం తక్షణమే ఈ పోస్టు భర్తీచేయాలని పలువురు కోరుతున్నారు.



వృద్ధులకు ఆయుర్వేద మందులు పంపిణీ

గవరపాలెం : అనకాపల్లి గ్రామీణ వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వీవీ రమణ రైతు భారతిలో సోమవారం ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటైంది. ఈ సందర్భంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్యులు మందులు అందజేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ కొణతాల జగన్, విల్లూరి పైడారావు, వైద్యులు పీఎన్ వినయ్‌కుమార్, ఎన్.నాగేంద్రబాబు, సి.గణేష్ పాల్గొన్నారు.